సంపుటము–XVII
సమావేశము–IX
నంబరు. 1

వెల : రూ. 12-00
28 మార్చి, 2017
మంగళవారము
(శక సంవత్సరము, 1938
ఫాల్గుణ- 31)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు ) | ..... | 01-01 |
| 2. | సభా కార్యక్రమం | ..... | 01-11 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 12-29 |
| 4. | ప్రభుత్వ బిల్లు ప్రవేశం, చర్చ మరియు ఆమోదం (The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017) | ..... | 30-31 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 31-41 |
| 6. | ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ మరియు ఆమోదం | ..... | 42-57 |
| 1) | Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017. | | |
| 2) | Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017. | | |
| 3) | "That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment), Bill, 2017. | | |
| 4) | The Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017 | | |
| 5) | The Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 be passed. | | |
| 7. | ద్రవ్య వినిమయ బిల్లుల ప్రవేశం, చర్చ మరియు ఆమోదం | ..... | 58-93 |
| 8. | సభ వాయిదా (సాయంత్రం గం. 5.42 ని.లకు) | ..... | 94-94 |


J. No. 37/17

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం, 28వ తేది మార్చి 2017

## (సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.

## గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

(సభ ప్రారంభం కాగానే ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపి సభ్యులు 'సార్, టెన్త్‌క్లాస్ పేపర్ లీక్ సార్, విద్యార్థుల భవిష్యత్తు సార్' అంటూ వారి వారి స్థానాల్లోనుండి గౌరవ సభాపతి వద్దకు వచ్చారు)

**MR SPEAKER:** Now, let us take up Question Hour, Question No.3091 Minister for Panchayat Raj.

(పోడియం మరియు వెల్ వద్దకు చేరుకున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపి సభ్యులు 'సార్ పేపర్లు లీకవుతున్నాయి సార్, లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు సార్, టెన్త్‌క్లాస్ పేపర్లు లీకవుతున్నాయి సార్, అన్నీ నారాయణ విద్యా సంస్థలనుండే సార్, ఎంత బాధగా ఉంటుంది సార్' అంటూ కొందరు గౌరవ సభాపతికి విన్నవించుచుండగా, మరికొంతమంది వైఎస్సార్‌సీపీ సభ్యులు 'నారాయణా, నారాయణా, నారాయణో నారాయణా' అంటూ బిగ్గరగా గౌరవ సభాపతి ముందు అవరసాగారు. పై గందరగోళంతో సభకు అంతరాయం కలుగనారంభించింది)

ఓ.కే. క్వశ్చన్ అవర్ కానివ్వండి. Adjournment Motion తీసుకుందాం. ప్లీజ్, దయచేసి కూర్చోండి.

(పోడియం మరియు వెల్ వద్దకు చేరుకున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపి సభ్యులు 'సార్ పేపర్లు లీకవుతున్నాయి సార్, లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు సార్, సార్ టెన్త్‌క్లాస్ పేపర్లు లీకవుతున్నాయి సార్, అన్నీ నారాయణ విద్యా సంస్థలనుండే సార్, ఎంత బాధగా ఉంటుంది సార్' అంటూ గౌరవ సభాపతికి బిగ్గరగా విన్నవించసాగారు)

క్వశ్చన్ అవర్ కానివ్వండి.

(పోడియం మరియు వెల్ వద్దకు చేరుకున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపి సభ్యులు 'సార్ మంత్రి నారాయణ రాజీనామా చేయాలి సార్', సార్ టెన్త్‌క్లాస్ పేపర్లు లీకవుతున్నాయి సార్, అన్నీ

నారాయణ విద్యా సంస్థలనుండే సార్, ఎంత బాధగా ఉంటుంది సార్' అంటూ అందరూ ఒక్కసారిగా మాట్లాడుతూ ఉండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

రోజూ క్వశ్చన్ అవర్ మిస్సవుతున్నారు. దయచేసి కూర్చోండి.

(కార్పొరేట్ విద్య సార్, నారాయణ విద్యాసంస్థల నుండి పేపర్లు లీక్ అవుతున్నాయి సార్, యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలి సార్, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి సార్, నెల్లూరులో సైన్స్ పేపర్ లీక్, కదిరిలో తెలుగు పేపర్ లీక్, అనంతపూర్‌లో హిందీ పేపర్ లీక్ సార్–ఎక్కడైనా ఒక్కరే సార్, నారాయణ విద్యా సంస్థలే సార్' అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ గారు గౌరవ సభాపతి స్థానానికి ఎదురుగా, దూరంగా నిలబడి గౌరవ సభాపతికి బిగ్గరగా తెలుపసాగారు)

దయచేసి మీరు క్వశ్చన్ అవర్ కానివ్వండి.

**శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం):** సార్, ఇప్పుడు, క్వశ్చన్ అవర్ తరువాత ముఖ్యమైన అంశముంటే చర్చకు తీసుకొనే అవకాశమున్నా, ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రతిరోజూ ఇలా వృధా చేయడమనేది ప్రతిపక్షానికి భావ్యం కాదు. మీరు సభా సమయాన్ని ఇప్పటికే చాలా గంటలు వృధా చేశారు. ప్రజా సమస్యలు సభలో చర్చకు రానీయకుండా చేస్తున్నారు. సభాపతిగారి ద్వారా మీకు నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి ప్రశ్నోత్తరాల సమయాన్ని జరగనివ్వండి. బిఏసి నిర్ణయాలను గౌరవించండి.

(కార్పొరేట్ విద్య సార్, నారాయణ విద్యాసంస్థల నుండి పేపర్లు లీక్ అవుతున్నాయి సార్, యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలి సార్, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలు నాశనమౌతున్నాయి సార్, నెల్లూరులో సైన్స్ పేపర్ లీక్, కదిరిలో తెలుగు పేపర్ లీక్, అనంతపూర్‌లో హిందీ పేపర్ లీక్ సార్–ఎక్కడైనా ఒక్కరే సార్, నారాయణ విద్యా సంస్థలే సార్' అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ గారు గౌరవ సభాపతి స్థానానికి ఎదురుగా, దూరంగా నిలబడి గౌరవ సభాపతికి బిగ్గరగా తెలుపసాగారు)

ప్రతీరోజు తప్పుచేయడమే మా హక్కు, మేము తప్పుమీద తప్పు చేస్తాం, ఏమైనా సరే, మా భవిష్యత్తును ఫణంగా పెట్టైనా సరే, మేము ఇలా సభాసమాయన్ని వృధా చేస్తామంటే అది సమంజసం కాదు. దయచేసి మీరు సభా సంప్రదాయాలు పాటించండి, సభాగౌరవాన్ని నిలబెట్టే ప్రయత్నం చేయండి. ప్రశ్నోత్తరాల సమయం జరగనివ్వండి. మీరు ఏ అంశం కావాలనుకున్నా ఆ అంశం మీద చర్చ చేయడానికి, సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి సభాసమాయాన్ని వృధా చేయకుండా ప్రశ్నోత్తరాల సమయానికి సహకరించమని మీద్వారా నేను ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్, కూర్చోండి. క్వశ్చన్ అవర్ జరగడానికి మీరు సహకరించండి. తరువాత ఏదైనా మాట్లాడదాం. No business before Question Hour. క్వశ్చన్ అవర్ జరగాలండీ.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే 'లీకుల ప్రభుత్వం–డౌన్ డౌన్' అంటూ పెద్దపెట్టున చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

ప్లీజ్, కూర్చోండి. క్వశ్చన్ అవర్ కానివ్వండి. మాట్లాడదాం. We have to complete the Question Hour.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే 'లీకుల ప్రభుత్వం–డౌన్ డౌన్' అంటూ పెద్దపెట్టున చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

ప్లీజ్, కూర్చోండి. క్వశ్చన్ అవర్ కంప్లీట్ కానివ్వండి.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే చేయబడుతున్న నినాదాలు కొనసాగుతుండగానే, తమ నాయకుడికి మాట్లాడడానికి మైకివ్వమని గౌరవ సభాపతిని మరి కొంతమంది కోరారు)

నో, ఎవరు మాట్లాడినా, క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేయమని మాట్లాడుతున్నారు. కోఆపరేట్ చేయమని మాట్లాడుతున్నారు. మీరూ దానికి హెల్ప్ చేయండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తమకు మైకివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

బుచ్చయ్య గారూ... ఎస్.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం) :** అధ్యక్షా, రూల్ ప్రకారం క్వశ్చన్ అవర్ జరగాలి. నేను మీ ద్వారా గౌరవ జగన్మోహన్‌రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారూ.. ఇది సరైన సాంప్రదాయం కాదు. 35 సంవత్సరాలుగా నేను చూస్తూ ఉన్నాను. దయచేసి Question Hour అయిన తరువాత.., అధ్యక్షా, మీరు Adjournment Motion ఎప్పుడైతే రిజెక్ట్ చేశారో there is no scope for discussion. రోజూ ఇదే విధానంలో బెం౹ల దగ్గరకు వచ్చి, పోడియం దగ్గరకు వచ్చి స్లోగన్లు ఇస్తుంటే... ఇక్కడకు మేము ఎందుకు రావాలి? శాసనసభకు వచ్చి ప్రయోజనమేమిటో మాకు తెలియట్లేదు. డిబేట్‌లో ఏవిధంగా పాల్గొనాలో.., నిన్నంతా అన్ని బిల్లులు కూడా ఏకపక్షమయ్యే పరిస్థితి వచ్చింది. ప్రతిపక్షానికి బాధ్యత లేకుండా పోతోంది.

(వెల్‌లో మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'మంత్రి నారాయణ రాజీనామా చేయాలి, కార్పొరేట్ కాలేజీల దోపిడీ' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయడంతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారూ, దయచేసి ఈ విధానాన్ని ఆపండి. ఇది సరైన విధానం కాదు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మీరు సమస్యలపై చేప్పే దానికి, ప్రభుత్వాన్ని నిలువరించే దానికి, నిందించే దానికి అవకాశం ఉంది. అరాచకంగా మనమేమీ చేయలేం. దయచేసి ఈ అరాచక విధానాన్ని ఆపండి. మీరు ఎందుకు చేస్తున్నారో మీకే అర్థం కావడం లేదు. దీనివల్ల ప్రజల్లో అందరం చులకనవుతున్నాం. శాసనసభే చులకనైపోతోంది, చట్టసభ చులకనైపోతోంది. చూసినవాళ్ళంతా మనందరినీ, ప్రభుత్వాన్ని గానీ, మిమ్మల్ని (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) అందరినీ అసహ్యించుకొనే పరిస్థితికి ఎందుకు వస్తుంది? ప్రజలలో మనమే చులకన అయితే, మరి ఈ ప్రజా సమస్యలపై స్పందించే వాళ్లు ఎవరు? దయచేసి ఒక్కసారి ఆలోచించండి. ఈ స్లోగన్లు, అరుపులు, కేకలు, నినాదాలతో ఏమీ అవ్వదు, దీనివల్ల జరిగేదేమీ ఉండదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, మీరు రూలింగ్ ఇచ్చారు. రూలింగ్‌ను పాటించాల్సిన బాధ్యత అటు ఉంది. కానీ ' కాదు, మేము (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) చెప్పిందే వేదం, మేము చెప్పిందే నడవాలంటే' అది సరైంది కాదు. సరైన చర్యలు తీసుకోకపోతే ఈ చట్ట సభకు అర్థం లేకుండా పోతుంది. ఇలాగే కంటిన్యూ చేస్తే అర్థం లేకుండా పోతుంది, అధ్యక్షా. దయచేసి, దీనిపైన కఠిన నిర్ణయమైనా తీసుకొని మా హక్కులూ, మా అందరి హక్కులూ, ప్రజల హక్కులను కాపాడమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(సభ గందరగోళం మధ్య శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి ప్రసంగం కొనసాగింది)

**మిస్టర్ స్పీకర్ :** శ్రీ విష్ణుకుమార్ రాజు గారూ.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా, రోజూ కూడా ఇదేవిధమైన పద్ధతి జరుగుతోంది. అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత, పోనీ వారికి మైకు ఇచ్చే అవకాశం చూడండి. అది వేరే సంగతి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** నో.., రాజుగారూ, మైకు ఇవ్వడమంటే బిజినెస్‌కి సహకరించమని. వేరే సబ్జెక్ట్‌లోకి పోతామంటే కుదరదు కదా ! అజెండా బి.ఏ.సి. డిసైడ్ చేసింది. First item is Question Hour. క్వశ్చన్ అవర్ జరగడానికి కో-ఆపరేట్ చేస్తే ఏమైనా మాట్లాడవచ్చు, everybody is equal, everyone is equal. అలా కాకుండా క్వశ్చన్ అవర్ మినహాయించి వేరే బిజినెస్‌కు పోమండి. ప్లీజ్ కో-ఆపరేట్..

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా, క్వశ్చన్ అవర్ జరిగిన తరువాత వారి డిమాండ్స్ ఏమైనా ఉంటే, వేరే form లో వస్తే బాగుంటుంది. క్వశ్చన్ అవర్ ఇంపార్టెన్స్ కూడా పబ్లిక్‌కి, అందరికీ తెలియాలి. క్వశ్చన్ అవర్‌లో మనకి 14 రోజుల్లో రోజూ క్వశ్చన్ అవర్‌లో, జీరో అవర్‌లో కనీసం 40 మంది మాట్లాడేదానికి అవకాశం వస్తుంది. 10 క్వశ్చన్స్‌లో మొదటి 5 క్వశ్చన్స్ నలుగురు, నలుగురు మాట్లాడినా మొత్తం మీద క్వశ్చన్ అవర్, జీరో అవర్ కలిపి 40 మంది మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అంటే 14 రోజులలో సుమారు 500 నుంచి 550 పబ్లిక్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చే అవకాశముంది. అటువంటిది క్వశ్చన్ అవర్‌ని disturb చేస్తే, రాష్ట్రంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఏవిధంగా తీసుకువెళ్లాలో మాకైతే అర్థం కావడంలేదు. గౌరవ ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిగారి ద్వారా వారి సభ్యులను కోరుతున్నాం. దయచేసి, క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత మీరు మాట్లాడండి. క్వశ్చన్ అవర్ ముందు మాట్లాడితే, స్పీకర్ గారు all questions are deemed to have been answered అని చెప్తున్నారు. దానిమూలాన ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లడం లేదు. అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. మనం ఎప్పుడో, ఎన్నిసార్లో చెప్పుకున్నాం.

**ఉ.9.10**

ఇంతకు ముందు బీఏసీలో కూడా చెప్పాను. ప్రతిపక్షసభ్యులపైన కూడా నాకు జాలి కలుగుతుంది. సభ జరుగుతున్నప్పుడు వారి సీట్లలో కూర్చోవడం కన్నా పోడియం వద్దకు వచ్చి నిలబడడం ఎక్కువ అయింది. పాపం నిన్న వారు రెండున్నర గంటలు పోడియం వద్ద నిలబడి ఉన్నారు. రోజూ వారు ఇదే విధంగా చేయడం జరుగుతున్నది కాబట్టి నేను రోజూ చూస్తున్నాను. రోజూ గంట, గంటన్నరకు పైగా నిలబడుతున్నారు. కొందరు ప్రతిపక్ష సభ్యుల గొంతు కూడా చాలా దారుణంగా ఉంది, ఆ విధంగా వారు మాట్లాడుతున్నారు. చాలా ఎక్కువగా నినాదాలు చేయడం జరుగుతున్నది. నినాదాలు చేయడమే కాకుండా జంతువులు కూడా అలాంటి శబ్ధాలు చేయవు. వారు ఇలా చేయడం కరెక్ట్ కాదు. ప్రశ్నోత్తరాలు పూర్తయిన తరవాత జగన్మోహన్‌రెడ్డిగారు ఏదో ఒక రూపంలో మాట్లాడవచ్చు.

("మా గొంతు నొక్కుతున్నారు" అని పోడియాన్ని చుట్టుముట్టిన వైఎస్సార్‌సీపీ ససభ్యులు నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

ఆయన గొంతు ఎవరు నొక్కుతారు? ఆయన గొంతు ఎవరూ నొక్కరు. ప్రజాస్వామ్యంలో ఆయన గొంతు ఎలా నొక్కుతారు?

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ పిన్నెలి రామకృష్ణారెడ్డిగారు, శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు గారి ముందు కెమెరాకు ఎదురుగా నిలబడ్డారు)

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు నేను మాట్లాడుతున్నపుడు కెమెరాకు అడ్డంగా వచ్చి ఇలా చేయడం కరెక్ట్ కాదు. ఏదో ఒక విధంగా పరిష్కారం చేయండి.

("లీకుల ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ పోడియాన్ని చుట్టుముట్టిన వైఎస్సార్‌సిపి సభ్యులు నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

ఇంతగా వేడుకున్నప్పటికీ ప్రతిపక్షనేతకు రాష్ట్రం మీద జాలి కలగడంలేదు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాలు లీక్ కావడం చాలా దారుణాతి దారుణం. దానిని కూడా ఎంక్వైరీ చేయవలసిన అవసరముంది. అదొక సబ్జెక్ట్ మాత్రమే. అయినప్పటికీ కూడా మన సభా సంప్రదాయాలను అనుసరించి ఏదో ఒక రూపంలో, తగిన ప్రొసీజర్‌లో రావాలి గానీ ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. తమరు ఈ విషయంలో రూలింగ్ ఇవ్వడం కానీ, లేకపోతే ఏవిధమైన చర్య తీసుకోవాలో చూడండి.

("సార్, నారాయణ విద్యాసంస్థలనుంచి కాపాడండి సార్", "పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజిపై చర్చ జరగాలి సార్" అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ పెద్దగా నినాదాలు చేయసాగారు)

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష సభ్యులకు మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రశ్నోత్తరాలు పూర్తయిన తరవాత ఏ చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(అంతరాయం కొనసాగింపు)

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని తరగతుల నుంచి పి.జి.వరకు అన్ని పరీక్షలను చాలా పారదర్శకంగా జవాబుదారీతనంగా నిర్వహిస్తున్నదని చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అంతేకాకుండా శాసనసభ ఇంకా మూడు రోజులు మాత్రమే జరుగుతుంది.

("పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజిపై చర్చ జరగాలి" అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు పెద్దగా నినాదాలు చేయసాగారు)

ప్రశ్నాపత్రం లీకేజీలు, అవకతవకలు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగాయి కానీ మా పాలనలో జరగవు. అంతే గాకుండా సాక్షి పేపర్‌లో గోరంత దానిని కొండంతగా చూపిస్తున్నారు. ఏ ఇతర వార్తాపత్రికలలో కూడా వీరు చెబుతున్న లీకేజీల గురించి వార్తలు రావడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం తరఫున సిద్ధంగా ఉన్నాం కాబట్టి వారు పద్ధతి ప్రకారం వెళ్లవలసిన అవసరముంది.

MR.SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 9.13 a.m)

**10.10 am**

**(విరామానంతరం సభ తిరిగి ఉ.10.15 గం.లకు ప్రారంభమైనది**

**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు, వెల్‌లోకి వచ్చి "లీకేజీ మంత్రులు – ప్యాకేజీ ముఖ్య మంత్రి", "నారా, నారాయణ, గంటా లీకుల ప్రభుత్వం" ప్రశ్నా పత్రాల లీకేజీపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి " అని రాసివున్న ప్లకార్డులను వైకాపా సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి :** సార్, లీకేజీ అంశం మీద మాట్లాడనీయండి.

("విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు" అని పోడియం వద్ద ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

**మిస్టర్ స్పీకర్:** ప్రశ్నోత్తరాల సమయం కానివ్వండి. Assembly Business starts with question hour. మీరు ఏమైనా మాట్లాడాలనుకుంటే క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

**శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు) :** అధ్యక్షా, ఇవాళ అతి ముఖ్యమైన, అతి విలువైన సమయాన్ని దయ చేసి వృథా చేయనీయకండి. ఎస్సీ సబ్‌ప్లాను ద్వారా మొట్ట మొదటిసారిగా సిసి రోడ్లు వేసి నియోజకవర్గాలు అభివృద్ధి చేస్తున్నప్పుడు దాదాపుగా రూ.13 కోట్లు ఒక్కో నియోజక వర్గానికి ఎస్సీ కాలనీలకు ఖర్చు చేయడం జరిగింది. దాని గురించి చర్చించుకుని ఎస్సీ కాలనీలు అభివృద్ధి చేసుకుందామంటే.. ఏంటధ్యక్షా ఇది? ఒక్క ప్రశ్ననైనా ప్రతిపక్ష సభ్యులు సజావుగా సాగనిస్తున్నారా? వారు చేస్తున్న పని వలన ఏమైనా ప్రయోజనముందా? (ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి) మిమ్మల్ని తీసుకుని వచ్చి సభలో కూర్చోబెట్టింది ఎందుకు? ప్లకార్డులు పెట్టుకోమనా? ప్లకార్డులు బయట కూడా పట్టుకోవచ్చు కదా! ఒక్క ప్రశ్న జరగనిస్తే ఎన్నో కోట్ల మందికి, ఎస్సీలకు, ప్రతిపక్ష సభ్యులకు ఓటు వేసిన వాళ్లందరికీ కూడా ఎంత ప్రయోజనం? దయచేసి నేను మీద్వారా వేడుకుంటున్నాను. నాకు తెలిసీ వీళ్లలో ఉండే 90 శాతం మందికి భయం. "వాడవాడలో చంద్రన్నబాట" మీద నేను ఒక ప్రశ్న వేశాను. దాంట్లో మా ఉద్దేశం ఏమిటంటే, 10 సంవత్సరాల్లో జరగని ఇంటర్నల్ రోడ్లు కేవలం ఈ రెండు సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు గారు చేశారు. 10 సంవత్సరాల్లో జరగనిది ఈ రెండు సంవత్సరాల్లో చేశారు. 2015-16 లో 3,247 కిలో మీటర్లు లక్ష్యంగా పెట్టుకుని దానిని అధిగమించి 3,400 కిలోమీటర్ల రోడ్లు వేశాము. అధ్యక్షా, సబ్జెక్టులోకి వెళ్లకుండా సింపుల్‌గా అడుగుతున్నాను. ఈరోజు ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న గొడవకు ఫలితం ఏం టి, వాళ్లకు కావలసింది ఏమిటి అని లిఖిత పూర్వకంగా ఏమన్నా ఇచ్చారా? ఈ గొడవలో మీకన్నా వినిపిస్తుందా, నాకన్నా వినిపిస్తుందా? వాళ్లు దేనికి గొడవ చేస్తున్నారో ప్రజలకు తెలుస్తుందా? వాళ్లు ఎందుకు గొడవ చేస్తున్నారో చెప్పమనండి. ఒకళ్లు మాట్లాడి ఫలానా విషయంలో

("లీకేజీ మంత్రులను బర్తరఫ్ చేయాలి, లీకేజీపై దర్యాప్తు చేయాలి, ప్రతిపక్ష నాయకుడికి మైకు ఇవ్వాలి, లీకేజీపై చర్చ జరగాలి" అని వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఆందోళన చేస్తున్నామని, సామరస్యంగా మాట్లాడుకుందాం అధ్యక్షా. అధ్యక్షా, ప్రతి నిమిషానికీ ఈ సభ జరగడానికి కొన్ని వేల, లక్షల రూపాయలు వెచ్చిస్తున్నాము. ఆ డబ్బంతా మీదీ, నాదీ కాదు. ప్రజల సొమ్ము. ప్రజా ధనాన్ని వీళ్లు తింటున్నారు. దయచేసి వాళ్లను చేతులెత్తి జోడించి వేడుకుంటున్నాను. తెలుగు వారి మనస్సులను దయచేసి విర చకండి. ఇప్పటికే సంక్షోభంలో ఉన్నాం. కనీసం ఇక్కడి దాకా రావాలంటే సరైన రోడ్డు మార్గం ఉందా? ఇప్పుడిప్పుడే వేసుకుంటున్న రోడ్లు. మనం చర్చించుకుని డబ్బులు ఖర్చు పెట్టకపోతే ఎక్కడ నుంచి వస్తుంది? ఈ సభా సమ యాన్ని వృధా చేసుకుంటూ, ప్రతీసారీ దీనిని పొలిటికల్ arena చేసుకుని, మన సెల్ఫ్ గోల్ పెట్టుకుని ప్రతీఒక్కసారి మేము ఏదో గొడవ చేస్తున్నాం, మావల్ల రాష్ట్రానికి ఏదో ప్రయోజనం జరిగిపోతుందని వాళ్ల సెల్ఫ్ గోల్ తప్ప వాళ్లు సభలో చేస్తున్న పని ఏమిటి? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత ఒక్కొక్క ఇటుకను తెప్పించుకుని కట్టు కుంటే తప్ప మనకు ఒక రాజధాని ఏర్పడదు. దయచేసి ఈ సభద్వారా మరలా వేడుకుంటున్నాను. మనకు రాజధాని రావాలంటే చంద్రబాబునాయుడుగారు పని చేయాలి. ఆయనని డిస్టర్బ్ చేయకుండా ఈ పిశాచులు, ఈ దెయ్యాల్ని (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు కూర్చోబెట్టాలి. దయచేసి మార్షల్స్‌ని పిలిపించి వాళ్లను కంట్రోల్ చేయించండి.

(అంతరాయం)

**10.20 am**

(ఈ దశలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'లీకేజీ మంత్రులను వెంటనే.. భర్తరఫ్ చేయాలి' అంటూ నినాదాలను చేయడం వలన సభలో అంతరాయం కొనసాగింది)

**శ్రీ రావెల కిషోర్‌బాబు (ప్రత్తిపాడు):** అధ్యక్షా ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల జనాభా 24 శాతం ఉంది. 24 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిద్దామని ఎంత ప్రయత్నించినా వీలుకావడం లేదు. ఎస్సీ ఎస్టీల గురించి ప్రశ్నలైతే అడుగుతున్నారు, జవాబు చెప్పడానికి, ప్రభుత్వం ఏమి చేస్తుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి, వాటి మీద చర్చించడానికి, ఈ అసెంబ్లీ సెషన్స్‌లో ఒక్కరోజు కూడా అవకాశం రావడం లేదు, చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన ప్రశ్నలు వచ్చినప్పుడే వెల్‌లోకి వస్తున్నారు. శాసనసభా సమావేశాల ప్రారంభం నుండి నేను చూస్తున్నాను. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గురించి మాట్లాడదామని, చర్చిద్దామని, గౌరవ ప్రతిపక్షసభ్యులు ఏవైనా విలువైన సూచనలు గానీ, సలహాలను గానీ ఇచ్చినట్లయితే స్వీకరిద్దామని. 24 శాతంగా ఉన్న ప్రజల గురించి ఇక్కడ 24 శాతం సమయాన్ని కూడా కేటాయించాలి. అయినప్పటికీ ప్రతిపక్షానికి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం, వారి ప్రగతి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి లేదు. నిజంగా వారికి ఎస్సీ, ఎస్టీల సంక్షేమం మీద నిబద్ధత ఉంటే, ఎస్సీ ఎస్టీల మీద ప్రేమ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే, కనీసం ఒక దళిత, గిరిజన మంత్రికి ఈ ప్రశ్నలకు సమాధనం చెప్పడానికి సమయం ఇవ్వమనండి. ఈ ప్రశ్నలకు సమాధానం చెబితే వారికి కొన్ని విషయాలు బోధపడతాయి. వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తాము, చర్చిస్తాము. దళితులు–గిరిజనుల సంక్షేమం గురించి ఏవైనా విధివిధానాలను రూపొందించడంలో గానీ, ప్రణాళికలను తయారు చేయడంలో గానీ, వారి అభివృద్ధికి బాటలను వేయడంలో గానీ, ఒక రోడ్ మ్యాప్‌ను తయారుచేసే విషయంలో

గానీ, లేక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసే విషయంలో గానీ వారి విలువైన సూచనలు, సలహాలను స్వీకరిస్తామని తెలియజేస్తున్నాను.

ఈ విధంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినప్పుడు, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు, ప్రతిసారి వెల్‌లోకి రావడం, సభకు ఆటంకం కలిగించడం, దళిత గిరిజనుల పట్ల వీరికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. ఇప్పటికైనా వారు వెళ్లి వారి స్థానాల్లో కూర్చుంటే, నేను వారడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను, చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎస్సీ ఎస్టీ సబ్-ప్లాన్ అమలు గురించి ఎన్నోసార్లు బహిరంగ చర్చకు సవాలు విసిరినా కూడా ముందుకు రాలేదు. కనీసం అసెంబ్లీలో మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదంటే, దళిత గిరిజనుల పట్ల వీరికి ఉన్న ఆ నిరాదరణ గానీ, వారి వ్యతిరేక విధానాలు స్పష్టమవుతున్నాయి. దళిత గిరిజనుల వ్యతిరేక శక్తులు ఈ ప్రతిపక్ష పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తూ, దళిత గిరిజనుల పట్ల మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, దయచేసి మీరు సీట్లలోకి వెళ్లి కూర్చోండి, మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'సీబీఐతో దర్యాప్తు చేయించాలి' 'ప్రతిపక్ష నాయకుడికి మైకు.. ఇవ్వాలి – లీకేజీ పై చర్చ జరగాలి..' అంటూ నినాదాలను చేయసాగారు)

**శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు):** అధ్యక్షా ఈ ప్రతిపక్ష పార్టీ సభ్యుల యొక్క తీరును అసెంబ్లీ మొదలైనప్పటి నుంచీ నేను గమనిస్తున్నాను. అత్యంత బాధాకరమైన పరిస్థితుల్లో నిరంతరం సభను తప్పుదారి పట్టించే విధంగా ప్రయత్నం చేయడమనేది సమంజసం కాదనే విషయాన్ని గౌరవ ప్రతిపక్ష సభ్యులు గమనించాల్సిన అవసరం ఉంది. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రజా సమస్యలను చర్చించి ప్రజా సమస్యలకు ఒక వేదిక అయిన ఈ అసెంబ్లీని నిరంతరం తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడాన్ని ప్రతిపక్షాలు మానుకోవాల్సిన అవసరం ఉంది. నిరంతరం సవాలు చేస్తున్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి సవాలు చేస్తే, స్వీకరించలేని దౌర్భాగ్య స్థితిలో ఈరోజు ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఉన్న పరిస్థితిని మనం గమనించాల్సిన అవసరం ఉంది. తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు నేను మనవి చేసేదేమంటే, గతంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి మీద ప్రతిపక్ష నాయకుడు సవాలు చేశాడు, ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు చేసినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సవాలు విసిరినప్పుడు, ఆ సవాలును స్వీకరించలేని దౌర్భాగ్యపు స్థితిలో ఈ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా పూర్తి స్థాయిలో విఫలమైన పరిస్థితిని ఈరోజు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్న విషయాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాయలసీమ బిడ్డవా.. రాయలసీమ పిల్లివా అని అడుగుతున్నాను. రాయలసీమ బిడ్డవైతే నీవు ఈరోజు నిరంతరం ఈ సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నావు. రాయలసీమ యొక్క సంప్రదాయాలు, సంస్కృతి నీ దగ్గర ఉందా అని అడుగుతున్నాను. నిరంతరం సభను ఏదో విధంగా తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో ఆత్మ పరిశీలన చేసుకోమని గౌరవ ప్రతిపక్షసభ్యులను

కోరుతున్నాను. ప్రజాసమస్యల గురించి చర్చించరా? ప్రజా సమస్యల గురించి భాగస్వాములు కారా? ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధించి ప్రతిపక్షపార్టీగా మీ విలువైన సూచనలు, సలహాలను ఇవ్వండి తప్ప, నిరంతరం సభను అడ్డుకునే ప్రయత్నం చేయడమనేది సమంజసం కాదని ప్రతిపక్ష సభ్యులు గమనించి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఈ సందర్భంలో గుర్తు చేస్తూ, గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గారు చెప్పారు. ఏదైతే ప్రతిపక్ష సభ్యులు ప్రజా ధనాన్ని వృథా చేస్తూ, ఈ సభా సమయాన్ని వృథా చేస్తున్న ప్రతిపక్ష సభ్యుల యొక్క జీతాల్లో నుంచి ఏదైతే సమయం, సభా సంఘాన్ని ఏర్పాటు చేసి, ఆ సభా సంఘం ద్వారా ఏదైతే ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారో, సభను అడ్డుకొని ప్రజా సమస్యలను చర్చించకుండా, ఈ సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారో, ప్రతపక్ష సభ్యుల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రతిపక్ష సభ్యులకు గుర్తు చేస్తూ, ప్రజా సమస్యల మీద మీకు చిత్తశుద్ధి లేదు, ప్రజా సమస్యలు చర్చించే ఈ మహా వేదికను, మీకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు అయిదు కోట్ల మంది ప్రజానీకం ఈ అసెంబ్లీ జరుగుతున్న విధానాన్ని చూసి సిగ్గుపడుతున్న పరిస్థితి, మీరు తలదించుకోవాల్సిన అవసరం ఉంది. తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించండి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ వంతు సహకారాన్ని అందించండి. ఈ ప్రభుత్వానికి విలువైన సూచనలు, సలహాలను ఇవ్వండి. తద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో మీరు భాగస్వాములు కావాలని, ఈ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని సెరవేగంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి పూర్తి స్థాయిలో ప్రతిపక్ష పార్టీ కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. ఈరోజు నారాయణ సంస్థల గురించి మాట్లాడుతున్నారు. నారాయణ సంస్థల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఎక్కడుందని నేను అడుగుతున్నాను. నిరంతరం విద్యార్థుల యొక్క ప్రగతి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం, నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈరోజు లక్షలాది మంది విద్యార్థులు చక్కగా చదువుకొని, అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నారు. (మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దోపిడి రాజ్యం దొంగల రాజ్యం – ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. లీకేజీ రాజ్యం ప్యాకేజీ రాజ్యం' అంటూ నినాదాలను చేయసాగారు)

**శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం):** ధన్యవాదాలు అధ్యక్షా, శాసనసభలో ప్రతిపక్షాల తీరు ప్రస్తుతం చాలా బాధాకరంగా ఉంది. మా తాలూకు హక్కులను కూడా కాలరాసే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే మా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తెలుసుకునే అవకాశం ఇది. ఇటువంటి సమస్యలను

తెలుసుకోవాల్సిన సమయంలో, ఈరోజు సభ్యులు ఈ విధంగా వ్యవహరించడం చాలా బాధాకరం. ఎందుకంటే నిన్న జగన్మోహన్‌రెడ్డిగారు సభకు రాలేదు. నిన్న రాకపోయినప్పుడు సభ చాలా సజావుగా జరిగింది.

(ఈదశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు శ్రీ కలమట వెంకట రమణ మూర్తి గారి సీటు దగ్గరకు వెళ్లి అంతరాయం కలిగించసాగారు)

ఈరోజు ఏదైతే జగన్మోహన్‌రెడ్డిగారు మళ్లా హౌసులోకి వచ్చారో, మళ్లీ క్వశ్చన్ అవర్ జరగకుండా పోవడం చాలా బాధాకరం. ఇటువంటి సభ్యుల మీద మీరు వెంటనే యాక్షన్ తీసుకోవాలి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'మంత్రి గంటాను వెంటనే భర్తరఫ్ చేయాలి – మంత్రి నారాయణను వెంటనే భర్తరఫ్ చేయాలి' 'విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న మంత్రుల్ని భర్తరఫ్ చేయాలి..' అంటూ నినాదాలను చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ ః** డెప్యూటీ చీఫ్ మినిష్టర్ గారూ..

**శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి (పత్తికొండ)ః** అధ్యక్షా మా బెం|ల దగ్గరకొచ్చి గొడవ చేయొద్దని ప్రతిపక్ష సభ్యులకు చెప్పండి. మా సభ్యులను మీరు (ప్రతిపక్ష సభ్యులు) కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కావాలంటే మీ బెం|ల దగ్గరకెళ్లి గొడవచేసుకోండి. దయచేసి గౌరవ సభాపతి గారి మాటను మన్నించి, మీరు మా బెం|ల దగ్గరకొచ్చి కూర్చోవద్దండి. దయచేసి వారి సీటు దగ్గర నుంచి (శ్రీ కలమట వెంకట రమణ మూర్తి గారి సీటు దగ్గర నుంచి) వెళ్లిపోండి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'నారాయణ ఇక్కడ.. గంటా ఎక్కడా..' అంటూ నినాదాలను చేయసాగారు)

**MR.SPEAKER:** Please resume your seats. No.......Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for Ten Minutes.

(The House then adjourned at 10.30 a.m.)

12.40 p.m.

(విరామం తరువాత సభ తిరిగి మధ్యాహ్నం గం.12.45 ని.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

**MR. SPEAKER:** All the Questions are deemed to have been answered.

Adjournment Motion is disallowed.

LAQ No.3091 (Starred)

Given Notice by:
Sri K.Eeranna,
Sri Talari Aditya
Smt.Tangirala Sowmya
Sri Nakka Ananda Babu
Smt. Anitha Vangalapudi
Sri Modiyam Srinivasa Rao
Sri Muppidi Venkateswara Rao, MLAs

Will the Minister for Panchayat Raj be pleased to state:

**QUESTION**

a. The District- wise Progress of works taken up under Chandranna Bata Scheme;

b. The Details with regard to the Length of roads taken up till now together with the cost at which they have been taken up; and

c. The time by which the works remained incomplete will be completed?

**PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (PROGS.I) DEPARTMENT**

**ANSWER**

Minister for Panchayat Raj, Rural water supply (Sri Siddha Raghava Rao).

(a)

(i) During 2015-16, a length of 3435 KM CC roads are constructed against targeted length of 3278 KM with a total expenditure of Rs. 1006 Crores under Waada Waadalo Chandranna Bata.

(ii) During 2016-17, sanction accorded for a length of 9937 KM against which, 5069.14 KM length is constructed against a targeted length of 5000 KM and balance length of 4867.86 KM is in progress. Total expenditure incurred is Rs.1136 Crores under Waada Waadalo Chandranna Bata.

(iii) District wise progress of works are enclosed in Annexure-I&II

(b) A total length of 13215 KM CC roads is taken up so far and to a length of 8504.14 KM is constructed with a total expenditure of Rs.2142 Crores under Waada Waadalo Chandranna Bata. District wise length and expenditure are enclosed in Annexure-I & II

(c) The balance length of 4867.86 KM will be completed by December'2017.

ANNEXURE-I

CC ROADS LAID UNDER MGNREGS UNDER WAADA WAADALO CHANDRANNA BATA DURING 2015-16 (Achievement)

| S. No. | District | Length ( in km) | | Expenditure (Rs. in Crores) |
|---|---|---|---|---|
| | | Targetted | Achievement | |
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Ananthapur | 300.00 | 320.00 | 57.00 |
| 2 | Chittoor | 250.00 | 207.00 | 53.00 |
| 3 | East Godavari | 250.00 | 220.00 | 72.00 |
| 4 | Guntur | 225.00 | 325.00 | 119.00 |
| 5 | Kadapa | 200.00 | 226.00 | 53.00 |
| 6 | Krishna | 275.00 | 281.00 | 83.00 |
| 7 | Kurnool | 230.00 | 304.00 | 62.00 |
| 8 | Prakasam | 220.00 | 232.00 | 88.00 |
| 9 | SPSR Nellore | 200.00 | 203.00 | 78.00 |
| 10 | Srikakulam | 250.00 | 446.00 | 116.00 |
| 11 | Visakhapatnam | 300.00 | 275.00 | 70.00 |
| 12 | Vizianagaram | 300.00 | 142.00 | 45.00 |
| 13 | West Godavari | 278.00 | 254.00 | 110.00 |
| | Total | 3278.00 | 3435.00 | 1006.00 |

CH AYYANNAPATRUDU
MINISTER FOR PANCHAYAT RAJ, RURAL WATER SUPPLLY AND MGNREGS

ANNEXURE-II

CC ROADS LAID UNDER MGNREGS UNDER WAADA WAADALO CHANDRANNA BATA DURING 2016-17

| S. No. | District | Sanctioned length in km | Estimate cost (Rs.in Crores) | Length (in km) | | Expenditure (Rs. in Crores) | Balance length in progress (in km) |
|---|---|---|---|---|---|---|---|
| | | | | Targetted | Achievement | | |
| 1 | 2 | 3 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Ananthapur | 797.00 | 262.69 | 456.00 | 419.09 | 84.15 | 377.91 |
| 2 | Chittoor | 532.00 | 169.12 | 384.00 | 227.91 | 50.26 | 304.09 |
| 3 | East Godavari | 915.00 | 350.53 | 499.00 | 520.00 | 122.14 | 395.00 |
| 4 | Guntur | 756.00 | 314.92 | 300.00 | 330.17 | 92.21 | 425.83 |
| 5 | Kadapa | 456.00 | 173.08 | 263.00 | 345.10 | 58.26 | 110.90 |
| 6 | Krishna | 534.00 | 225.23 | 332.00 | 305.61 | 67.39 | 228.39 |
| 7 | Kurnool | 795.00 | 344.97 | 460.00 | 468.14 | 113.94 | 326.86 |
| 8 | Prakasam | 587.00 | 175.31 | 400.00 | 347.60 | 72.44 | 239.40 |
| 9 | SPSR Nellore | 708.00 | 221.02 | 400.00 | 403.76 | 82.39 | 304.24 |
| 10 | Srikakulam | 869.00 | 359.35 | 424.00 | 392.37 | 80.78 | 476.63 |
| 11 | Visakhapatnam | 944.00 | 344.41 | 339.00 | 467.85 | 97.68 | 476.15 |
| 12 | Vizianagaram | 753.00 | 340.82 | 429.00 | 242.09 | 85.81 | 510.91 |
| 13 | West Godavari | 1291.00 | 428.46 | 334.00 | 599.45 | 128.62 | 691.55 |
| | Total | 9937.00 | 3709.90 | 5000.00 | 5069.14 | 1136.07 | 4867.86 |

CH.AYYANNAPATRUDU
MINISTER FOR PANCHAYAT RAJ, RURAL WATER SUPPLLY AND MGNREGS

LAQ.No.2914(Starred)

Notice given by
Smt Eswari Giddi
Sri Rajanna Dora Peedika
Smt Kalavathi Viswasarayi
Smt Pushpa Sreevani Pamula
Smt Rajeswari Vantala

Will the Minister for Social Welfare and Empowerment be pleased to State:

**Question**

a. the measures being taken by the Government for the advancement of girijans in the state;

b. whether any Tribal Advisory Council has been constituted by the Government;

c. If so, the details thereof; and

d. If not constituted the reasons for the same and the time by which the same will be constituted?

**TRIBAL WELFARE (EDUCATION) DEPARTMENT**

**Answer**

a. Tribal Welfare Department is taking various measures for the advancement of Girijans in the state, by implementing several schemes for the welfare of tribals as given in Annexure-I

b,c&d. The proposal for constituting Tribal Advisory Council is under consideration of the Government.

FOR SOCIAL

## Annexure – I

5

**(Reply to the LAQ No.2914)**

**Measures taken by the Government for advancement Girijans in the State:**

Tribal Welfare Department is implementing various programmers for advancement of Girijans in the state. The major measures taken up are as follows:

1. TSP Act of 1/2013 enacted to bridge the gaps in development and strive towards welfare of tribals in true letter and spirit.
2. Maintenance of educational Institutions.
3. Tuition Fee & Post Matric Scholarships
4. Pre-Matric Scholarships
5. Conversion of Hostels into Residential schools
6. Providing coaching for Civils, Group I, II and III to ST students under NTR Vidyonnathi
7. Maintenance of Residential Schools for tribal children education
8. Economic support schemes to the families for poverty alleviation
9. Skill Upgradation programmes to ST youth for employability under Yuva Kiranalu
10. Comprehensive Coffee Development Project for incremental household income
11. Support to Plain Area STs through ITDA Plain Areas
12. Distribution of title deeds under RoFR Act
13. Drinking water and Sanitation in TW Educational Institutions
14. Residential Junior Colleges for Girls in RIAD areas
15. Providing infrastructure in Education Institutions to ensure quality education
16. Providing road network to the interior habitations under NABARD schemes
17. Construction of Buildings for Integrated Residential schools
18. Construction and setting up of new TRI at Visakhapatnam.
19. Implementation of CASPS Schemes for betterment of livelihoods of STs
20. Conservation cum Development Schemes for the development of PvTGS
21. Incentives for inter caste marriages
22. Reimbursement of electricity charges to ST households
23. Giriputrika Kalyana Pathakam
24. Admn. Support for implementation of TSP
25. Tribal Community Health programme
26. Electrification of ST households, pump sets and to install new transformers in TW Educational institutions.
27. Awareness and impact creation on TSP for better outreach of schemes to clientele group

**LAQ.No.2897(Starred)**

**Given notice by**
**Sri B.C. Janaradhan Reddy, MLA**

**Will the Minister for Water Resources Management be pleased to state:**

a) the benefits with Pattiseema Lift Irrigation on River Godavari to the State particularly Rayalaseema Region in 2016 Khariff season; and

b) the details of quantum of water lifted through Pattiseema in Khariff season and irrigation provided under Krishna Delta System and drawal of water from Potireddypadu canal to the Rayalaseema Region?

The minister for water Resources (Sri Devineni Uma Maheswara Rao).

**WATER RESOURCES (Proj.I) DEPARTMENT**

**ANSWER**

a) By supplementing water through Pattiseema Lift scheme in right time, the crops in Krishna Delta were saved. The Krishna water thus saved in Krishna Delta due to augmentation from Godavari river can be retained in Srisailam Reservoir. The water so retained in Srisailam reservoir can be utilized for the surplus water based Projects of Rayalaseema i.e., HNSS, GNSS, Telugu Ganga and other Projects of Pennar basin for drinking, Irrigation and industrial water needs of the Rayalaseema region.

b) During 2015-16 the Pattiseema lift was partially commissioned (5 No's of pumps) and about 4.21 TMC of water transferred from River Godavari to River Krishna. In the present season (2016-17) 55.62 TMC of water has been diverted till 10-12-2016. Out of 55.62 TMC of Godavari Water so diverted into Polavaram Right Main Canal, 7.15 TMC of water has been supplied to upland areas of Polavaram, Gopalapuram, Nallajerla, Ungutoor and Denduluru Mandals of West Godavari District and Bapulapadu, Gannavaram, Nunna, Agiripalli and Vijayawada Rural Mandals of Krishna District besides Tailend areas of Krishna Eluru Canal in both West Godavari and Krishna Districts. The remaining 48.47 TMC of Godavari water is diverted into Prakasam Barrage through Polavaram Right Main Canal and Budameru Diversion Channel. In order to meet the requirements of 13.08 lakh acres of ayacut under Prakasam Barrage including drinking water and industrial needs, 115.01 TMC of water has been used upto 10.12.2016 through the canal system of Krishna Delta which comprises of 48.47 TMC of Godavari water diverted from Pattiseema and 66.54 TMC of Krishna river water received from Pulichintala Dam and Muniyeru river. The month wise details of Godavari water diverted to Prakasam Barrage from Pattiseema water supplied to Krishna Delta Canals and water surplussed into Krishna River from Barrage are given below.

PTO

**Details of Water flows at Prakasam Barrage during Khariff Season 2016**

| Month/2016 | Godavari Water diverted to Prakasam Barrage through Pattiseema | Prakasam Barrage | | |
|---|---|---|---|---|
| | | Water released into canals | Surplus Water released into river | Total Outflows (TMC) |
| July | 5.94 | 6.03 | 0 | 6.03 |
| August | 6.28 | 19.69 | 0.81 | 20.50 |
| September 1st to 21st | 7.45 | 18.23 | 0.11 | 18.34 |
| September 22nd to October 11th (during floods) | 0 | 17.34 | 54.30 | 71.64 |
| October 12th to 31st | 10.92 | 19.18 | 0 | 19.18 |
| November | 15.30 | 26.13 | 0 | 26.13 |
| December | 2.58 | 7.41 | 0 | 7.41 |
| **Total** | **48.47** | **114.01** | **55.22** | **169.23** |

There is no new ayacut proposed for Pattiseema Lift Scheme. The Pattiseema lift scheme is contemplated to transfer 80 TMC of water from river Godavari to River Krishna. This water is supplementing Krishna Delta System comprising 13.08 lakh acres. It also serves the balance ayacut of Right Main Canal.

The Krishna water saved in Krishna Delta due to augmentation from Godavari River through Pattiseema of 48.47 TMC was retained in Srisailam Reservoir and utilized for projects of Rayalaseema i.e., HNSS, GNSS, Telugu Ganga and K.C.Canal for drinking, irrigation and industrial water needs. During this year, about 106 TMC of water has been supplied to the above projects from Srisailam Reservoir.

After completion of Polavaram Irrigation Project, the pumps, motors, pipelines, electrical sub-stations, etc of the project can be used for the other new Lift Irrigation Projects on the State.

**LAQ No.3210 (Starred)**

**Notice given by**
**Smt Viswasarayi Kalavathi, MLA.,**

Will the Minister for Social Welfare and Empowerment be pleased to state:

**QUESTION**

a) the funds received by Seethampeta ITDA under various heads till now from June 2014;

b) the banks in which the funds received have been deposited; the interest accrued thereon till now; and

c) the programmes conducted till now with the said funds and the interest accrued; the complete details thereof?

The minister for Tribal welfare (Sri Ravela Kishore Babu).

**TRIBAL WELFARE (GCC) DEPARTMENT**

**ANSWER**

a) The funds received by ITDA, Seethampeta from 2014-15 to 2016-17 for schemes operated through banks are Rs.46.32cr.

b) ITDA, Seethampet deposited the received funds in State Bank of India, Seethampet and Andhra Bank, Seethampet.

c) The programmes conducted with the funds and accrued interest are construction of buildings, laying of CC roads, drinking water, electrification, maintenance of PHCs, promotion of millets, energisation of bore wells, conduct of bhavitha programme, incentives to ST girls at the time of marriage, awareness programmes on PESA in grama sabhas and conduct of Chandranna Runa mela etc.

The Details of funds received, details of banks in which deposited, interest accrued and the programmes conducted are enclosed in Annexure-A.

**Annexure – A**

**STATEMENT SHOWING THE FUNDS RELEASED, DETAILS OF THE BANKS IN WHICH THE FUNDS DEPOSITED, INTEREST ACCRUED AND ACTIVITIES TAKEN UP SINCE JUNE, 2014 TO TILL DATE IN ITDA, SEETHAMPET**

(Rs. In lakhs)

| Sl. No. | Scheme | 2014-15 | | | 2015-16 | | | 2016-17 | | | Programmes conducted |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Amount released | Name of the Bank deposited | Interest accrued | Amount released | Name of the Bank deposited | Interest accrued | Amount released | Name of the Bank deposited | Interest accrued | |
| 1 | CCDP (PVTG) | 245.87 | SBI, S.Pet | 10.378 | 247.54 | SBI.S.pet | 12.00 | 598.75 | SBI.S.pet | 10.25 | Buildings, CC Roads, Drinking Water, Electrification, Backyard Poultry, Veg. Mini Kits |
| | | | | | 131.51 | A.B, S.Pet | 10.57 | | | | |
| 2 | RoFR | 16.72 | SBI, S.Pet | | | | | | | | Survey expences & Maint. Of RoFR Cell |
| 3 | NRHM (Anganwadi) | 225.00 | SBI, S.Pet | 0.167 | | | | | | | CHWs, sub centre cum Anganwadi centres and Dormitory buildings, UPHC |
| 4 | CHW's Hon | 20.352 | SBI, S.Pet | | | | | | | | Honorarium to CHWs |
| 5 | NRHM (PHC) | 26.845 | SBI, S.Pet | 0.032 | 21.01 | SBI.S.pet | 0.02 | 218.68 | SBI.S.pet | 0.65 | Maintanence of PHCs like Medicines, Ambulances oil repairs |
| 6 | SCA to TSP | 0 | | | 68.50 | SBI.S.pet | | 466.42 | SBI.S.pet | | Promotion of Millets, Fish seed, Concrete Mixture, Tractor and Farm Mechanisation, Energisation of Bore wells etc. |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 7 | YTC | 0 | | | 157.92 | SBI.S.pet | 4.38 | 44.69 | SBI.S.pet | | Maint. Of YTCs like food charges, House keeping, Honorarium to care takers |
| 8 | Skill Development | 0 | | | 7.51 | SBI.S.pet | | | | - | Conducting Bhavitha programme |
| 9 | Giriputrika Kalyana Pathakam | 0 | | | 49.00 | SBI.S.pet | | 22.75 | SBI.S.pet | | Incentive to ST girls at the time marriage |
| 10 | EMRS | 0 | | | | | | 1500.00 | SBI.S.pet | 10.34 | Construction of (2) EMRS |
| 11 | PESA | 0 | | | | | | 5.00 | SBI.S.pet | | Awareness programmes to (91) Grama Sabhas |
| 12 | Chandranna Runa Mela | 0 | | | | | | 3.00 | SBI.S.pet | | Conducting of Chandranna Runa Melas |
| 13 | OGIA | 0 | | | | | | 126.40 | SBI.S.pet | | |
| 14 | Girijanotsavam (CPO Collector) | 0 | | | | | | 10.00 | SBI.S.pet | | |
| 15 | ESS (P) | 92.31 | SBI, S.Pet | | 105.77 | SBI.S.pet | | 96.07 | SBI.S.pet | | |
| 16 | ESS (NP) | 26.96 | SBI, S.Pet | | 19.71 | SBI.S.pet | | 57.68 | SBI.S.pet | | |
| | TOTAL | 654.257 | 0 | 10.577 | 808.464 | 0 | 26.97 | 3169.44 | 0 | 21.24 | 0 |

**ABSTRACT**

| Sl. No. | Year | Amount released | Interest accrued | Total |
|---|---|---|---|---|
| 1 | 2014-15 | 654.257 | 10.577 | 664.834 |
| 2 | 2015-16 | 808.464 | 26.97 | 835.434 |
| 3 | 2016-17 | 3169.438 | 21.235 | 3190.673 |
| **TOTAL** | | **4632.159** | **58.782** | **4690.941** |

L.A.Q.No3207 (STARRED)

Given by
Sri Gadde Rama Mohan, MLA

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to State:

QUESTION

a) Whether any funds have been sanctioned to solve underground drainage problem in Vijayawada East Constituency;

b) If so, the amount of funds sanctioned; and

c) The time by which works will be initiated and completed?

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT

The minister for Municipal administration (Sri P. Narayana)

ANSWER

a) Yes Sir.

b) An amount of Rs. 671.60 lakhs have been released under 13th and 14th Finance Commission Grants.

c) The above works are proposed to be completed by August, 2017.

**LAQ.No. 3120(Starred)**

**Given Notice by**

Sri Rachamallu Siva Prasad Reddy, M.L.A.,

Will the Minister for Rural Development & Sanitation be pleased to state:

**Question**

(a) Whether it has been brought to the notice of the Government that the programme taken up to construct toilets in rural areas in the State is not being implemented properly;

(b) the number of applications received for toilets in rural areas in the State; the number of applications disposed off;

(c ) the number of applications for individual toilets received from rural areas in YSR District; the number of applications disposed off; and

(d) the number of applications received for individual toilets in Prodduturu Constituency; the number of applications disposed off?

the Minister for Rural Development, Housing, Sanitation

**Answer** (Sri Kimidi Mrunalini).

(a) No Sir.

(b) 17.00 lakh applications were received;
16.80 lakh applications have been disposed so far.

(c ) 0.91 lakh applications were received;
0.85 lakh applications have been disposed so far.

(d) 2064 applications were received;
1580 applications have been disposed so far.

LAQ.No.2902 (Starred)

Notice given by
Dr. Appala naidu Kondapalli

Will the Minister for Social Welfare and Empowerment be pleased to state:

**Questions**

1. whether there is any proposal to bring all the scheduled Tribe villages within the purview of ITDA in the state; and

2. If so, the steps to be taken by the Government in this regard?

The Minister for Tribal welfare (Sri Raveela Kishore Babu).

**TRIBAL WELFARE (LTR) DEPARTMENT**

**Answers**

1. No Sir,
At present all the scheduled tribal villages are within the purview of ITDAs only in the State as per the details given in Annexure-I.

2. Does not arise.

**Annexure-I**

**(Reply to the LAQ.No.2902)**

Statement showing the details of scheduled tribal villages in the State.

| Sl.No. | District | No. of scheduled villages in the district | No. of villages under the purview of ITDA |
|---|---|---|---|
| 1 | Srikakulam | 108 | 108 |
| 2 | Vizianagaram | 301 | 301 |
| 3 | Visakhapatnam | 3373 | 3373 |
| 4 | East Godavari | 834 | 834 |
| 5 | West Godavari | 148 | 148 |
| | Total | 4764 | 4764 |

L.A.Q.No.3209 (STARRED)

Given by
Sri Mohammed Musthafa Shaik, MLA
16

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to State:

QUESTION

a) Whether the Central Government has sanctioned any funds in March 2015 to Guntur City for the construction of underground drainage.

b) if so, the total extent of funds announced by the Central Government; the extent of funds released;

c) Whether it is a fact that underground drainage works have not been initiated yet; if so, the reasons therefor; and

d) Whether the Central Government has fixed any time limit for utilizing the funds

Minister for Municipal Administration & Dev (Sri P. Narayana)

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT

ANSWER

a) Yes Sir.

b) Government of India have sanctioned and released an amount of Rs.540.00 Crores.

c) No, Sir. The works have already been started and are in progress.

d) Yes, Sir. The Project has to be completed within three years from date of award of work.

**LAQ No.3093 (Starred)**

**Notice given by**
Dr. Nimmala Rama Naidu, 17
Sri Badeti Kota Rama Rao, MLAs.,

**QUESTION**

**Will the Minister for Backward Classes Welfare be pleased to state:**

a) the details of activities being conducted for the welfare of Kapus through Kapu Corporation; and

b) the number of youth to whom benefits have been extended in the last two years through Kapu Corporation and the amount of benefit given to them ?

The Minister for Backward Classes (Sri Kolly Ravindra)

**BACKWARD CLASSES WELFARE (C) DEPARTMENT**

**ANSWER**

a) The "AP State Kapu Welfare and Development Corporation Ltd.," is implementing the following schemes for the Socio-economic upliftment of the Kapu, Balija, Telaga and Ontari Communities.

1. Swayam Upadhi
2. Group MSME Programme
3. Videshi Vidya Deevena
4. Vidyonnathi
5. Skill Development
6. Student Scholarships
7. Setting up of Kapu Bhawans and
8. Kapu Welfare Endowment Fund

b) The year wise number of beneficiaries and the amount of assistance provided by the Corporation as on 20.03.2017 are furnished below :

| 2015-16 | | | (Rs. In Crores) |
|---|---|---|---|
| Sl. No. | Name of the Scheme | No. of beneficiaries | Amount of Assistance |
| 1 | Swayam Upadhi | 14355 | 187.95 (92.00 Subsidy and 95.95 Bank Loan) |
| **2016 - 17** | | | |
| 1 | Swayam Upadhi | 29993 | 372.26 (184.04 Subsidy and 188.22 Bank Loan) |
| 2 | Group MSME | 299 | 74.75 |
| 3 | Videshi Vidya Deevena | 398 | 32.39 |
| 4 | Viddyonathi | 3460 | 3.04 |
| 5 | Skill Development | 6651 | 2.11 |

LAQ No.3212 (Starred)

Given Notice by:
Sri Kakani Govardhana Reddy, MLA.

Will the Minister for Panchayat Raj be pleased to state:

**QUESTION**

a. whether it is a fact that tenders invited by Panchayat Raj Department for work from Chavatapalem to Yerragunta in Venkatachalam Mandal, Sri Potti Sriramulu Nellore District, have been cancelled;

b. If so, the reasons therefor; and

c. Whether the Government has taken up any measures to complete the said road; if so, the details thereof; the time by which the said road will be completed?

The Minister for Panchayat Raj (Chintakayala Ayyanna Patrudu)

**PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (PROGS.I) DEPARTMENT**

**ANSWER**

a. Yes Sir.

b. The sanctioned amount of Rs.131.25 lakhs is sufficient for laying of 2.40 Km length only but total length of the road is 3.5 KM which requires an amount of Rs.221.25 lakhs. Hence the tender called by the Superintending Engineer, Panchayat Raj, Nellore was cancelled by the Chief Engineer, NREGS, Panchayat Raj, Andhra Pradesh.

c. To cover up the total length of 3.5 KM road, the Chief Engineer, NREGS, Panchayat Raj, Vijayawada has submitted proposals to Government for according revised administrative sanction for an amount of Rs.221.25 lakhs as against the sanctioned amount of Rs.131.25 lakhs. The same is under consideration.

**L.A.BILL NO. 10 OF 2017**

**Mr. SPEAKER:** I request the Minister for Medical and Health to introduce the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017.

**SRI KAMINENI SRINIVAS (MINISTER FOR MEDICAL AND HEALTH):** Sir, I beg to move:

"'That Leave be granted to introduce the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017."

**MR.SPEAKER:** Motion moved. The question is:

"'That Leave be granted to introduce the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017".

(PAUSE)

The Motion was adopted and the Bill is introduced.

**SRI KAMINENI SRINIVAS (MINISTER FOR MEDICAL AND HEALTH):** Sir, I beg to move:

"That the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 be taken into consideration".

**MR.SPEAKER:** Motion moved. The question is :

"That the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

I shall now put the Clauses to vote, there are no Amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title.

**CLAUSE, 2 CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

**MR.SPEAKER:** The question is:

"That Clause, 2 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clause, 2 Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

**SRI KAMINENI SRINIVAS (MINISTER FOR MEDICAL AND HEALTH):** Sir, I beg to move:

"That the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 be passed".

**MR.SPEAKER:** Motion moved. The question is :

"That the Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి ఆర్.కె. రోజ, శ్రీమతి వి.రాజేశ్వరి, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి పాముల పుష్పా శ్రీవాణి, సర్వశ్రీ పి. అనిల్ కుమార్, సి.హెచ్. రామచంద్రా రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పి. రవీంద్రనాథ్ రెడ్డి, పిడిక రాజన్న దొర, జి.శ్రీకాంత్ రెడ్డి, జె.వెంకట్ రెడ్డి, కంబాల జోగులు, ఆళ్ల రామకృష్ణారెడ్డి, డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బి.ముత్యాల నాయుడు, చిర్ల జగ్గిరెడ్డి, కె.రక్షణనిధి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, కె. సంజీవయ్య, వై.ఐజయ్య, వై. సాయి ప్రసాద్ రెడ్డి, వై. బాలనాగిరెడ్డి, జి.జయరామ్, డా.దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్. రఘురామిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, కోన రఘుపతి, ఆర్.ప్రతాప్ కుమార్ రెడ్డి, కె.శ్రీనివాసులు, ఆర్. శివప్రసాద్ రెడ్డి, కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (కొడాలి నాని), అంజాద్ బాష.ఎస్.బి., వై.విశ్వేశ్వరరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, యం.సునీల్ కుమార్, ఆదిమూలపు సురేష్ మరియు తదితరులు వారి స్థానాల్లో నుంచి "నారా, నారాయణ, గంటా.......... లీకుల ప్రభుత్వం" "ప్రశ్న పత్రాల లీకేజీ మంత్రులను వెంటనే అరెస్ట్ చేయాలి" "లీకేజీ మంత్రులు ప్యాకేజీ ముఖ్యమంత్రి" "ప్రశ్న పత్రాల లీకేజీపై సి.బి.ఐ. విచారణ జరపాలి" అని వ్రాసిన ప్లకార్డ్సు చేతబూని పోడియం వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ నినాదాలు చేస్తూ పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రశ్న పత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా.............

**MR. SPEAKER:** Yes, Minister for Legislative Affairs..........

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి):** అధ్యక్షా, ఈరోజు చాలా ఇంపార్టెంట్ డే. ఎందుచేత అంటే, రాజ్యాంగ ప్రకారంగా మనకు ఈరోజున అప్రాప్రియేషన్ బిల్లు

హౌస్‌లో పాస్ కావాలి. అందుచేత బిల్లు పాస్ కావడానికి గౌరవ సభ్యులు అడ్డుతగలడమనేది మంచిది కాదు. 2017, ఏప్రిల్ మాసం 1 వ తారీఖు నుంచి ప్రభుత్వం తరపున అన్ని పద్దులకు సంబంధించిన పేమెంట్ జరగాలనుకుంటే, అప్రాప్రియేషన్ బిల్లు హౌస్‌లో ఈరోజున పాస్ అయితే తప్ప ఉపయోగం ఉండదు. అంతేకాకుండా ఎవరికి కూడా జీతాలు రావు. అదే విధంగా ప్రభుత్వం తరపున పేమెంట్లు చేయడానికి కూడా వీలుపడదు.

(ప్రశ్న పత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

అందుచేత ఈ అప్రాప్రియేషన్ బిల్లు అనేది Constitutional obligation. కాబట్టి గౌరవ సభ్యులందరినీ నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ బిల్లును హౌస్‌లో పాస్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వవల్సిందిగా మెంబర్స్‌ను కోరుతున్నాను. గతంలో ఎప్పుడూ కూడా సభలో అప్రాప్రియేషన్ బిల్లుకు ప్రతిపక్షం అడ్డుపడిన సందర్భాలు లేవు. ఎవరూ అడ్డుపడరు. ఎందువల్ల అంటే ఇది మన అందరి ఆబ్లిగేషన్. అసెంబ్లీ ఆబ్లికేషన్ కూడా.

(ప్రశ్న పత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

అసెంబ్లీలో అప్రాప్రియేషన్ బిల్లు పాస్ అయినాక మళ్లీ కౌన్సిల్‌కు కూడా వెళ్లాల్సి ఉంది. అక్కడ కూడా బిల్లు పాస్ కావల్సి ఉంటుంది. ఇవాళ మార్చి 28 వ తారీఖు. అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావడానికి ఈరోజు లాస్ట్ డేట్. అందువల్ల గౌరవ సభ్యులందరినీ కూడా మరీ మరీ రిక్వెస్ట్ చేస్తున్నాను. అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవడానికి టైమ్ ఇవ్వండి.

అధ్యక్షా, అదేవిధంగా గౌరవ సభ్యులు ఏదైతే ఇష్యూను సభలో రైజ్ చేస్తున్నారో, సభ సజావుగా జరగడానికి మీరు కోఆపరేట్ చేయవల్సిన అవసరముంది. అవసరమైతే ఆ అంశం పైన మార్చి 30వ తారీఖున ప్రభుత్వం తరపున హౌస్ ముందు స్టేట్‌మెంట్ పెట్టడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. రేపు మార్చి 29 వ తేదీ, నూతన తెలుగు సంవత్సరాది పండుగ కాబట్టి సెలవు ఉంది. మార్చి 30వ తారీఖు కంతా మీరు రైజ్ చేసిన అంశానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెప్పించి వాస్తవాలను సభ ముందు ఉంచడం జరుగుతుంది. ఇప్పటికే ప్రభుత్వం అందు నిమిత్తం బాధ్యులపైన కొంతవరకు చర్యలు తీసుకోవడం జరిగింది. వాస్తవాలన్నింటినీ స్టేట్‌మెంట్ రూపంలో మార్చి 30 వ తారీఖున సభలో పెట్టడం జరుగుతుంది. స్టేట్‌మెంట్ సభ ముందు ఉంచిన తరువాత మీరు దానిపైన చర్చ చేయవచ్చు. మీరు ఆ అంశానికి సంబంధించి క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఉంటుంది. అందుచేత ఈ అప్రాప్రియేషన్ బిల్లు సభలో పాస్ చేయడానికి సపోర్ట్ చేయవల్సిందిగా, సభ్యులందరూ కోఆపరేట్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

(ప్రశ్న పత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్)**: అధ్యక్షా.......

**మిస్టర్ స్పీకర్**: Yes, విష్ణుకుమార్ రాజు గారు.........

**12.50pm**

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా అప్రాప్రియేషన్ బిల్ పాస్ కావడం అనేది ప్రభుత్వ విధానంలో అతి ముఖ్యమైనది. కారణమేమిటంటే ఆ బిల్ పాస్ చేయకపోతే శాలరీస్ కూడా రావు. వీళ్ల దగ్గర శాలరీస్‌తో సంబంధం లేకుండా.. డబ్బులున్నాయేమో నాకు తెలియదు, కానీ మాకు మాత్రం శాలరీస్ కావాలి అధ్యక్షా. ఏదైతే గౌరవ ప్రతిపక్షం ఇష్యూ లేవనెత్తుతుందో దానిమీద ప్రభుత్వం 30వ తేదీన స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఒక్క విషయం అధ్యక్షా.. ఏదైతే ఆర్‌టీసీ బస్‌లు రన్ చేస్తున్నామనుకోండి... కొన్నివేలమంది ప్రయాణం చేస్తున్నారు. కొన్ని వేల మంది డ్రైవర్స్ ఉన్నారు, సుమారు 20వేల మంది ఉన్నప్పుడు ఒక డ్రైవర్ తప్పిదంతోటి ఎవరైనా ఒకరు మరణిస్తే దాన్ని.. ఇప్పుడేదో ఒక పెద్ద ఇష్యూ అయిపోయినట్లు అసెంబ్లీ ఆపేయవలసినంత అవసరం లేదు. అసెంబ్లీ ఆపడం అనేది కరెక్ట్ కాదు. ప్రశ్నాపత్రం లీక్ అయితే, ఎవరైనా ఇన్విజిలేటర్ కానీ.. ఎవరన్నా బయట ప్రపంచానికి పంపిస్తే, దానిని నారాయణ మంత్రి గారు ఏదో చేపించారని, అంతా తేడా అయిపోయిందని చెప్పడం కరెక్ట్ కాదు.

కొన్ని లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వాళ్లను కూడా భయభ్రాంతులకు గురిచేసే విషయం. ఎక్కడో ప్రశ్నాపత్రం లీక్ అయింది, దానిమీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 30వ తారీకున స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. అంతకంటే ఏంటి అధ్యక్షా. ఆల్‌రెడీ కొన్ని చర్యలు తీసుకున్నామని చెప్పి గౌరవ మంత్రి వర్యులు యనమల రామకృష్ణుడు చెప్పారు. 30వ తారీకున పూర్తి స్థాయిలో స్టేట్‌మెంట్ ఇస్తామని చెబుతున్నప్పుడు కూడా అప్రాప్రియే షన్ బిల్‌ను ఆపడం అనేది సరైన పద్ధతి కాదు. అధ్యక్షా తమ ద్వారా ప్రతిపక్ష నేతను, తమ సభ్యులను కోరుతు న్నాను. మాట్లాడేది ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి గారికి వినపడదు. కారణం ఏమిటంటే ఆయన ఇయర్‌ఫోన్స్ పెట్టు కోరు. కానీ వారి ఇతర నాయకులకు అందరికీ వినపడుతుంది, కాబట్టి దయచేసి కూర్చోవలసిందిగా కోరుతు న్నాను.

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడేందుకు తమ స్థానం నుండి లేచారు. పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు వెనుదిరిగి తమతమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు. )

**MR.SPEAKER:** Jaganmohan Reddy garu, the government has come forward to give a Statement on 30th of March about the issue which you have raised.

(Interruptions continued from the Opposition Benches)

ఇదెక్కడ పద్ధతండీ? వారు మాట్లాడితేనే కూర్చుంటారు. మిగతా ఎవరు మాట్లాడినా కూర్చోరు ఇదెక్కడి పద్ధ తండి? No, it is not fair. Please be seated. జగన్మోహన్‌రెడ్డి గారు thing is ఒక్కటే.. మీరు మాట్లాడబోయే ముందు.. I want to make a request to you about the adjournment motion which is disallowed; but the Government has come forward to say something on 30th of March. దానిమీద సమాధానం చెప్పండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా.. ఇది డైరెక్టర్, గవర్నమెంట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆంధ్రప్రదేశ్..

**MR.SPEAKER:** You are going into the subject. Your adjournment motion is disallowed.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా ఇది రాత పూర్వకంగా.. Daily Situation Report అనిచెప్పి రాత పూర్వకంగా రిపోర్టు ఇచ్చారు. నేను ఎక్కువ సేపు టైం తీసుకోను, వాళ్లు ఏమి రాశారో రెండే రెండు నిమిషాలు చదివి వినిపిస్తాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

**MR.SPEAKER:** No that is not the question. Now, 30వ తారీకున ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిమీద మాట్లాడండి. నో.. నో..

(ప్రతిపక్ష సభ్యులు తిరిగి పోడియం వద్దకు చేరుకోసాగారు.)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, గవర్నమెంట్ తరఫున చాలా కాటగారికల్‌గా నేను చెప్పడం జరి గింది. మీరు రైజ్ చేసిన ఇష్యూ ఏదైతే ఉందో... వాయిదా తీర్మానాన్ని తమరు అనుమతించలేదు. వాయిదా తీర్మా నాలు ఎప్పుడూ కూడా ఈ శాసనసభలో ఎక్కడా కూడా చేపట్టలేదు. ఎక్కడన్నా exceptional case ఉంటే తప్ప. వాయిదా తీర్మానాలను House Adjourn చేసిన సందర్భాలు లేవు. దీంట్లో exceptional case ఏమి కనప డటం లేదు. ఇప్పటికే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. ఏమి తీసుకున్నాం ఏమి చేయబోతున్నామనేది 30వ తారీఖున స్టేట్‌మెంట్ ఇస్తాం, ఇచ్చిన తరువాత మీరు కూడా చదవండి. మీ దగ్గరఉన్న రిపోర్టు మీరు చదవండి, మా దగ్గరున్న రిపోర్టు మేము పెడుతాం. డిస్కషన్ చేసిన తరువాత ఎవరిది తప్పో ప్రజలు నిర్ణయిస్తారు. అంతేగానీ

మీరు మా సబ్జెక్టునే చెప్పండంటే కుదరదు. ఒక్క నిమిషం కూడా సబ్జెక్టులోకి వెళ్లడానికి లేదు. మనకు Constitutional obligations, Appropriation Bill pass కావాలి. మిగతా రెండు మూడు బిల్స్ ఉన్నాయి. మనకు Appropriation Bill pass అయితేనే ఏప్రిల్ మొదటి నుండి పేమెంట్స్ జరుగుతాయి. గతంలో Appropriation Bill pass చేయడానికి ఏ ప్రతిపక్షం కూడా అడ్డుపెట్టలేదు. ఈ ప్రతిపక్షమే అడ్డు పెడుతుంది. అప్రాప్రియేషన్ బిల్స్ పాస్ చేయాల్సిన సందర్భంలో రాజ్యాంగాన్ని కూడా దిక్కరించే విధానంలో వీరు వెల్‌లో కూర్చున్నారంటే వీళ్లను క్షమించాల్సిన అవసరం లేదు.

( పోడియం ముందుకు చేరుకున్న ప్రతిపక్ష సభ్యులు రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు సార్, బాగా చదివి రాసిన పిల్లల భవిష్యత్తు ఏమిటి, ప్రశ్నాపత్నం లీకేజీపై చర్చ జరపాలి సార్.. గొంతు నొక్కకండి, మాట్లాడే అవకాశం ఇవ్వండి అన్నారు.)

(మంత్రి నారాయణగారిని అరెస్ట్ చేయాలి సార్, నారాయణా విద్యా సంస్థలను బ్యాన్ చేయాలి సార్, బాధ్యులైన మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి, కార్పోరేట్ స్కూళ్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. విద్యార్థి లోకాన్ని కాపాడాలి, అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :** వాయిదా తీర్మానాన్ని డిజాల్వ్ చేసిన తరువాత దానిమీద చర్చ ఉండదండి. 30వ తారీఖున గవర్నమెంట్స్ డిటైల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పింది. దానిమీద మీరు మాట్లాడండి.

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వాలి, ప్రతిపక్ష నాయకునికి మైక్ ఇవ్వాలి అంటూ నినాదాలు కొనసాగింపు )

ఇది సమంజసం కాదండి, ప్లీజ్ కూర్చోండి. ప్లీజ్ కూర్చోండి నో.. నో.. ప్లీజ్..

(నినాదాలు కొనసాగింపు)

మీరు రూల్స్ చదువుకుని రావాలండి. ప్లీజ్.. నో.. ప్లీజ్.. Disallow చేసిన adjournment motion మీద మీరు మాట్లాడుతానంటే ఎట్లా? It is not possible . House నడవటానికి సహకరించండి. బిల్స్‌పై మాట్లాడండి. బిజినెస్ రన్ చేద్దాం. నో.. ప్లీజ్..

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు కొనసాగింపు. ఐదు నిమిషాలు మాట్లాడేందుకు సమయం ఇవ్వండి సార్ అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** అయిదు నిమిషాలు కాదు, మీరు సరైన అజెండాలో పార్టిసిపేట్ చేస్తే ఎంతసేప యినా మాట్లాడవచ్చు. నో.. ప్లీజ్.. కూర్చోండి. Your issue is disallowed. తిరస్కరించబడిన అంశం పైన హౌస్‌లో చర్చ చేస్తామంటే కుదరదు. Disallow అయిన దానిమీద మాట్లాడతాం అంటే ఎట్లా అండీ? Your issue is Disallowed. ఎల్లుండి మాట్లాడండి. మీరు అర్థం చేసుకోవాలి. హౌస్ బిజినెస్ రూల్స్ అర్థం చేసుకో వాలి.

(నినాదాలు కొనసాగింపు)

అన్ని విషయాల పైనా అందరికీ శ్రద్ధ ఉంది. కాని మీరు కోరిన అంశాలపైననే మాట్లాడాలీ, అనుకున్న సమయంలోనే మాట్లాడాలంటే, మీరు చెప్పిందే చేయాలని అనుకుంటే కుదరదు కదండీ! . So, it is a common agenda. అజెండా ప్రకారమే మనం పనిచేసుకోవాలి. No... No. Please.. చెపితే వినండి. వినండి దయచేసి..

**1.00 PM.**

(అప్పటికే వెల్‌లో మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు "లీకేజీ మంత్రులు-ప్యాకేజీ ముఖ్యమంత్రి", "నారా, నారాయణ, గంటా లీకుల ప్రభుత్వం", "ప్రశ్నా పత్రాల లీకులపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని, సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు కొంతమంది సభ్యులు "బాధ్యులైన మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలని", "బాధ్యులైన మంత్రులు గంటా మరియు నారాయణలను వెంటనే బర్తరఫ్ చేయాలని", "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం – లీకేజీ రాజ్యం ప్యాకేజీ రాజ్యం" అని, సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజ మరియు కొంతమంది సభ్యులు "విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలని", "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం దొంగల రాజ్యం" అని, "ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు వెంటనే మైకు ఇవ్వాలని", సార్ సార్" అని, "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లీకుల రాజ్యం – దోపిడి రాజ్యం" అంటూ నినాదాలు చేస్తూ, "రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రభుత్వం ఏమి చెప్తుందా అని ఎదురు చూస్తున్నారు సార్" అని, "ప్రతిపక్ష నాయకుడు మాట్లాడతానంటే ప్రభుత్వానికి ఎందుకు భయం సార్' అని, "స్టేట్‌మెంట్ ఇస్తానంటే ఎట్లా సార్, చర్చ పెట్టండని", "ప్రశ్నాపత్రాలపై, మంత్రులపై సిబిఐ దర్యాప్తు చేయాలని", "మా నాయకుడికి 5 నిమిషాల సమయం ఇవ్వండి సర్" అని గౌరవ సభాపతితో అన్నారు.)

**మిస్టర్ స్పీకర్:** గీత గారు.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం): ధన్యవాదాలు అధ్యక్షా. బడ్జెట్ సమావేశాలు మొదలైన నాటినుండి ప్రతిపక్షంవాళ్ల దోరణి చూస్తున్నాము. వాళ్లు ఎందుకు వెల్‌లోకి వస్తున్నారో తెలియదు, ఎందుకు సభా సమయాన్ని

దుర్వినియోగం చేస్తున్నారో తెలియదు. ఈరోజు నుంచైనా సరే మాకు అవకాశం వచ్చేలాగ క్వశ్చన్ అవర్ గాని, జీరో అవర్ గాని, అసలు బిజినెస్ గాని ఏమీ జరగనివ్వకుండా ప్రయత్నిస్తున్నారు కాబట్టి, మాకు అవకాశం వచ్చేలా చేయండని, పొద్దున్న కూడా ప్రతిపక్షం వాళ్లని విజ్ఞప్తి చేయడం జరిగింది. అయితే ఏవిధంగా కూడా ప్రతిపక్షం వాళ్లు సహకరించకపోగా సభ్యులు మాట్లాడినప్పుడు సభ్యుల చుట్టూ వెళ్లి, వాళ్లని మాట్లాడనివ్వకుండా చేసి, సభ్యుల తాలూక హక్కులను కూడా కాలరాసే విధంగా వీళ్లు ప్రవర్తిసుండడమనేది చాలా దురదృష్టకరం. ఎందుకంటే వీళ్లకు సభా నియమాలు తెలియవు. అవి తెలుసుకోడానికి ప్రయత్నించరు. కనీసం పద్ధతుల్ని పాటించరు. ఎవర్నీ కూడా గౌరవించరు. అక్కడ స్పీకర్ ఛైర్లో ఉన్న మిమ్మల్ని వాళ్లు ఏదో ఒక రకంగా కామెంట్స్ చేస్తున్నారు, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు సభలో ఉండేటప్పుడు కూడా వాళ్లు ఏదో ఒక రకంగా కించపరిచేవిధంగా మాట్లాడుతూ చేయడమనేది చాలా శోచనీయం. సభ్యులందర్నీ కూడా మీద్వారా కోరుతున్నాను. దయచేసి మేము కొత్తగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులం ఉన్నాము. ఈరోజు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నిటినీ కూడా అందిపుచ్చుకోడానికి, ప్రభుత్వానికి సహకరించడానికి ప్రజలందరూ కూడా సిద్ధంగా ఉన్నారు కాబట్టి, ఏదైతే ఇవాళ జరగాల్సిన బిజెనెస్ ఉందో, అప్రాప్రియేషన్ బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత దానికి ఆమోదం తెలియజేసినట్లయితే, రేపటి నుండి జీతాలు రావడానికి వీలవుతుందని చెప్పి గౌరవ ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడుగారు కూడా చెప్పడం జరిగింది. కాబట్టి, నిన్న చూస్తే ఏదో అధికారుల మీద అభిమానం ఉన్నట్లు ప్రతిపక్షం వాళ్లు వెల్ దగ్గరకొచ్చి గొడవ చేయడానికి చూశారు. ఈరోజు చూస్తే అసలు ఉద్యోగస్తుల ఎవరికీ కూడా జీతాలు అందకుండా చేయడంలోనే కార్యోన్ముఖులైనట్టు వెల్‌లోకి వచ్చి ఈరోజు గొడవ చేయడమనేది చాలా ఇబ్బందికరంగా ఉంది. గతంలో కూడా మన శాసనవ్యవహారాల శాఖా మంత్రిగారు చెప్పడం జరిగింది.

(నినాదాలు కొనసాగింపు)

ఎవరైతే ఈరకంగా నియమాలకు విరుద్ధంగా, నిబంధనలు పాటించకుండా, తెలుసుకోకుండా వచ్చి వెల్‌లో గొడవచేయడానికి చూస్తారో, వాళ్లమీద యాక్షన్ తీసుకోవలసిన అవసరమైతే ఉంది కాబట్టి, మరి సభ సజావుగా జరగడానికి తమరు ఏవిధమైన చర్యలు తీసుకోవలసి వస్తే, అవి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అలాగే వాళ్ల నాయకుడు మాట్లాడితే మాత్రమే వాళ్లు సహకరిస్తున్నారు గానీ, సభలో ఇంకా ఏ సభ్యుడు మాట్లాడినప్పుడు కూడా వాళ్లు సాగనివ్వట్లేదు సరి గదా, ఈరోజు మీరు చూశారు.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ప్లీజ్, దయచేసి కూర్చోండి. మీరు కూర్చోవాలి.

**శ్రీమతి మీసాల గీతః** సభ్యులు శ్రీ కలమట వెంకటరమణగారు మాట్లాడినప్పుడు గాని, మరి సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడినప్పుడు గాని, వీళ్లు వాళ్ల దగ్గరికి వెళ్లి ఆ సభ్యుల్ని మాట్లాడనీయకుండా చేయడమనేది కూడా చాలా దురదృష్టకరం. కాబట్టి, తమరు దయుంచి సభ సజావుగా జరగడానికి ఏ చర్యలు తీసుకొనైనా సరే ముందుకు నడపించమని తమను కోరుతూ ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను.

(నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ః** డెప్యూటీ చీఫ్ మినిస్టర్, రెవెన్యూ.

**శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః** అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు నా దగ్గరకు చాలాసార్లు వచ్చి, చాలా సంవత్సరాల నుంచి బీదవారు చాలా అవస్థలు పడుతున్నారని, దయచేసి ఈ Dotted Lands Bill ని ఈ సభలో ప్రతిపాదించండని చెప్పి వాళ్లే కోరడం జరిగింది. అదేవిధంగా Land Conversation Act కు సంబంధించి కూడా మీరు ఈసారి బిల్ ప్రవేశపెట్టండి, బీదలకు చాలా అన్యాయం జరుగుతోంది, ఈ బిల్లుని ప్రవేశపెట్టి, ఒక విధమైన ప్రతిపాదన చేయండి అని చెప్పి వారు కోరడం జరిగింది. అందుకోసమే నేను ప్రతిపక్ష సభ్యుల్ని కోరుతున్నాను. ఈ బిల్లు చాలా ఇంపార్టెంట్. కాబట్టి, దయచేసి ఈ బిల్లులు పాస్ అయ్యేటట్టు, అదేవిధంగా అప్రాప్రియేషన్ బిల్లును కూడా ఏ సభలో కూడా ఎవరూ వ్యతిరేకించలేదు. ఫస్ట్ టైం చూస్తున్నాను. అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకించడం అంటే నిజంగా, సభ్యులకు రూల్స్ తెలుసో తెలియదో గాని, అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకించడమేంటి అధ్యక్షా. వాళ్లకు కావలసిన కొన్ని ప్రతిపాదనలు ఏవైనా ఉంటే చెప్పి ఉండొచ్చు గాని, ఇటువంటి సభలో ఈవిధంగా కించపర్చడం మంచిది కాదని చెప్పి నేను మీద్వారా ప్రతిపక్షం వాళ్లకి విజ్ఞప్తి చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ః** అచ్చెన్నాయుడుగారు.

**శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి)ః** అధ్యక్షా, గౌరవ సభ్యులకు ప్రభుత్వం తరఫున రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇది ఏదో ఈరోజు జరిగిన సంఘటన కాదు, 25వ తారీఖున జరిగింది. ఈ రిపోర్టు అంతా మీరిచ్చిన రిపోర్టే అని చూపిస్తూ, ఈ రిపోర్టు తారుమారు చేయడానికి కూడా అవకాశాల్లేవు. ఈరోజు Constitutional obligation ఉంది. మనం ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవాలి. ఇంకో రెండు ముఖ్యమైన బిల్లులున్నాయి. లక్షలాదిమందికి ఉపయోగపడే Dotted Lands Bill ను రెవెన్యూ మినిస్టరుగారు ప్రవేశపెట్టాలి. లేబర్ డిపార్ట్‌మెంట్ నుంచి నేనొక బిల్లును ప్రవేశపెట్టాలి. ఈ ఒక్క రోజుకే ఏమీ అయిపోదు. మొత్తం డాక్యుమెంట్స్ అన్నీ మీదగ్గరే ఉన్నాయి. అక్కడ సెల్‌ఫోన్స్ అన్నీ సీజ్ చేశారు. రేపు మానేసి ఎల్లుండి గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఒక స్టేట్‌మెంట్ ఇస్తారు. అదనంగా మీదగ్గర ఏమైనా సమాచారం ఉంటే ఆరోజు పెట్టండి. ఎంతటివారైనాసరే ఇందులో ఇన్‌వాల్వ్‌మెంట్ అయితే, ఎంతటివారైనాసరే ఈ వివాదంలో జోక్యం ఉంటే వారిమీద చర్య తీసుకోవడానికి గౌరవ

ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బందీ లేదు. ఇందులో రికార్డ్స్ తారుమారు అయిపోతాయనడానికి ఏమీ లేదు. అదేదో ఈరోజు కూడా జరగలేదు. 25వ తారీఖున జరిగింది. ఈరోజు మీరు సభలోకి తెచ్చారు. అయినా సరే దీనికి మేం వెనుకడుగు వేయడంలేదు. ఈ రికార్డు అంతా మీ దగ్గరే ఉంది. సెల్‌ఫోన్స్ అన్నీ సీజ్ చేశాం, కాబట్టి, దయ ఉంచి మీరు సహకరించండి. ఈరోజు **Constitutional obligation**, మనం అప్రాప్రియేషన్ బిల్లు పూర్తి చేసుకొని ఎల్లుండి దీనిమీద ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. గంటల తరబడి చర్చించండి. అదనపు సమాచారం ఉంటే సభలో పెట్టండి. ఎవరు బాధ్యులైతే వారిమీద చర్యలు తీసుకుందాం. దయ వుంచి **Constitutional obligation** కాబట్టి, మీకు మళ్లీ చేతులెత్తి రిక్వెస్ట్ చేస్తున్నాం, ఇది అవసరం. దయ వుంచి మీరు సహకరించి ఆ చర్చల్లో పాల్గొనండి. ఈరోజు ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. మూడు లక్షల మందికి మేలు జరిగే **Dotted Lands Bill** ను రెవెన్యూ మినిష్టరుగారు ప్రవేశపెడుతున్నారు. నా లేబర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి బిల్ ఒకటి ఉంది. దయఉంచి సహకరించమని ప్రతిపక్ష సభ్యులకు మరియు ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులైన జగన్మోహన్‌రెడ్డి గారికి ప్రభుత్వం తరఫున సహకరించమని కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** రవికుమార్ గారు.

**శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస):** అధ్యక్షా, ప్రతీరోజూ ప్రతిపక్షం ఎప్పుడో జరిగిపోయిన సంఘటనలను సభలోకి తీసుకురావడం, సభలో వాళ్ళ ఇష్టానురీతిగా ప్రవర్తించడం, సభలో సభా నియమావళి ప్రకారం ఏదైతే ప్రతీరోజూ అజెండా ఉంటుందో, క్వశ్చన్ అవర్ గానీ, జీరో అవర్ గానీ, షార్ట్ క్వశ్చన్స్ గానీ ఏమీ కూడా చర్చకు రాకుండా చేయడం, అందరి సభ్యుల తాలూకా హక్కుల్ని కాలరాయడం, ఇది నిజంగా ఒక పెద్ద నేరం అధ్యక్షా. ఇతర సభ్యుల హక్కుల్ని కాలరాసే హక్కు తోటి సభ్యుడెవరికీ లేదు అధ్యక్షా. కానీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ, జగన్మోహనరెడ్డిగారూ, వారి పార్టీ సభ్యులు ఈ రకంగా ప్రతీరోజూ వెల్‌లోనికి రావడం, క్వశ్చన్ అవర్‌ను జరపకుండా చేయడం, వాళ్ళ సభ్యుల్ని కూడా మాట్లాడేటటువంటి అవకాశాన్ని కోల్పోయేవిధంగా చేయడం, ఇది జగన్మోహనరెడ్డి గారికి ఎంతవరకూ కూడా ఇది సరైనటువంటి చర్య కాదు అధ్యక్షా. నేను, ప్రతిపక్ష నాయకుడికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ సభలో చర్చలు జరిగితే అధికారపక్ష సభ్యులతోపాటుగా ప్రతిపక్ష సభ్యులకి కూడా మాట్లాడే అవకాశం వస్తుంది. ఈరోజు ఈ సభలో ఉన్న సభ్యులందరూ.., శాసనాలు చేయడానికి ఉన్నటువంటి సభ అధ్యక్షా ఇది. ఈరోజు అటువంటి శాసనాలను ఈ సభలో ప్రవేశపెడితే, నిన్న 12 బిల్లులను ప్రవేశపెడితే, ఒక్క బిల్లుపైన కూడా చర్చకు రావడానికి ఇష్టం లేక, లేని సంఘటల్ని తీసుకొనివచ్చేటువంటి పరిస్థితులున్నాయి. మొట్టమొదటినుంచి కూడా మనం చూస్తే, బిఏసి నిర్ణయం ప్రకారం ఈ సమావేశాలు 14 రోజులు అని మనం అనుకున్నాం. మొట్టమొదటిగా భూమా నాగిరెడ్డిగారి మరణం కారణంగా ఆరోజు సంతాప తీర్మానం చేస్తామనంటే, భారతదేశంలో, ఏ రాష్ట్రంలో, ఏ శాసనసభలో కూడా జరగనటువంటి విధంగా చనిపోయిన వ్యక్తి మీద కూడా అక్కసు వెళ్ళగక్కేవిధంగా,

చనిపోయినటువంటి వ్యక్తుల మీద ఇంకా అక్కసు ఏంటి అధ్యక్షా? దానికి కూడా ఆరోజు, సంతాప తీర్మానానికి కూడా రాకుండా బాయ్‌కాట్ చేసినటువంటి చరిత్ర వైయస్సార్‌సిపి పార్టీది, వైయస్సార్‌సిపి లెజిస్లేచర్ పార్టీ జగన్మోహనరెడ్డిగారిది. అసలు చనిపోయిన వాళ్ళమీద కూడా కక్ష సాధించేటువంటి ఆలోచన ఇంకా వారికి ఎలా ఉంటుందో మాకైతే అర్థం కావడం లేదు. రెండవ రోజు, బిఏసి సమావేశానికి ఆయన రారు, ఆయన పంపించిన వారి సభ్యులు వస్తారు, బిఏసిలో తీసుకున్న నిర్ణయాలకు అక్కడ కట్టుబడి ఉంటారు. ఆ తరువాత వారి నాయకుడి దగ్గరకు వెళ్ళి బిఏసి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు గానీ, అజెండాలుగానీ, దానిని క్రమపద్ధతిలో దానిని నడిపించాలనే ఆ ఆలోచనా విధానాన్ని ప్రక్కన పెట్టుకొని ప్రతీరోజూ ఏదోఒక గొడవ సృష్టించడం.

**1.10 pm**

(అప్పటికే వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు సభకు ప్రదర్శిస్తూ "ప్రశ్నా పత్రాలపై సిబిఐ దర్యాప్తు చేయాలి", మంత్రులపై సిబిఐ దర్యాప్తు చేయాలి అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగచేయసాగారు)

మరి మూడవ రోజు, ప్రపంచం అంతా కూడా International Water Day అని ఆరోజు, మరి నాల్గవరోజు ప్రపంచం అంతా కూడా ఒక consensus ఇచ్చేస్తే.... ఇదే శాసనసభలో మరి ముఖ్యమంత్రి గారు, ఆరోజు దానిపైన స్టేట్‌మెంట్ ఇచ్చి, దానిపైన చర్చకు రమ్మని చెప్పి, మరి అందరితో కూడా ప్రమాణం చేయిస్తే, ఆరోజు బాయ్‌కాట్ చేసి వెళ్లి పోయినవాళ్ళు, వీళ్లకి సభలో నిబంధనలు తెలియవు అధ్యక్షా. జగన్మోహన్‌రెడ్డి గారు మాతోబాటుగా మొట్టమొదటగా శాసనసభలో శాసనసభ్యుడిగా ఎన్నికై వచ్చారు. వారికి సభ నియమావళి తెలీదు. సభ నిబంధనలు తెలుసుకోవడం లేదు. మాక్కూడా తెలీదు. మేము, మాదగ్గరున్నటువంటి సీనియర్ శాసనసభ్యుల్ని ఎంతోమందిని అడిగి నిబంధనలు తెలుసుకుంటున్నాం. సభలో నిబంధనలు ఎలా ఉండాలి. సభలో ఏ రకంగా మాట్లాడాలి. సభలో నియమాలు ఎలా ఉంటాయి? 344 అంటే ఏమిటి, 304 అంటే ఏమిటి, క్వశ్చన్ అవర్ ఏంటి, సభ్యుల హక్కుల్ని ఏరకంగా పరిరక్షించుదాం, సభలో ఏరకమైన పదజాలంతో మాట్లాడాలి, ఇవన్నీ కూడా మా సహచర సీనియర్ శాసనసభ్యుల నుంచి ఎంతోమంది నేర్చుకొని, వారందరి దగ్గర తెలుసుకొని ఈరోజు ఈ సభలో, మీ ఆధ్వర్యంలో, ఈరోజు ఈ సభానాయకుడికి ఏరకంగా గౌరవం ఇవ్వాలి, సభానాయకుడికి ఈ సభను నడిపించడానికి ఏరకమైన వెసులుబాటు కల్పించాలి అనే ఆలోచనా విధానం తెలుసుకొని అందరు శాసనసభ్యులం ఈ సభలో ప్రవర్తిస్తున్నాం.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ఒక్క ఐదు నిమిషాలు మైకు ఇవ్వండి సార్ అని అన్నారు)

ఈరోజు వీళ్ళని చూస్తే, ఆరోజు, ఇంటర్నేషనల్ వాటర్ డే రోజు సభనుంచి ఒక అంశంమీద బాయ్‌కాట్ చేసి, మళ్ళీ అదే అంశం జరుగుతుండగానే సభలోకి రావడం, కూర్చోవడం, మళ్ళీ విష్ణుకుమార్ రాజు గారు ప్రస్తావన చేస్తే, ఇంకోసారి ప్రతిపక్ష సభ్యులు కూడా వచ్చారు. మీరు మరలా ప్రమాణం చేయించండి అనంటే, ముఖ్యమంత్రిగారు

ప్రమాణం చేద్దాం అనంటే, మరి సాక్షాత్తూ ఈ సభలో సభాధ్యక్షుడిగా ఉన్నటువంటి మీరు కూడా నిలబడి ప్రమాణం చేస్తూ ఉంటే, ఇక్కడ ఈ సభలో మీరు సభాధ్యక్షులు అధ్యక్షా, ఇక్కడ వ్యక్తులు కాదు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు లీకేజీలపై ప్రభుత్వం దర్యాప్తు చేయాలంటూ సభకు అంతరాయాన్ని కలుగచేయసాగారు)

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు ప్రతిపక్ష నాయకుడికి మైకు ఇవ్వాలి అని అన్నారు)

అధ్యక్షా, అక్కడున్న ఛైర్‌కు ఉన్నటువంటి గౌరవాన్ని, సాంప్రదాయాల్ని కూడా మంటగలిపే విధంగా అపోజిషన్ లీడర్ గానీ, వారి సభ్యులు గానీ కూర్చొని ఉండడం బహూశా భారతదేశ చరిత్రలోనే ఏ శాసనసభలో కూడా ఇటువంటి సంఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదు.

(వెల్ మరియు పోడియంలోనున్న సభ్యులు చర్చ అంటే మీ ప్రభుత్వం పారిపోతుందని అన్నారు)

అంతేకాదు, ఆరోజు స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ మీద కేంద్ర ప్రభుత్వం ఏదైతే కేబినెట్‌లో నిర్ణయం చేశారో, ఆ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ చేసేటటువంటి తీర్మానం మీద, అంతకు ముందురోజు వాయిదా తీర్మానం ఇస్తారు. సభలో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తే, దానిపైన చర్చకు రాకుండా పారిపోతారు. ఈరకంగా అన్నీ కూడా సభానియమావళికి విరుద్ధంగా, సభ నియమ నిబంధనలకు విరుద్ధంగా (బెల్), సభా సంప్రదాయాలకు విరుద్ధంగా, ఈరోజు ఈ శాసనసభలో ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తూ ఉంటే ఇది సరైనటువంటి చర్య కాదు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు మైకు ఇవ్వాలని గౌరవసభాపతితో బిగ్గరగా మాట్లాడుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**MR.SPEAKER:** Kodali Nani Garu please don’t misbehave...

(వెల్ మరియు పోడియం వద్దనున్న శ్రీ కొరముట్ల శ్రీనివాసులు స్పీకర్‌గారితో బిగ్గరగా మీరు మైకు ఇవ్వాలి సార్ అని అన్నారు)

( వెల్ మరియు పోడియం వద్దనున్న డా.ఎ సురేష్ మరి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు

“ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం ప్యాకేజీ రాజ్యం, లీకేజీ రాజ్యమని అంటూ నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయాన్ని కలుగచేయసాగారు”)

**శ్రీ కూన రవికుమార్‌:** మేము వాళ్లందరికీ అప్పీలు చేస్తున్నాను, మీ ద్వారా అప్పీలు చేస్తున్నాను. మరి మొన్న అగ్రిగోల్డ్ విషయం...(మైకు కట్ చేయబడింది)

**MR.SPEAKER:** Now the house is adjourned for 10Minutes.

(The House then adjourned at 1.13pm)

**2.50 pm**

**(స్వల్ప విరామానంతరం తిరిగి సభ మధ్యాహ్నం గం.2.56 ని.లకు సమావేశమైనది)**

**(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

(సభ ప్రారంభం కాగానే "లీకేజీ మంత్రులు-ప్యాకేజీ ముఖ్యమంత్రి", "నారా, నారాయణ, గంటా లీకుల ప్రభుత్వం", "ప్రశ్నా పత్రాల లీకులపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని, 'టెన్త్ ప్రశ్నా పత్రాల లీకులపై చర్చ జరపాలి', 'ఆరు లక్షల పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్న విద్యా సంస్థలను బ్యాన్ చేయాలి', 'విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న మంత్రులను వెంటనే పదవుల నుంచి తొలగించాలి', 'నారాయణ హైస్కూళ్లను రద్దు చేయాలి', 'నారాయణ స్కూళ్లను ఈ రాష్ట్రంలో బ్యాన్ చేయాలి', 'నారాయణ స్కూళ్లపై విచారణ జరగాలి', 'నారాయణ హైస్కూల్లో టెన్త్ ప్రశ్నాపత్రాల లీకులపై విచారణ జరపాలి', 'నారాయణ స్కూల్స్‌ను బ్యాన్ చేయాలి', 'జరపాలి... జరపాలి... నారాయణ విద్యా సంస్థలపై విచారణ జరపాలి' 'నారాయణకు ప్రభుత్వం గంట కొట్టడం మానేయాలి', 'ప్రభుత్వం నారాయణ... నారాయణ... నారాయణ... జపం మానాలి', 'విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నారాయణ విద్యా సంస్థలను బ్యాన్ చేయాలి', 'ఇదేమి రాజ్యం... ఇదేమి రాజ్యం... లీకుల రాజ్యం, ప్యాకేజీల రాజ్యం' అని వెల్‌లో, పోడియంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వచ్చి పదే పదే నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. Now, I request the Minister for Labour & Employment to move the motion for introduction of the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017.

**SRI K. ATCHANNAIDU :** Speaker Sir, with your permission I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017."

**MR.SPEAKER :** Motion moved. Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

I shall now request the Minister for Labour & Employment to move the motion for taking into consideration the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017."

**SRI K.ATCHANNAIDU :** Sir, I beg to move :

"That the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017 be taken into consideration."

**MR.SPEAKER :** Motion moved. Now, the Minister for Labour & Employment shall explain the salient features of the Bill.

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు :** అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపన కొరకు మరియు ఉన్న పరిశ్రమలు Registration or License జారీ ప్రక్రియ సరళతరం చేయడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ కొన్ని చట్టాలను 2015వ సంవత్సరంలో చేయడమయ్యింది. రాష్ట్రంలోనున్న అన్ని పరిశ్రమలకు వాణిజ్య మరియు వ్యాపార సంస్థలకు అన్ని కార్మిక చట్టాల క్రింద ఏకకాలంలో ఒకే అప్లికేషన్ ద్వారా మూడు సంవత్సరాలకు ఒకేసారి Registration or License జారీ చేయడం మరియు అన్ని కార్మిక చట్టాల క్రింద ఏకకాలంలో ఒకే అప్లికేషన్ ద్వారా వార్షిక రిటర్న్స్ దాఖలు చేయడం కోసం ఈ చట్టం ఉద్దేశించబడింది. ప్రస్తుతం అమలులోనున్న Andhra Pradesh Integrated Registration 2015 ద్వారా సంస్థలు, రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సులు పొందడానికి వీలుగా ఈ క్రింద తెలుపబడిన ఆరు కార్మిక చట్టాలను మొదటి షెడ్యూలులో పొందుపరిచాం. (1) ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం 1988, (2) మోటారు రవాణా కార్మికుల చట్టం 1961, (3) కాంట్రాక్టుల కార్మికుల చట్టం 1970, (4) అంతర్‌రాష్ట్ర వలస కార్మికుల చట్టం1979, (5) భవన నిర్మాణ కార్మిక చట్టం 1996 మరియు (6) గ్రాట్యూటి చెల్లింపు చట్టం 1972.

(సభ గందరగోళం మధ్య మంత్రి గారి ప్రసంగం సాగింది)

ఈ Integrated Act ప్రయోజనాలు ఏమంటే అన్ని కార్మిక చట్టాల క్రింద ఏకకాలంలో ఒకే అప్లికేషన్ ద్వారా మూడు సంవత్సరాలకు ఒకేసారి Registration or License పొందడానికి వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా షాపులు, సంస్థలు ఇంటి నుండి గానీ ఆన్‌లైన్ ద్వారా గానీ రెన్యువల్ చేసుకొనే సౌకర్యం కూడా ఈ చట్టంలో కల్పించాం.

**మ.3.00**

(అప్పటికే వెల్ మరియు పోడియం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీల రాజ్యం అని నినాదాలు చేయాసాగారు)

అదేవిధంగా యజమాని స్వీయ ధృవీకరణ చట్టంలో పెడితే సరిపోతుంది. ఎటువంటి ధృవపత్రాలు జత చేయవలసిన అవసరం లేదు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వెంటనే ఆన్‌లైన్‌లో పొందే అవకాశం కూడా కల్పించాం. అయితే ఈ మధ్య కాలంలో VIPP భారత ప్రభుత్వం వారు 2016వ సంవత్సరంలో ప్రతిపాదించినటువంటి సంస్కరణల అమలులో భాగంగా కార్మిక ప్రయోజనాలు దెబ్బతినకుండా పరిశ్రమలు, వాణిజ్య మరియు వ్యాపార సంస్థలకు వ్యాపారంలో మరింత వెసులుబాటు కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటివ్ చట్టం మొదట షెడ్యూల్డ్‌లో ఉన్నటువంటి ఆరు చట్టాలకి అదనంగా ఈ క్రింది ఎనిమిది కార్మిక చట్టాలను జతచేస్తూ మళ్లీ రెండవ షెడ్యూల్డ్‌లో ఉన్నటువంటి form-A, form-13, form-C ఈ మార్పు సవరణల గురించి ప్రతిపాదించడం జరిగింది.

(అప్పటికే పోడియం మరియు వెల్‌ని చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు విద్యా వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్న మంత్రులని భర్తరఫ్ చెయ్యాలి, నారాయణ హైస్కూల్‌లో జరిగిన లీకేజీ మీద విచారణ జరపాలి, నారాయణ స్కూల్సని బ్యాన్ చెయ్యాలి, నారాయణ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి అని బిగ్గరగా నినాదాలు చేయసాగారు)

దీనిలో 1) బీడి మరియు చుట్టల కార్మికుల చట్టం-1968

2) కనీస వేతనాల చట్టం- 1948

3) చెట్లు నాటు కార్మికుల చట్టం- 1951

4) ప్రసూతి ప్రయోజన చట్టం- 1961

5) ఆంధ్రప్రదేశ్ కార్మిక, సంక్షేమ నిధి చట్టం- 1987

6) బోనస్ చెల్లింపుల చట్టం – 1965

7) బాల కార్మికుల నిషేధ చట్టం – 1986

8) కార్మిక సంఘాల చట్టం – 1926 జతపరిచాం.

ఇప్పటి వరకూ నాలుగు లక్షలపైగా సంస్థలు ఈ చట్టం కింద ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పొందడం జరిగింది. అదనంగా రెండు లక్షల సంస్థలు రిజిస్ట్రేషన్ / లైసెన్సులు పొందడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ సవరణ ద్వారా ఈ చట్టాన్ని సవరణ చెయ్యడం ద్వారా పద్నాలుగు కార్మిక చట్టాల కింద వార్షిక రిటర్న్స్ దాఖలు చెయ్యడానికి తద్వారా కార్మికులకు మరింత ప్రయోజనాలు కలగడానికి ఈ చట్టంలో అవకాశం కలుగుతుంది. కాబట్టి సభ్యులందరూ ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించమని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

( ప్రతిపక్షసభ్యులచే విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నారాయణ యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలి, మంత్రిగారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలి, నారాయణ స్కూల్స్‌ని బ్యాన్ చెయ్యాలి అని నినాదాల కొనసాగింపు)

**MR.SPEAKER:** The question is:

"That he Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered".

Now, I shall now put the Clauses to vote. There are no Amendments to Clauses 2 and 3 Clause 1, Enacting Formula and Long Title.

**CLAUSES 2 and 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 and 3 Clause 1, Enacting Formula and Long Title do stand art of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3 Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

**MR.SPEAKER:** Now, I request the Minister for Labour and Employment to move the Motion for passing the Bill.

**SRI K.ATCHANNAIDU :( MINISTER, FOR LABOUR AND EMPLOYMENT):** Sir, I beg to move:

"That the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) (Amendment) Bill, 2017" be passed.

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

(ఆ సందర్భంలో అధికార, ప్రతిపక్షసభ్యుల మధ్య వాగ్వాదం జరుగగా, అధికారపక్షంవైపు వెళ్లుటకు ప్రయత్నించిన కొందరు ప్రతిపక్షసభ్యులను మరికొందరు ప్రతిపక్షసభ్యులు వారించి వెనుకకు తీసుకురావడం కనబడింది)

**MR.SPEAKER:** Please go back to your seats. No it's not fair. Minister for Agriculture.

(ప్రతిపక్షసభ్యులచే భయమెందుకు భయమెందుకు నారాయణగారు అంటే చంద్రబాబునాయుడు గారికి భయమెందుకు, ప్రభుత్వం నారాయణ నారాయణ నారాయణ జపం మానాలి, నారాయణ స్కూల్స్‌ని బ్యాన్ చెయ్యాలి, నారాయణ స్కూల్స్‌పైన యాక్షన్ తీసుకోవాలి, నారాయణ స్కూల్స్‌పై దాడి చెయ్యాలి. సార్..సార్.., నారాయణ విద్యావ్యవస్థలపై సి.బి.ఐ ఎంక్వైరీ వెయ్యాలంటూ నినాదాల కొనసాగింపు)

సభ్య సమాజం హర్షించదు. దయచేసి కూర్చోండి. ఇది పద్ధతి కాదండీ. Please go back to your seats.

Now, I request the Minister for Agriculture to move the Motion for introducing the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017.

**SRI PATTIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULURE ANTI-PROCESSING, MARKETING & WAREHOSUING):** Sir, I beg to move:

"That Leave be granted to introduce Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017.

**MR. SPEAKER:** Motion moved. The question is:

That Leave be granted to introduce Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced."

**L.A. BILLNO. 12 OF 2017**

**MR.SPEAKER:** I request the Minister for Agriculture to move the Motion for taking into consideration Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017.

**SRI PATTIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULURE ANTI-PROCESSING, MARKETING & WAREHOSUING):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 be taken into consideration".

**MR. SPEAKER:** Motion moved. Now, salient features of the Bill will be explained by the Minister.

(నారాయణ స్కూల్స్‌పై దాడి చెయ్యాలి, సార్..సార్.., ప్లకార్డులను చింపి గాలిలోకి విసురుతూ నారాయణ విద్యావ్యవస్థలపై సి.బి.ఐ ఎంక్వైరీ చెయ్యాలి, నారాయణ యాజమాన్యానికి గంట కొట్టడం మానాలి గంటాగారు, ఎక్కడా ఎక్కడా నారాయణ గారు ఎక్కడా? ఎక్కడా ఎక్కడా గంటా ఎక్కడా? బాధ్యులైన మంత్రులను వెంటనే భర్తరఫ్ చెయ్యాలి అని నినాదాల కొనసాగింపు)

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, బిల్లు యొక్క ఉద్దేశాలను కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. భారతదేశంలో చేపల ఉత్పత్తి మరియు వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. అంతర్దేశీయ మంచినీరు మరియు సముద్ర తీర ప్రాంత/చవ్వనీరు వంటి రెండు నీటి స్థావరాలకు చెందిన ఒక సంమృద్ధివంతమైన వనరు స్థావరాన్ని రాష్ట్రం కలిగి ఉంది. 1లక్ష 63వేల మత్స్యకారు కుటుంబాల జీవనోపాధికి ఆధారంగా ఉండే చేపల సాగుకు చెప్పుకోదగినంత విధంగా ఇది జీవనాధారం కల్పిస్తుంది. 974కి.మీ.ల సముద్ర తీర ప్రాంతం పొడవునా వ్యాపిస్తూ, 555 మత్స్యకారు గ్రామాల్లో 353 చేపలను దింపే కేంద్రాలు ఉన్నాయి. గడచిన రెండు దశాబ్దాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతంగా వృద్ధి చెందుతున్న కారణంగా, విద్యావంతులు మరియు నైపుణ్యం గలిగిన కార్మికదళానికి మిక్కిలి గిరాకీ ఏర్పడింది. వృత్తిపరమైన ఉన్నత విద్యాకోర్సుల్లో ప్రత్యేకించి ఉన్నతవిద్య ప్రైవేటీకరణ గమనించదగినదిగా ఉంది. మత్స్య పరిశ్రమ రంగంలో ప్రత్యేకించి విద్యా పరిశోధనలో ప్రైవేటు పార్టీల ప్రమేయాన్ని తక్షణం పెంచే అవసరం ఎంతైనా ఉంది.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌లో తీవ్ర అంతరాయం కొనసాగింపు)

భారతదేశంలో మత్స్య పరిశ్రమకు చెందిన విద్య, శిక్షణ అవసరాలను తీర్చడానికి మరియు ఈ రంగంలో భవిష్యత్తు అవసరాల కొరకు యోచించిన కార్మిక శక్తిని తయారుచేయడానికై సరిపడినంత మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ మత్స్యపరిశ్రమ మరియు సముద్ర విశ్వ విద్యాలయ (స్థాపన మరియు క్రమబద్ధీకరణ), 2017 బిల్లు ఉద్దేశిస్తున్నది. విశ్వ విద్యాలయాల ముఖ్య లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఎ) మానవ వనరుల అవసరాలను తీర్చడానికి మరియు లక్ష్యంగా పెట్టుకున్న ఉత్పత్తి అంచనాలను చేరుకోవడానికి గాను, మత్స్యపరిశ్రమ మరియు ఆక్వాసాగు కొరకు కార్మిక శక్తి లభ్యతను మెరుగుపరుచుటకు,

బి) లభ్యంగా ఉన్న సదుపాయాల శ్రేణిని పెంచడం, బహుముఖ అభ్యసన విధానం మరియు అంతర్జాతీయంగా అనుసంధానం కావడం ద్వారా ప్రపంచ స్థాయి సదుపాయాలను ప్రవేశపెట్టడంతో సహా రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ విద్యను మరియు పరిశోధన మౌలిక సదుపాయాల కల్పనను నవీకరించుటకు,

సి) రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య పరిశ్రమ మరియు ఆక్వాసాగుకు అత్యంత ప్రాధాన్యం ఉన్న దృష్ట్యా మత్స్య పరిశ్రమ విద్య, పరిశోధన మరియు విస్తరణ సేవలను క్రమబద్ధీకరణ చేయడానికై మత్స్య పరిశ్రమ విజ్ఞాన శాస్త్రాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరుచుటకు తదనుసారంగా, మత్స్యపరిశ్రమ మరియు సముద్ర విశ్వవిద్యాలయమును స్థాపించడం కొర్రకై ఈ బిల్లును ప్రవేశపెట్టుటకు నిర్ణయించడమయినది.

(అంతరాయం కొనసాగింపు)

**MR.SPEAKER:** Now, the question is:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 45, Schedule, Clause 1, Enacting Formula and Long Title.

**Clauses 2 to 45, Schedule, Clause 1, Enacting Formula and Long Title.**

**MR.SPEAKER:** Now, the question is:

"That clauses 2 to 45, Schedule, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 45, Schedule, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

I request the Minister for Agriculture to move the Motion for passing the Bill.

**SRI PATTIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULURE ANTI-PROCESSING, MARKETING & WAREHOSUING):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 be passed"..

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**3.10pm**

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నిలబడి తీవ్ర నిరసనను తెలియజేస్తున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం', 'విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న నారాయణ, గంటాలను బర్తరఫ్ చేయాలి', 'బాధ్యులైన మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి', 'నారాయణ ఎక్కడ, గంటా ఎక్కడ', 'నారాయణ విద్యా సంస్థలపై సిబిఐ విచారణ జరపాలి', 'నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి', 'లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది సార్' వంటి నినాదాలను అతి బిగ్గరగా చేయుచుండడంతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

**శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి:** అధ్యక్షా, భూసేరణలో సముచితమైన నష్టపరిహారం మరియు పారదర్శకతకైన హక్కు పునరావాస కల్పన మరియు పునర్ నిర్ధారణ చట్టం కింద కేంద్ర ప్రభుత్వం 2013లో తీసుకొచ్చింది. ఇది జనవరి 2014 నుంచి అమలులోకి వచ్చింది. రైతుల భూములను విచక్షణారహితంగా సేకరించడాన్ని నిరోధించి, నష్టానికి గురైన కుటుంబాలకు సరైన నష్టపరిహారం అందిచడానికి సామాజిక ప్రభావ మదింపు, ఆహార భద్రత, అధిక నష్టపరిహారం, పునరావాస కల్పన మరియు భూసేకరణ అవార్డుతోపాటు పునర్ నిర్ధారణ వంటి వాటితో ఈ చట్టం రూపొందించబడింది.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అభివృద్ధి కొరకు వ్యూహాత్మక ప్రాధాన్యత దృష్ట్యా, త్వరగా పూర్తి చేయవలసిన ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ చాలా ఆలస్యమవుతోంది. 2014లో ఏవిధమైన మౌలిక సదుపాయాలు లేకుండా మన రాష్ట్రం విచక్షణారహితంగా విభజింపబడింది. రాజధాని కూడా లేకుండా అశాస్త్రీయంగా విభజించారు. అదృష్టవశాత్తు మనకు దూరదృష్టి కలిగిన, ఆలోచనాపరుడైన ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు గారు ఎంపిక కావడం, ఆయన సారథ్యంలో, భారత ప్రభుత్వ సహాయంతో మౌలిక సదుపాయాలు, కొత్త రైల్వేజోన్లు, జాతీయ రహదారి నిర్మాణం మొదలైన ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టులకు కావలసిన భూమిని అందుబాటులో ఉంచాలి. లేని ఎడల, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించే కార్యక్రమం, ప్రభుత్వం నెలకొల్పే పారిశ్రామిక కారిడార్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, public private partnerships ప్రాజెక్టులు ఉన్నాయి. తాజా సవరణలు చేయడం వలన రైతుల పరిహారం, పునరావాసం విషయంలో కలెక్టరు consent award ఉండేలా ప్రతిపాదించడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

పాత భూసేకరణ చట్టం మేరకు అవార్డులు పాస్ చేసిన తరువాత, సంబంధిత రైతులు డబ్బు తీసుకోకపోతే కోర్టులో డిపాజిట్ చేస్తారు. కానీ, ప్రస్తుత సవరణ బిల్లు ప్రకారం కోర్టులో ఉన్నంత మాత్రాన బిల్లు తీసుకోకూడదని నిబంధన లేదు. నూరు ఎకరాలు అంతకంటే ఎక్కువగా భూమిని సేకరించే విషయంలో పరిహారంతోపాటు పునరావాసం సహాయం ప్రకటించాలి. ఆ తరువాతే భూములు స్వాధీనం చేసుకోవాలని 2013వ చట్టం చెబుతోంది.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

దీనికి మినహాయింపును ప్రతిపాదిస్తూ నూరు ఎకరాల భూమిని సేకరిస్తే, పరిహారం కింద నిర్ణయించిన ధరపై 50శాతం అదనంగా ఇస్తారు. అంటే, 150 శాతం చెల్లింపు జరుగుతోంది. భూసేకరణ చట్టం 'దుర్వినియోగానికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని' ప్రతిపాదించి ఆ మేరకు సెక్షన్ 82లో 87కి కూడా సవరణ ప్రతిపాదించడం జరిగింది. ఈ చట్టాన్ని జాగ్రత్తగా చాలా మంచిగా ప్రజలకందరికీ ఉపయోగపడే ఇండస్ట్రీలు రావడానికి, అన్నింటికీ సరైనటువంటి కల్పన జరిగింది కాబట్టి దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించమని కోరుతున్నాను.

('నారాయణ ఎక్కడ? గంటా ఎక్కడ' అంటూ ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ :** విష్ణుకుమార్ రాజు గారూ..

('నారాయణ ఎక్కడ? గంటా ఎక్కడ?', 'నారాయణ విద్యాసంస్థలపై సిబిఐ విచారణ జరపాలి' అంటూ ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న నినాదాలతో సభ హోరెత్తడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగుతూనే ఉంది)

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు ఇందాకటి నుండి గొడవ చేస్తున్నారు. వాళ్ళు ఏ form లో రావాలో.., పోనీ తమరికైనా చెప్పమనండి. ఈ గొడవ సమంజసం కాదు అధ్యక్షా. ఏదైనా వేరే form లో రావచ్చుగానీ, ఇలా గొడవ చేయడం కరెక్టు కాదు.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఈ చట్టసవరణ బిల్లు చాలా ముఖ్యమైనది. కారణమేమంటే భూసేకరణ లేకుండా ఏ ఇండస్ట్రీ రాదు, తరువాత ఇండస్ట్రీలు వస్తే భూమి ఇవ్వాలంటే, ప్రభుత్వం దగ్గర భూమి లేకపోతే, భూసేకరణ చట్టాన్ని తప్పనిసరిగా అమలుపరచవలసిన అవసరముంది. దానికి అమెండ్‌మెంట్ చేసిన మూలాన, భూ సేకరణ చేయడం కొంత సులభతరమవుతుంది. అట్లాగే, మనం ఎవరికైతే, పేదలకు ఇళ్ళు నిర్మాణం చేద్దామనుకున్నామో, దాని నిర్మాణం గురించి కూడా సైట్స్ లేని పరిస్థితి ఉంది.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

ఎప్పుడైతే మనకి భూసేకరణ చట్టాన్ని సవరణ చేసి, మనం land acquire చేసిన తరువాత, ప్రయోజన మొక్కటే కాదు అధ్యక్షా, దీనిమూలాన ఇండస్ట్రీలు పెట్టుకునేందుకు అవకాశముంటుంది, తరువాత బిల్డింగ్స్ కట్టుకునేందుకు అవకాశమొస్తుంది. ఎవరైతే పేద ప్రజలకి, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ప్రధానమంత్రి నిర్దేశించిన విధంగా మనం ఇళ్ళు కట్టుకునేదానికి కూడా అవకాశమొస్తుంది. పేద ప్రజలందరికీ కూడా ఇళ్ళు కట్టుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి మంచి బిల్లును ప్రపోజ్ చేసినప్పుడు కూడా, ఇతర సభ్యులు మాట్లాడేందుకు అవకాశం లేకుండా ప్రతిపక్ష నాయకులు చేయడం కరెక్టు కాదు.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఇది ఒక్కటే కాకుండా, total industrialisation కూడా it is linked with development. బిల్డింగులు కట్టుకోవడం ఒక్కటే కాదు అధ్యక్షా, ఇండస్ట్రీస్ పెట్టినప్పుడు, ఇండస్ట్రియల్ ఉపాధి కూడా దానిద్వారా వస్తుంది. Everything is interlinked for the development of the State. ఇటువంటి మంచి ప్రతిపాదనలు తీసుకువచ్చిన గౌరవ మంత్రివర్యులని నేను అభినందిస్తూ, ఈ బిల్లుని స్వాగతిస్తున్నాను.

**MR.SPEAKER:** Now, the question is :

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment), Bill, 2017 be taken into consideration".

(PAUSE)

**MR.SPEAKER:** The Motion was adopted and the Bill was Considered.

**I shall now put the Clauses to vote, there are no Amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title.**

**CLAUSES 2 TO 8, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

**MR.SPEAKER:** I shall now request the Dy.Chief Minister for passing the Bill.

**SRI K.E. KRISHNAMURTHY, (DY.CHIEF MINSITER, REVENUE, STAMPS AND REGISTRATION):** Sir, I beg to move:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment), Bill, 2017 be passed".

**MR.SPEAKER:** Motion moved. Now, the question is :

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment), Bill, 2017 be passed".

(PAUSE)

**MR.SPEAKER:** The Motion was adopted and the Bill was passed.

**MR.SPEAKER:** Now, I request the Dy.Chief Minister for Revenue, to introduce the Andhra Pradesh Dotted Lands (Updation Re-Settlement Register )Bill ; 2017.

1. **SRI K.E. KRISHNAMURTHY : (DEPUTY CHIEF MINISTER, REVENUE, STAMPS AND REGISTRATION):** Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017"

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That Leave be granted to introduce the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017"

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced."

I request the Dy.Chief Minister for taking into consideration the Andhra Pradesh Dotted Lands (Updation in Resettlement Register) Bill 2017.

**MR.SPEAKER:** Motion moved.

బిల్లులోని ముఖ్యాంశాలు చెప్పండి.

వు.3.20

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం" అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు బిగ్గరగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి:** అధ్యక్షా, ఈ బిల్లులో ప్రస్తావించిన భూములు అనగా చుక్కల భూములు (డాటెడ్ ల్యాండ్స్) రాష్ట్రంలోని మొత్తం 9 జిల్లాలలో ఉన్నాయి. 1803లో బ్రిటీష్‌వారి కాలంలో తొలిసారిగా సర్వే జరిగినపుడు ఈ 9 జిల్లాలలో కొన్ని భూముల విషయంలో యాజమాని పేరు గానీ, పట్టాదారు పేరుగానీ తెలియనపుడు ఆ భూములను రీసెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో చుక్కలు పెట్టి నమోదు చేశారు. అటువంటి భూముల విస్తీర్ణం 24,17,720.45 ఎకరాలు ఉంది. ఆ భూములను ప్రభుత్వ భూములుగా పరిగణించడానికి వీలులేదు. ఆనాటినుంచి నేటివరకు ఈ భూములు త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు ఉన్నాయి. దీనికి పరిష్కారంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి చొరవ వలన మోక్షం కలుగబోతుంది. మొత్తం 24,17,707.64 ఎకరాల చుక్కల భూమి పరిస్థితి ఇలా ఉంది.

(నిరంతర అంతరాయం)

16,73,780.68 ఎకరాల భూమిని పేదవారికి, ఇతరవ్యక్తులకు అసైన్ చేయడం జరిగింది. 1,80,327 మంది హక్కుభుక్తాలలో 3,41,679.38 ఎకరాల భూమిపై ఆధారపత్రాలు కలిగి ఉన్నారు. 8558.11 ఎకరాల భూమి వివిధ సంస్థలకు, వ్యక్తులకు ఎలియనేట్ చేయడం జరిగింది. 97,819.11 ఎకరాల భూమి వివిధ వ్యక్తుల ఆక్రమణలో ఉంది. ఎటువంటి ఆక్రమణ లేకుండా ఉన్న భూమి 2,16,779.07 ఎకరాలు ఉంది. ఈ ప్రతిపాదించిన చట్టంలో అసైన్డ్, ఎలియనేట్ చేసిన భూములను బదలాయించిన భూములుగా పరిగణించబడతాయి. ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటికి 12 సంవత్సరాలకు ముందు ఆధార్ చూపించిన వ్యక్తుల పేర్లు మాత్రమే ఆర్ఎస్ఆర్‌లో నమోదు చేయబడతాయి. జిల్లాలో ఈ విషయం పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ లేదా సబ్-కలెక్టర్ లేదా ఆర్డీవో మెంబరుగా ఉంటారు. ఆయా మండల తహశీల్దారు సభ్య కార్యదర్శిగా ఉంటారు. ఎంతో కాలంనుంచి జటిలంగా ఉన్న ఈ సమస్య ఈ చట్టంద్వారా పరిష్కారం వస్తుంది. ఎంతో మంది పేదవారికి ఉపయోగపడే ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(నిరంతర అంతరాయం)

**MR.SPEAKER:** The question is:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered."

**I shall now put the Clauses to vote. There are no Amendments to Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.**

**CLAUSES 2 TO 13, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

I shall now request the Dy.Chief Minister to move the Motion for passing the Bill.

**SRI K.E. KRISHNAMURTHY: (DEPUTY CHIEF MINISTER, REVENUE, STAMPS AND REGISTRATION):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017 be passed."

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register) Bill, 2017 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed."

**L.A.BILL NO. 15 OF 2017**

**MR.SPEAKER:** I shall now request the Minister for Information and Public Relations to introduce the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017.

**SRI PALLE RAGHUNATH REDDY (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS)** Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Core Digital Authority (Effective Delivery of E-Services) Bill, 2017."

**MR.SPEAKER:** Motion moved. The question is:

"That Leave be granted to introduce the Andhra Pradesh Core Digital Authority (Effective Delivery of E-Services) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

**MR.SPEAKER:** Now, I request the Minister for Information and Public Relations to move the motion for taking into consideration the Andhra Pradesh Core Digital Authority (Effective of E-Services) Bill 2017.

**SRI PALLE RAGHUNATH REDDY (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS)** Sir, I beg to move:

"That the Andhra Pradesh Core Digital Authority (Effective of E-Services) Bill 2017 be taken into consideration".

**MR.SPEAKER:** Motion moved. బిల్లులోని ముఖ్యాంశాలు చెప్పండి.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులకు మరియు పారిశ్రామికవేత్తలకు డిజిటల్ సర్వీసులను సమర్థవంతంగా, పారదర్శకంగా అందచేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కోర్ డిజిటల్ డేటా అథారిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఆంధ్రప్రదేశ్ కోర్ డిజిటల్ డేటా అథారిటీకి ఒక చైర్మన్‌తోబాటు ముగ్గురు సభ్యులంటారు. అదే విధంగా సీఈవో సభ్య కార్యదర్శిగా ఉంటారు. టెక్నాలజీలో గానీ, గవర్నెన్స్‌లోగానీ, న్యాయంలోగానీ, అభివృద్ధిలో గానీ, ఎకనామిక్స్‌లో గానీ, ఫైనాన్స్‌లో గానీ, మేనేజ్‌మెంట్‌లోగానీ పబ్లిక్ అఫైర్స్‌లోగానీ నిష్ణాతులైనవారిని మాత్రమే సభ్యులుగా తీసుకోవడం జరుగుతుంది. ఈ బోర్డు ఏర్పాటు ముఖ్య ఉద్దేశమేమంటే కోర్ డిజిటల్ డేటాను సేకరించడం, భద్రపరచడం, ట్రాన్స్‌మిట్ చేయడం, తత్ఫలితంగా పౌరులకు అందజేసి ఈ-గవర్నెన్స్‌ను తీసుకురావడం జరుగుతుంది. ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, పారిశ్రామికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే టెక్నాలజీ చాలా ముఖ్యం. కాబట్టి సోషల్‌గా

గానీ, మొబైల్‌గానీ, అనలిటికల్ గానీ, IOT గానీ, రోబోటిక్స్ గానీ, సైబర్ సెక్యూరిటీ గానీ, Blockchain Technology గానీ, ఫిన్‌టెక్ టెక్నాలజీ గానీ అధునాతనమైనవి వచ్చాయి కాబట్టి వీటిని భద్రపరచి ఇతర సంస్థలకు బదిలీ చేయడానికి గాను ఉద్దేశించిన సంస్థ. అంతే కాకుండా ఈ ప్రభుత్వంలో ఁ-కేబినెట్ ఉంది, ఁ-ఫైల్స్ ఉన్నాయి, ఇతర ఫోన్లకు ఇచ్చే సదుపాయాలన్నీ కూడా సరఫరా చేయడానికి ఇది ముఖ్యమైన సంస్థగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ డిజిటలైజేషన్‌లో మొదటి స్థానంలో ఉంది కాబట్టి డిజిటలైజేషన్‌కోసం ఆంధ్రప్రదేశ్ కోర్ డిజిటల్ డేటా అథారిటీని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటున్నాను.

(నిరంతర అంతరాయం)

(నినాదాల కొనసాగింపు)

**MR.SPEAKER:** Now, the question is :

"That the Andhra Pradesh Core Digital Authority (Effective Delivery of E-Services) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

**MR.SPEAKER:** The Motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

**CLAUSES 2 TO 41, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I shall now request the Minister for Information and Public Relations to move the motion for passing the Bill.

**SRI PALLE RAGHUNATH REDDY:** (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 be passed."

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**L.A.BILL Nos. 8 & 9 of 2017.**

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for introducing the Andhra Pradesh Appropriation Bill, 2017" and the "Andhra Pradesh Appropriation Bill, (No.2) 2017.

**SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING COMMERCIAL TAXES:** Sir I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill 2017 and the Andhra Pradesh Appropriation Bill No.(2) 2017.

**3.30 p.m.**

**MR. SPEAKER:** Motion moved. Now, the question is:

"That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill 2017 and the Andhra Pradesh Appropriation Bill No.(2) 2017.

(Pause)

The Motion was adopted and the Bills were Introduced.

**SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING COMMERCIAL TAXES:** Sir I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill 2017 and the Andhra Pradesh Appropriation Bill No.(2) 2017 be taken into Consideration."

**MR. SPEAKER:** Motion moved. Now the Minister for Finance will explain the sailent features of the Bill.

("తొలగించాలి, తొలగించాలి నారాయణ, గంటాలను మంత్రివర్గం నుంచి తొలగించాలి అని వెల్‌లో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం కొనసాగుతోంది)

(గౌరవ ముఖ్యమంత్రి సభలోకి ప్రవేశించి తమ స్థానంలో కూర్చున్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు అంటే అందరికీ తెలిసిందే. అప్రాప్రియేషన్ బిల్లులో **salient features** అంటే మనందరికీ తెలుసు. ప్రభుత్వం ఎక్స్‌పెండిచర్ ఏదైతే ఉందో, ప్రభుత్వ ఎక్స్‌పెండి చర్‌ను రాజ్యాంగం ప్రకారంగా శాంక్షన్ చేయవలసి ఉంటుంది. అందుచేత శాసనసభలో 2017-18కి గాను మనం దాదాపుగా రూ.1,56,000 కోట్ల పైచిలుకు ఇంతకు ముందు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. దానికి ఫాలోయర్స్‌గా ఇప్పుడు రెండు అప్రాప్రియేషన్ బిల్లులను పెట్టడం జరిగింది. బడ్జెట్ 2017-18కి సంబంధించి, సప్లిమెంటరీ గ్రాంట్స్‌కు సంబంధించి రెండు బిల్లులు పెట్టాం. సప్లిమెంటరీ గ్రాంట్స్ దాదాపు రూ.28,000 కోట్లు 2016-17 సంవత్సరంలో అదనపు బడ్జెట్‌గా ఖర్చు పెట్టడం జరిగింది. దీనినిబట్టే తెలుస్తుంది ఈ రాష్ట్రం ఎంత అభివృద్ధి జరిగిందనే విషయం.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు "పేపర్ లీకేజీలపై విచారణ జరిపించాలి, ప్రశ్నపత్రం లీకులపై విచారణ జరిపించాలి, పేపర్ లీకేజీపై చర్చ జరగాలి, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం - లీకేజీ రాజ్యం, ప్యాకేజీ రాజ్యం" అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఈ విధంగా అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షం ఈ రకంగా గొడవ చేయడం కూడా కరెక్టు కాదు. బడ్జెట్‌లో మన శాసనసభకు గానీ, కౌన్సిల్‌కు గానీ డబ్బులుంటాయి. దీనికి కూడా ఎలాట్‌మెంటు ఇస్తాము. దీంట్లో సభ్యుల జీతాలు, అలవెన్సులుంటాయి. సభ నడుపుకునే ఖర్చులు కూడా ఉంటాయి. ఈ సభను మనం కచ్చితంగా నడుపుకోవలసిన అవసరముంది. దీంట్లో ఒక్క నిమిషం వృధా చేసినా కూడా ప్రజా ధనాన్ని మనం వృధా చేసినట్లు అవుతుంది. అందుకనే నేను ఈ సెషన్ అంతా కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులు కూడా చర్చలో పాల్గొంటే మనం ఏదైతే ప్రజా ధనం ఖర్చు పెడుతున్నామో దానికి విలువ ఉంటుంది. ఈ విధంగా ప్రతీ నిమిషం గొడవ చేసి సభను స్టాల్ చేయడానికి ప్రయత్నాలు చేస్తే ఇబ్బందికరమైన పరిస్థితే కాకుండా ప్రజా సమస్యలపై చర్చించడానికి అవకాశం లేకుండా ఉంటుంది. ఈరోజు కరవుతోపాటు ఇంకా అనేక పబ్లిక్ ఇష్యూస్ ఉన్నాయి. ప్రతిపక్షం కారణంగా అవన్నీ చర్చించలేని పరిస్థితి. ప్రతిపక్షం కూడా దీనికి బాధ్యత వహించవలసిన అవసరముంది. ఎందుకు ఈరోజున మాట్లాడుతున్నానంటే లెజిస్లేచర్‌కు మనం డబ్బులు కేటాయిస్తాం. అదే విధంగా ప్రజా ధనం దాదాపుగా రూ.114,38,55,000 వరకు ఈ సంవత్సరం ఖర్చవుతుందని అంచనా వేశాం. దాంట్లో చూస్తే రోజుకి రూ.31,33,849/- ఖర్చవుతుంది. మనం శాసనసభ సమావేశాలు నడుపుకోవడానికి ఒక గంటకు రూ.6,26,770/- ఖర్చవుతుంది. అంటే అసెంబ్లీ, కౌన్సిల్ కలిపి నిమిషానికి రూ.10,446/-ఖర్చవుతుంది. ఇదెవరి డబ్బో కాదు. ప్రజల డబ్బు. ప్రజలు ట్యాక్సు రూపంలో మనకు కడితే, మనం బడ్జెట్ రూపంలో మనం శాలరీస్ తీసుకుంటున్నాం. అలవెన్సులు తీసుకుంటున్నాం. శాలరీస్, అలవెన్సులు తీసుకుని ఇక్కడ గొడవ చేయడానికి వస్తుంటే ఎవరి డబ్బును మనం వృధా చేస్తున్నామో ప్రతిపక్ష సభ్యులందరూ గుర్తుంచుకోవాలి. నిమిషానికి రెండు సభలకు

కలిపి రూ.10,446/- అవుతుంటే దాంట్లో ¾ వంతు అసెంబ్లీకి ఖర్చవుతుంది. అంటే నిమిషానికి దాదాపుగా రూ.7000/- అసెంబ్లీకి ఖర్చు చేస్తున్నామంటే, ప్రజల డబ్బును ఖర్చు చేసేటప్పుడు ప్రతిపక్షం ఈ రకంగా గొడవ చేస్తున్నారంటే, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసేటు వంటిది ఈ ప్రతిపక్షమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా అసెంబ్లీకి నిమిషానికి రూ.7000/- వృథా చేస్తుండగా, కౌన్సిల్‌కు నిమిషానికి రూ.3000/-ఖర్చవు తుంది. వాళ్లంతా బ్రహ్మాండంగా బిజినెస్‌లు నడుపుకుంటున్నారు. కౌన్సిల్‌లో ఏదైతే ఖర్చు పెడుతున్నామో దానికి తగ్గట్టుగా ప్రజల సమస్యల మీద చర్చించుకుంటున్నాం. మనమెందుకు చేయలేకపోతున్నామో ప్రతిపక్ష నాయకుడు ఆలోచించవలసిన అవసరముంది. ఇందాకటి నుంచి చూస్తున్నాను. వీళ్లందరూ ఇస్తున్న స్లోగన్స్ లీకేజీ మీద కాదు. వీళ్లందరికీ నారాయణ గారి మీద ఏదో కోపం ఉన్నట్టుంది. నారాయణ గారు పకడ్బందీగా ఆ సంస్థలను నడుపు తుంటే బహుశా వీళ్లు సీట్ల గురించో, అడ్మిషన్స్ గురించో ఆయనకు లెటర్స్ ఇచ్చి ఉంటారు. ఆ లెటర్స్‌ని యాక్సెప్ట్ చేయడం లేదని, ఒక తెలుగుదేశం మంత్రిని బదనాం చేయాలనే ఉద్దేశంతో కక్షపూరితంగా వీళ్లు చేస్తున్నారని కచ్చితంగా తెలుస్తోంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు ప్రతిపక్ష నాయకుడికి అవకాశం ఇవ్వాలి, ప్రేమ ఎందుకు, ప్రేమ ఎందుకు, నారాయణగారి మీద చంద్రబాబునాయుడుగారికి ప్రేమ ఎందుకు? రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టి స్తున్న మంత్రులను బర్తరఫ్ చేయాలి అని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, వీళ్ల బిహేవియర్ చూసినట్లైతే నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. వీళ్లు వెల్‌లోకి వచ్చి ఏదైతే హడావుడి చేస్తున్నారో, ప్రొసీడింగ్స్ స్టాల్ చేస్తున్నారో వీళ్లందరి మీదా చర్యలు తీసుకోవాలి. అందుకనే అవసరమైతే రూల్స్ కూడా అమెండ్ చేయాలి. అంతేకాదు, గౌరవ సభ్యులు మీ ముందు ప్లకార్డులు పెడుతున్నారు. ఎవరైతే ప్లకార్డులు పట్టుకుని మీ ముందు, మీకు అడ్డంగా నిలబడుతున్నారో వాళ్లందర్నీ ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయవల సిన అవసరముందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఊరికే చెప్పడం లేదు. ప్రజాస్వామ్యంలో అల్లరి చేసే హక్కు ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో అడిగే హక్కు కూడా ఉంది. అడిగే హక్కు కోల్పోయి, అల్లరి చేసేందుకు మీరు పెత్తనం వహిస్తున్నారంటే, ఈ గౌరవ మెంబర్లను చూడండి. నేను ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేస్తా నంటే ఇంకా ముందుకు వస్తున్నారు. ఏమి సాంప్రదాయమో నాకర్థం కావడం లేదు. అంచేత మీరు తప్పకుండా సివియర్ యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. ఎవరైతే ప్లకార్డులు పెట్టారో వాళ్లందర్నీ ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయవలసిన అవసరముంది. నేను ఇప్పుడే చదివాను. దాదాపుగా రూ.114 కోట్లు లెజిస్లేచర్‌కు ఖర్చు పెడు తున్నాం. దాంట్లో ఈ శాసనసభకు నిమిషానికి రూ.7000/- ఖర్చు పెడుతున్నాం. కాబట్టి మనం ఎంత వృథా చేస్తు న్నామో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. నాకొచ్చిన సమాచారం మేరకు దాదాపుగా మొన్నటికి సభ 9 రోజులు జరిగింది. 9 రోజుల్లో 41 గంటల 8 నిమిషాలు సభ జరిగింది. దాంట్లో వీళ్లు దాదాపు 2 గంటలు వృథా చేశారు. అంటే నిన్న, ఈరోజు కాకుండా ఇప్పటికే రెండు గంటల సమయం వృథా చేశారంటే... వీళ్ల దగ్గర ఎంత వసూలు

చేయాలి? మీరు బహుశా 31 వ తేదీన ఏ పార్టీ ఎంత వృధా చేసిందో మీరు ఫిగర్స్ ఇస్తారు. వృధా చేసిన దాని ప్రకారం మీరు ఇప్పటికే రూల్స్ కమిటీకి రిఫర్ చేసో, లేదా ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేసో వీళ్ల మీద చర్యలు తీసు కోవలసిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి చూస్తే, ఈ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా 2017-18 బడ్జెట్ ఎస్టి మేట్స్‌కు వెళ్లే ముందు మన ఎక్స్‌పెండిచర్ 2016-17 చూసినట్లైతే అనుకున్న దాని కంటే ఎక్కువగా ఖర్చు పెడు తున్నాం. ఈరోజు 28వ తేదీ. మార్చి 31 నాటికి మనకు లెక్కలన్నీ వస్తాయి. ఈరోజుకి 2016-17కి బడ్జెట్ దాదాపు రూ.1,35,000 కోట్ల పైచిలుకు అయితే ఇప్పటికి రూ.1,38,000 కోట్లు అంటే more than 100% ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువలన ప్రభుత్వం ఇంత కష్టపడి ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఇంత ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇన్ని డబ్బులు ఖర్చు పెడుతుంటే, మరొక వైపు ప్రతిపక్షం ఇన్ని డబ్బులు వృధా చేస్తుంటే ఈ ప్రతిపక్షాన్ని ఎందుకు గౌరవించాలో ఒకసారి ఆలోచించవ లసిన అవసరముంది. ఈ సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటువంటి నాయకులను సభకు పంపించి నట్లైతే భవిష్యత్తులో ఈ రాజ్యం రాక్షస రాజ్యం అవుతుంది తప్ప ఇది ప్రజాస్వామ్యం కాదని ప్రజలకు ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. మేము అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టాం. సప్లిమెంటరీ గ్రాంట్స్ నుంచి దాదా పుగా రూ.28,000 కోట్లు పైచిలుకు ఖర్చు పెట్టడం జరిగింది. సభలో ఈ స్టేట్‌మెంటు కూడా పెట్టాము. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఏదైతే డెవలప్‌మెంటు ఓరియంటేషన్ ఉందో అది గానీ, అగ్రికల్చర్ గానీ, రూరల్ డెవలప్‌మెంటు గానీ, పంచాయతీ రాజ్ గానీ, ఇరిగేషన్ గానీ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ ఇవన్నీ ప్రధానమైన శాఖల్లో దాదాపుగా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం జరిగింది. ఉదాహరణకు స్టేట్ లెజిస్లేచర్‌కు రూ.21 కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టాం. మునిసిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటులో చూస్తే రూ.2466 కోట్ల కంటే అదనంగా ఖర్చు పెట్టడం జరి గింది. అదేవిధంగా హౌసింగ్‌కు ఏమీ ఖర్చు పెట్టలేదని అంటున్నారు. రీఅప్రాప్రియేషన్ చేసినప్పుడు దాదాపుగా రూ.193 కోట్లు అదనంగా ఖర్చు పెట్టడం జరిగింది. రూరల్ డెవలప్‌మెంటుకి రూ.4,635 కోట్లు ఖర్చు పెట్టాం. Major and medium Irrigation plus Minor Irrigation కలిపి రూ.4905 కోట్ల పైచిలుకు అదనంగా ఖర్చు పెట్టడం జరిగింది. అందుకనే సప్లిమెంటరీ గ్రాంట్స్ కొరకు అనుమతి అడిగాం. Energy, Infrastructrue and Investment Department చూస్తే రూ.8475 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

***3.40 pm***

(అంతరాయం కొనసాగింది)

అదేవిధంగా వెల్ఫేర్‌ని ప్రత్యేకంగా చూస్తే, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఉమెన్, ఛైల్డ్ అండ్ డిజేబుల్డ్ వెల్ఫేర్ ఈ శాఖలన్నింటికీ కలిపి రూ.2,021 కోట్లను అదనంగా ఖర్చు పెట్టి ఒక వైపు వెల్ఫేర్‌ని, మరోవైపు డెవలప్‌మెంటును అనుకున్న దానికంటే ఎక్కువ, బడ్జెట్‌లో పెట్టిన అమౌంటు కంటే ఎక్కువ ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీంట్లో ఖర్చు పెట్టింది ఒక వైపు చూస్తే,

రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ని తగ్గించుకోగలిగాము. 2015-16 సంవత్సరం కంటే 2016-17 సంవత్సరంలో రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ను తగ్గించగలిగాము. అది Fiscal Parameters లో మేము చేసిన ఒక ప్రధానమైన నిర్ణయం, ఒక ప్రధానమైన డిసిప్లీన్ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా దాదాపు పద్నాలుగు నుంచి పదిహేను వందల కోట్లను 2016-17 సంవత్సరంలో ఖర్చు పెడితే, ఈ సంవత్సరం దాదాపు రూ.31 వేల కోట్లను క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా ఖర్చు పెట్టడం జరిగింది. ఇది చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఆ విధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను ఎక్కువ ఖర్చు పెడుతున్నామంటే దాని వల్ల మనకు ఎసెట్స్ క్రియేషన్ వచ్చింది. ఈనాడు పట్టిసీమ గానీ, పురుషోత్తమపట్నంగానీ, లేక వివిధ రకాలైన ఇరిగేషన్ స్కీమ్స్‌గానీ, రోడ్లు, వీటన్నిటి మీద ఖర్చు పెట్టడం జరిగింది. మనకున్న Fiscal Parameters ని చూస్తే, మన ముందున్న ప్రధానమైన బాధ్యత ఈనాడు Fiscal Discipline తీసుకురావాలి, అదేవిధంగా రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ని, రెవెన్యూ డెఫిసిట్‌ను తగ్గించుకోవాలి. Fiscal Deficit ని తగ్గించుకోవాలి. బారోయింగ్స్‌ని కూడా తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి విషయాలన్నీ ఉన్నాయి కాబట్టి దాని మీద ఈ సంవత్సరం దృష్టి పెట్టడం జరిగింది. అందుకనే దాదాపు లక్షా యాభై ఆరు వేల కోట్ల పైన బడ్జెట్‌ను పెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం ఒక చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేయాలి, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి, పేదవాళ్లు ఎవరైతే ఉన్నారో వారి పేదరికం పోవాలి, పేదవాళ్లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో, వాళ్లకు కావాల్సిన entrepreneurship చేయాలి, ఆ విధంగా ఇంక్లూజివ్ గ్రోత్‌లోకి తీసుకురావాలి, వాళ్ల యొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను చేస్తుంటే, వెల్ఫేర్ కార్యక్రమాలను చేస్తుంటే, దానికి అడ్డు తగులుతారు, డెవలప్‌మెంటు కార్యక్రమాలను చేస్తే దానికి అడ్డు తగులుతారు, అసెంబ్లీ నడుస్తుంటే అసెంబ్లీకి అడ్డు తగులుతారు. ఈ ప్రతిపక్షం ఉన్నా లేనట్టే. ఈ విధంగా హౌసును కండక్ట్ చేసుకునే దౌర్భాగ్యపు పరిస్థితి ఎప్పుడూ రాలేదు, ఈసారి వచ్చింది. అందుచేత ఈ బిల్స్‌ని, అదే విధంగా చెప్పాలంటే చాలా ఉన్నాయి. కానీ ముఖ్యంగా ఎవరైతే ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ తమరికి అడ్డుగా నిలబడుతున్నారో వాళ్లందరూ టీవీలో కనిపిస్తారు. ఆ విధంగా టీవీలో చూసిన పేర్లను తప్పకుండా ప్రివిలేజెస్ కమిటీకి రెఫర్ చేయాల్సిందిగా స్పీకర్ గారికి మనవి చేస్తున్నాను. మరో రెండు మూడు విషయాలు ఉన్నాయి. ఎంపిటీసీలు, జెడ్‌పిటీసీలకు ఇవ్వాల్సిన గ్రాంటును 14th కమీషన్‌లో కట్ చేశారు. ఆ గ్రాంటును మంజూరు చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి గారు లేఖ రాశారు. ఆ గ్రాంటు వచ్చినట్లయితే కొంత వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా రెవెన్యూ డెఫిసిట్, మిగతా బ్యాలెన్స్ కూడా ఇచ్చినట్లయితే మాకు వెసులుబాటు ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. దాని వల్ల కొంత లాభం జరుగుతుంది. అదే విధంగా ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్ట్‌ను కూడా రిలాక్సేషన్ చేసి పర్మిషన్ ఇవ్వమని అడిగాము. దానిని కూడా ఇచ్చినట్లయితే కొంత వెసులుబాటు జరుగుతుంది. వీటి మీద ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారితో మాట్లాడి వెసులుబాటు కలిగే విధంగా మేము ప్రయత్నం చేస్తున్నాం. అందుచేత ఒకవైపు కేంద్రప్రభుత్వం నుండి రెవెన్యూస్ రాబట్టుకొని, మరో వైపు ప్రజల మీద ట్యాక్స్ వేయకుండా, ప్రజల దగ్గర నుండి కలెక్షన్స్ బాగా చేయడానికి, ఎఫెక్టివ్‌గా కలెక్షన్ చేసి రెవెన్యూస్ సంపాదించడం,

అదేవిధంగా జూలై ఫస్ట్ నుంచి జిఎస్‌టి వస్తుంది. ఆ జిఎస్‌టి వచ్చినప్పుడు దాని వల్ల కొన్ని లాభాలు ఉన్నాయనే ఉద్దేశంతో, బహుశా ఈ సెషన్‌లో జరగకపోయినప్పటికీ, ఒక స్పెషల్ సెషన్‌ని పెట్టి ఆ జిఎస్‌టి బిల్లును పాస్ చేసుకునే అవకాశం వస్తుందని గౌరవ సభ్యులందరికీ తమరి ద్వారా మనవి చేస్తూ, ఈ బిల్లును పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి 'నారాయణ విద్యా సంస్థల పై.. సీబీఐ ఎంక్వైరీ వేయాలి' అంటూ నినాదాలను చేయసాగారు)

**శ్రీ కూన రవికుమార్:** అధ్యక్షా ఈరోజు ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలను తెలుపుతున్నాను. ముందుగా ఒక్క విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. ఈరోజు అసెంబ్లీలో జరుగుతున్నవన్నీ చూస్తుంటే, సభలో మాట్లాడేటప్పుడు కూడా, ఈరోజు అక్కడ ఉండే పెద్దల లాగే నాకు పీహెచ్‌డీలు లేవు. అలాగే ఎటువంటి నేర చరిత్రలు గానీ, కేసులు గానీ, నా మీద ఏమీ లేవు. అలాగే క్రిమినల్ కేసులు గానీ, ఎర్ర చందనం కేసులు గానీ, ఓక్స్ వేగన్ కేసులు గానీ, ఏ కేసులు కూడా నా మీద లేవు. ఒక సామాన్యమైన కుటుంబం నుంచి వచ్చాను. తెలుగుదేశం పార్టీని ఆరోజు అన్న ఎన్‌టిఆర్ రామారావు గారు స్థాపించిన తర్వాత ఈరోజు చంద్రబాబునాయుడిగారి సారథ్యంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం, వెనుకబడిన తరగతులకు ఇదొక ఏకైక వేదిక తెలుగుదేశం పార్టీ. ఈరోజు ఇక్కడికి వచ్చి నేను మాట్లాడగలుగుతున్నానంటే, తెలుగుదేశంపార్టీ బీసీలకు ఇచ్చే గౌరవం, ఈరోజు దానికి ప్రత్యక్ష ఉదాహరణ నేను. ఈరోజు మనం కొత్త రాష్ట్రంగా అవతరించిన తర్వాత, 2017-18 ఈ ఆర్థిక సంవత్సరానికి, మన ఆర్థిక శాఖామాత్యుల వారు రూ.1,56,999 కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టారంటే, మన రాష్ట్రంలో ఉన్న ఒక సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇది నిరూపిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కొత్త రాష్ట్రం మూడు సంవత్సరాల పసిబిడ్డ. ఇటువంటి రాష్ట్రంలో మనకు ఉన్న లోటు బడ్జెట్‌లో ఆనాడు ఉన్న పరిస్థితుల్లో అలాగే లోటు బడ్జెట్ ఉండి, రాజధానిని కూడా ఎక్కడ నిర్మించాలో, ఎక్కడ నిర్మిస్తారో కూడా తెలియని పరిస్థితుల్లో...

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వెల్‌లో నుండి బయలుదేరి సభ నుండి నిష్క్రమించారు)

ప్రతిపక్ష నాయకుడి గారికి హైదరాబాదు వెళ్లడానికి 4.30 నిమిషాలకు ఫ్లైట్ ఉంది. అందుకనే ఆయన సభ నుండి నిష్క్రమిస్తున్నట్లుంది. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావాలంటే హైదరాబాదు నుండి ఉదయం 8.40 కి ఫ్లైట్ ఎక్కుతారు ఇక్కడికి 10.40కి వస్తారు. అలానే వెళ్లిపోవాలంటే 5.40 కి ఫ్లైట్ ఉంది. కాబట్టి ఆయన ముందుగానే వెళ్లిపోయారు. ఇప్పుడు ప్రశాతంగా ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి కొన్ని వాస్తవాలను తెలియజేయాలనుకుంటున్నాను. నిజంగా ఇది ఒక చక్కనైన అవకాశం. ఈరోజు మన రాష్ట్రంలో రూ.1,56,999 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశ పెడితే, ఇది మధ్యప్రదేశ్ లాంటి అతి పెద్ద రాష్ట్రానికి సరిసమానంగా ఉంది. అంటే మన రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు అయినా మనం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ, పురోగతిని సాధిస్తూ, ఈరోజు

సొంత రాజధానిని మనకు మనమే ఏర్పాటుచేసుకునే ఈ పరిస్థితుల్లో, ఈరోజు అతి పెద్ద రాష్ట్రాలతో సరిసమానంగా ముందుకు వెళ్లగలుగుతున్నామంటే ఇది చంద్రబాబునాయుడుగారి నాయకత్వ పటిమ, సమర్థవంతమైన పరిపాలన, అవినీతి లేని పరిపాలనకు ఇదొక నిదర్శనం. ఈరోజు దేశంలోనే డబుల్ డిజిట్ గ్రోత్, ఆ మాట ఎత్తితేనే ప్రతిపక్షం వారు ఎందుకో అడ్డుకుంటారు. నాకు అర్థం కాదు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా, 2015-16లో మీరు డబుల్ డిజిట్ గ్రోత్‌కి వచ్చారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుంటే, వీళ్లందరూ ఎందుకో గగ్గోలు పెడుతుంటారు. ఈరోజు డబుల్ డిజిట్ గ్రోత్ వచ్చిందని చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమో లేక ఇక్కడ ఉన్న ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంటు ఒక్కటే కాదు. సెంట్రల్లో ఉన్న బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ డిపార్ట్‌మెంటు, ప్లానింగ్ డిపార్ట్‌మెంటు వాళ్లు, నీతి అయోగ్, వాళ్లందరూ అన్నీ విశ్లేషించి, అన్ని రాష్ట్రాలు అన్ని ప్రాంతాల తాలుకు లెక్కలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత జిఎస్‌డిపిలో ఏ రాష్ట్రం ఎంత శాతంలో ఉందనేది వాళ్లు నిర్ధారణ చేస్తారు.

**3.50 p.m.,**

ఈరోజు దేశంలోని మన రాష్ట్రం **2015-16** సంవత్సరానికి **10.19% G.D.P. Growth rate** ఉంటే, ఇప్పుడు మనం **11.76%** గ్రోత్ రేటుకు యావరేజ్‌గా ఉన్నాం. ఇంకా ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు దశకు చేరికతో పూర్తి స్థాయిలో ఏ మేరకు మనం **double digit growth rate** లో కరెక్టుగా ఉన్నామనే విషయం తెలుస్తుంది. కేంద్రప్రభుత్వం కూడా ఈరోజున **7% average growth rate** సాధించింది. ఒక సభ్యుడు మొన్న ఇక్కడ సభలో మాట్లాడారు. మీకు డబుల్ డిజిట్ గ్రోత్ ఎలా వస్తుంది? మీరు ఎలా సాధిస్తారు? ఇదేమీ జగన్మోహన్‌రెడ్డిగారు ఆనాడు సూట్‌కేసుల కంపెనీలను పెట్టి, బ్యాలెన్స్ షీట్లను మార్చి, పది రూపాయలున్న షేర్‌ను రూ. 360/- ల నుంచి రూ. 1,440/- లకు మార్చిన ప్రతిపక్షనాయకుడు మాకు బడ్జెట్‌పై బాగా శిక్షణ ఇచ్చాడు. ఆయన ఇచ్చినటువంటి శిక్షణను నేను తీసుకుని ఇక్కడ సభలో మాట్లాడుతున్నానని చెప్పి గౌరవ సభ్యుడు ఆ రోజున శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడారు. ఈరోజున వాళ్లందరికి అటువంటి కాకుల లెక్కల్లో అనుమానం రావడం సహజమే కావచ్చు. ఎందుకంటే, బ్యాలెన్స్ షీట్లను మార్చడం, వాటిని తారుమారు చేయడం, అదే విధంగా సూట్‌కేసుల కంపెనీలో పెట్టుబడులు పెట్టడం వంటి పనులు ఇక్కడ ఉన్న ఏ సభ్యుడికి కూడా ఆ అలవాట్లు లేవు, ఆ ఆలోచనలు రావు, అటువంటివి చేయాలనే నైపుణ్యం కూడా ఇక్కడ సభలో ఉన్న ఏ సభ్యుడికి కూడా లేవు.

అధ్యక్షా, అలాగే ఈరోజున తెలుగు దేశం పార్టీకి ఉన్న ప్రధానమైన సిద్ధాంతం ఒకటే. ఆనాడు అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారు ఒకటే చెప్పారు. మీ ఫిలాసఫి ఏమిటని నేషనల్ ప్రెస్ అడిగితే, నా ఫిలాసఫి మరియు సిద్ధాంతం ఒకటే, "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అని చెప్పారు. ఈరోజున అందులో భాగంగానే శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో కూడా ఆనాడు 1991వ సంవత్సరంలో ఈ భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1995 వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఈ రాష్ట్రంలో ఆర్థిక సంస్కరణలను

ప్రవేశపెట్టి, ఆర్థిక సంస్కరణల ద్వారా వచ్చేటటువంటి ఆదాయాన్ని, ఫలితాలను ఆరోజు 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అప్పజెప్పితే, ఆ ఆదాయాన్ని ఎవరు దోచుకున్నారో, ఏ రకంగా దోచుకున్నారో, ఈ రాష్ట్రంలో ఏ రకంగా దోపిడి జరిగిందో ఈ రాష్ట్ర ప్రజానీకానికంతా తెలుసు. ఈరోజున కూడా చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వ విధానం ఒకటే. ఆర్థిక సంస్కరణల ద్వారా వచ్చేటటువంటి ఆదాయాలు ఈ సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు చేరాలి. అప్పుడే నిజమైనటువంటి ఆర్థిక సంస్కరణలు చేసినటువంటి ఫలితం దక్కుతుందే తప్ప, ఆర్థిక సంస్కరణల ద్వారా వచ్చే ఫలితాలను ఏ కొద్దిమందికో, ఏ వర్గాల వారికో, ఏ ఉన్నత వర్గాల వారికో, ఏ దోపిడికో అవి చెందడం కాదు అనేటటువంటిది వారు మనస్సాక్షిగా చేస్తున్నటువంటి కార్యక్రమం. అటువంటి సందర్భంలోనే ఈరోజున బడ్జెట్‌లో పేదవాళ్లను ఆదుకోవాలనేటటువంటిది, ఈరోజున పట్టెడన్నం ప్రతి ఒక్కరూ కడుపునిండా తినాలనేటటువంటి ఆలోచనతో ప్రతి ఒక్క మనిషికి ఈ రాష్ట్రంలో నెలకు ఐదు కేజీల బియ్యం ఇస్తూ, ఎక్కడ ఎటువంటి అవినీతి కూడా లేకుండా సరకులను సక్రమంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నిరుపేదకు తిండి గింజలు అందే విధంగా పంపిణీని కొనసాగిస్తూ, ఈరోజున బడ్జెట్‌లోనే అందు నిమిత్తం రూ. 2,800.00 కోట్లు కేటాయింపులను ఈ ప్రభుత్వం చేయడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క పేదవాడు మూడు పూటలైనా తిండి తినాలి, ఆర్థికంగా ఒక భరోసాతో, ఒక నమ్మకంతో, విశ్వాసంతో ఉండాలి. ప్రతి ఒక్క వృద్ధుడు, వితంతువు, వికలాంగుడు కూడా ఆర్థిక భరోసాతో ఉండాలని చెప్పి అన్ని రకాల పెన్షన్ల కోసం ఈ సంవత్సరం రూ. 4,376.00 కోట్లు బడ్జెట్‌లో ఈ ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అలాగే, రైతులకిచ్చే విద్యుత్ సబ్సిడి విషయంలో గానీ, అలాగే ఇండస్ట్రీస్‌కు ఇచ్చే ఇన్సెంటీవ్స్ విషయంలో గానీ ఎక్కడ కూడా రాజీ పడకుండా ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. విద్యుత్ సబ్సిడీకి రూ. 3,300.00 కోట్లు, రైతు రుణ మాఫీకి రూ. 3,600.00 కోట్లు, డ్వాక్రా గ్రూప్‌కు సంబంధించిన రుణ మాఫీకి రూ. 1,600.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. ఈరోజున జరిగిన కేటాయింపులన్నీ కూడా సమాజంలో ఉన్నటువంటి ఎవరైతే రైతులున్నారో, ఎవరైతే మహిళలున్నారో, ఎవరైతే బీద, పేద వర్గాలున్నారో, ఆ వర్గాల సంక్షేమం కోసం ఈరోజు అధిక ప్రాధాన్యతను కల్పించినటువంటి బడ్జెట్‌పై కూడా ప్రధాన ప్రతిపక్షం మాట్లాడుతున్నారంటే ఒకసారి ఈ రాష్ట్ర ప్రజానీకం వాస్తవాలను ఈ సభ ద్వారా గ్రహిస్తారు, గ్రహించాలని చెప్పి ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బడ్జెట్ పైన మొన్న ఒక సభ్యుడు సభలో మాట్లాడేటప్పుడు ఒక మాట అన్నాడు. వృద్ధిరేటు ఉంటే ఆదాయం పెరగాలి కదా అని ఒకసభ్యుడు అన్నాడు,.ఆదాయం పెరిగింది. **2015-16** సంవత్సరంలో రెవెన్యూ రిసీట్స్ విషయంలో రూ. 88 లక్షల 64 వేల 785 కోట్లుంటే, 201617 సంవత్సరంలో రూ. 107 లక్షల 70 వేల 888 కోట్లకు ఆదాయం పెరిగింది. అంటే, రూ. 20 వేల కోట్ల ఆదాయం ఇవాళ పెరిగింది. వాస్తవాలు అలా ఉంటే, ఆ వాస్తవాలను ప్రక్కనబెట్టి తప్పుడు అంకెలను ఈ సభ ద్వారా ప్రజానీకానికి అందించే ప్రయత్నాన్ని ప్రతిపక్ష సభ్యులు చేశారు. రెవెన్యూ పెరగలేదు, మీకు రెవెన్యూ పెరగనప్పుడు డబుల్ డిజిట్ గ్రోత్ రేటు ఎలా వచ్చిందనే రీతిలో వాళ్లు మాట్లాడారు. కానీ, ఆరోజున ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ప్రైమరీ సెక్టార్‌లో మనం 14% గ్రోత్‌ను సాధించాం. ఉమ్మడి రాష్ట్రం నుంచి మన రాష్ట్రం విడిపోయినప్పుడు ఇండస్ట్రీస్ అన్నీ మనకు చాలా తక్కువగా వచ్చాయి. అయినప్పటికీ కూడా ఇండస్ట్రీస్‌లో మనం 7% గ్రోత్ రేటును సాధించాం. అలాగే, సర్వీస్ సెక్టార్ తక్కువగా ఉంది. ఇప్పుడు ఈరోజున క్రొత్తగా ఏర్పడినటువంటి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేపటి రోజున ఇండస్ట్రియల్ పరంగా కూడా G.D.P. గ్రోత్ రేటును పెంచాలనే ఉద్దేశంతో, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, వాళ్లకందరికీ కూడా ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచనతో మన రాష్ట్రంలో ప్రభుత్వం రెండు పర్యాయాలు ఇండస్ట్రియల్ సమ్మిట్‌లను నిర్వహించడం జరిగింది. తద్వారా రూ. 15 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం కోసం రమారమి వెయ్యి కంపెనీలతో ఎం.ఓ.యు.లు కూడా చేసుకోవడం జరిగింది. తద్వారా మొదటి విడత క్రింద చూస్తే, మొట్టమొదటిగా 328 కంపెనీలతో ఎం.ఓ.యు.లు చేస్తే సుమారు రూ. 2 లక్షల 62 వేల కోట్ల విలువ చేసేటటువంటి పరిశ్రమలన్నీ కూడా ఈరోజున మన రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టి చివరకు ఉత్పత్తులను కూడా ప్రారంభించే దశకు వచ్చాయి. తద్వారా ఈ రాష్ట్రంలో సుమారు 2 లక్షల 60 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. అలాగే రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ సెక్టార్ ద్వారా కూడా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ప్రముఖమైన పాత్ర వహించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఇండస్ట్రియల్ సెక్టార్ డెవలప్ అయిన తరువాత టూరిజమ్ ప్రమోషన్ ద్వారా గానీ, సర్వీస్ సెక్టార్‌ను అభివృద్ధి చేయడం ద్వారా గానీ, సర్వీస్ సెక్టార్‌లో మనకు multiple taxes విధానంలో ఆదాయం వస్తుంది. తద్వారా G.D.P. contribution పెరుగుతుంది. అయినా సరే, ఈరోజు దేశంలోనే అగ్రికల్చర్‌లో నాలుగు శాతం గ్రోత్ రేటుంటే, మన రాష్ట్రంలోని ప్రభుత్వం ఈరోజున అగ్రికల్చర్ నందు 14% గ్రోత్ రేటును సాధించి ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగం, దాని allied sectors లో దేశంలోనే ఒక ఆదర్శంగా మన రాష్ట్రం ఉంది. ఈరోజున పౌల్ట్రీ సెక్షన్ నందు గానీ, ఆక్వా రంగం తదితరవాటిలో వృద్ధి రేటు శాతాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం పెంచుకోవడం జరిగింది. కానీ, contribution ద్వారా ఈరోజున G.D.P. double digit growth rate లో మన రాష్ట్రం ఉంటే, దాన్ని కూడా వీళ్లు digest చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు.

అధ్యక్షా, ఈరోజున మనం బడ్జెట్‌లో ప్రభుత్వం అన్ని శాఖలకు కేటాయించిన బడ్జెట్‌ను కూలంకషంగా పరిశీలిస్తే ఒక సమర్థమైనటువంటి నిర్వహణకు అద్దం పడుతోంది. కొత్త రాష్ట్రం. మనకు ఆనాడు లోటు బడ్జెట్ ఉంది. అనేక అప్పులతో మనం ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయాం. మనకు రూ. 1 లక్ష 48 వేల కోట్ల అప్పులున్నాయి. అనేక ఇబ్బందుల్లో మన రాష్ట్రం ఉన్నప్పటికి కూడా బడ్జెట్ లోటు విషయంలో ఈరోజున చూస్తే 3.06 శాతంగానూ, అలాగే రెవెన్యూ లోటు విషయాన్ని చూసుకుంటే 0.73 శాతాన్ని మన రాష్ట్రం సాధించడమనేది ఈ సంవత్సరంలో గొప్ప విషయం. అదే విధంగా రాబోయే సంవత్సరంలో కూడా ఎస్టిమేట్స్‌లో మనం చూసుకుంటే 2017-18 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ లోటును 3 శాతం గానూ, రెవెన్యూ లోటును point 05 శాతానికి పరిమితం చేస్తామని ప్రభుత్వం చెప్పడం ఎంతో హర్షించదగ్గ విషయం.

**4.00 pm**

ఎందుకంటే రెవెన్యూ లోటు మనకు ఉన్న పరిమితులను మించి మన రాష్ట్రంలో ఏనాడు పోలేదు, ఇది ఒక సమర్థవంతమైన నిర్వహణకు ఇది అర్థం పడుతుంది. రాష్ట్ర అప్పుల పైన సభ్యులు రాజేంద్రనాథ్ రెడ్డి గారు సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. రాష్ట్రం విడిపోయి, మన రాష్ట్రం ఏర్పడే నాటికి మన అప్పుల మొత్తం 2014-15 రూ.1,48,743 కోట్లు, అలాగే 2015-16 నాటికి రూ.1,73,853 కోట్లు. 2016-17 నాటికి రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ.1,92,983 కోట్లు. 2017-18 బడ్జెట్ అంచనాలు రూ.2,16,025కోట్లు. అంటే ఇది బడ్జెట్ ఎస్టిమేట్, ఇంతవరకు అప్పులు రావచ్చు అనేది అంచనాలే. కానీ గౌరవ సభ్యులు మాట్లాడే సందర్భంలో మీరు ఇప్పటికే అప్పు చేశారు, ఆరోజు వాళ్లు మాట్లాడింది 2014-15 నాటికి రూ.97వేల కోట్లు అప్పులు ఉన్నాయి, ఇది నూటికి నూరు శాతం అవాస్తవం. ఎందుకంటే ఈ రోజు మనం వాస్తవాలను పరిశీలిస్తే, రూ.97వేల కోట్లు ఉన్నాయని ఆయన సభ ద్వారా తెలియజేశారు. రూ.1,48,000కోట్ల రూపాయలు ఉంటే, రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా దీనిని జీఎస్‌డీపిలో చూస్తే, ఇప్పుడు మనం 28శాతం ఉన్నాం. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2003-04వ సంవత్సరంలో అంటే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం నుండి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి ఉమ్మడి రాష్ట్రంలో అప్పులు రూ.55,770కోట్లు, 2010 నాటికి అంటే రాజశేఖర రెడ్డిగారు అయిదున్నర సంవత్సరాల పరిపాలనా కాలం నాటికి రూ.1,09,342కోట్లు పెరిగింది. అంటే ఆయన అయిదున్నర సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో వంద శాతం అప్పులు పెరిగాయి.

2004 నుండి 2010 వరకు మనం చూసుకుంటే 2005-06 గాని, 2006-07 గాని ప్రపంచం మొత్తం ఒక భూమ్ వచ్చింది. ఆనాడు రాష్ట్రంలో కూడా ఆదాయాలు విపరీతంగా వచ్చాయి. అన్ని వనరులు ద్వారా రాష్ట్రానికి ఆదాయం చంద్రబాబునాయుడుగారు అంతకు ముందు 1995 నుండి 2004 వరకు చేపట్టినటువంటి ఆర్థిక సంస్కరణలు ద్వారా వచ్చినటువంటి ఆ రాష్ట్ర ఆదాయ వనరులను ఆనాటి వారి దోపిడీ విధానం ద్వారా, జలయజ్ఞం అనే పేరు చెప్పి, జలయజ్ఞం కాకుండా ధనదోపిడీ చేయడం ద్వారా రాష్ట్ర వనరులను, ఆదాయాలను పూర్తిగా వారు కైంకర్యం చేశారు. కాబట్టి ఈరోజు ఇక్కడ మన ప్రతిపక్ష నాయకుడుగారు కూడా... లక్ష కోట్లు అని చెప్పేటువంటి స్థాయికి వెళ్లిందనిచెప్పి ఈ సభ ద్వారా మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను.

మొన్న విద్యుత్ గురించి అవహేళన చేస్తూ మాట్లాడారు. 29రాష్ట్రాల్లో మిగులు విద్యుత్ ఉంటే మీరెందుకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకున్నారు, పెంచుకోవల్సిన అవసరం ఏముంది, వచ్చే పది సంవత్సరాల వరకు విద్యుత్ కొరత ఉండదు కదా అంటూ వారు మాట్లాడుతున్నారు. సెంట్రల్ విద్యుత్ అథారిటీ ప్రకారం ఏప్రిల్ 2016 నుండి జనవరి 2017 వరకు చూసుకుంటే దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత 6,638 మెగా వాట్స్ ఉంది. అదే పీక్ డెఫిసిటీ తీసు

కుంటే 2,608 మెగా వాట్స్ ఉంది. ఈ విషయం వారు నేరుగా వెబ్‌సైట్‌లోనే ఉంచారు. వాస్తవాలు ఇలా ఉంటే వాస్త వాలను వక్రీకరించి సభ ద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపించడం.. ఏపి.జెన్‌కో టెండర్ ప్రాజెక్టులో మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తికి రూ.2కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు.. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పవర్ ప్రాజెక్టుల్లో గాని, వాటాల్లో గాని ఎన్ని తప్పులు పడ్డారో అందరికీ తెలిసిన విషయాలే. ఈరోజు మనం ఒక్కసారి చూసుకుంటే ఇబ్రహీంపట్నం దగ్గర ఉన్నటువంటి వీటిపిఎస్‌లో ప్రాజెక్టు కాస్ట్‌లోనే టౌన్‌షిప్ ఉంది, సివిల్ వర్క్స్ ఉన్నాయి. వాటన్నింటినీ కలిపి చూసుకుంటే రూ.6.75కోట్లు. అలాగే కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేష న్‌లో చూసుకుంటే సీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ Pile Foundation ఇవన్నీ కలుపుకుంటే మెగావాట్‌కు రూ.7.04కోట్లుకు వెళుతుంది. ఈరోజు NTPS North Kharagpur లో రూ.7.26కోట్లు ఉంది. In NTPC, Khargone Rs.7.47 crore per megawatt, in NTPC Darlipalli Rs.7.83 crore per megawatt, in NTPS Nabinagar Rs.7.64 crore per megawatt, వాస్తవాలు ఇలా ఉంటే అసత్యాలు చెప్పి పొంతనలేని లెక్కలు చెప్పే చెడు ప్రచారం మానుకోవాలని తమ ద్వారా ప్రతిపక్షానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే రాజధానిని ఏర్పాటు చేసుకోవాలంటే అడ్డంకులు సృష్టించారు, భూములు సేకరించాలంటే అడ్డంకులు సృష్టించారు. పట్టిసీమ నిర్మిస్తామంటే అది జరగదు అన్నారు, దానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని అడ్డంకులు సృష్టించారు. పశ్చిమగోదావరి జిల్లాకు వెళ్లి మీ నీళ్లను దోచుకుంటున్నారు, మీ డెల్టాను అంతా చంద్రబాబునాయుడుగారు ఎడారిగా మార్చేస్తున్నారు అని చెప్పారు. రాయలసీమకు వెళ్లి డబ్బులన్నీ పట్టిసీమకే ఖర్చుపెడుతున్నారు, పట్టిసీమ అంటూ మోసం చేస్తున్నారు అని చెప్పారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిలించే ప్రయత్నం చేశారు. కులాల్లో విద్వేషాలు రగిలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఏదైనా ఒక ఈవెంట్ చేద్దామంటే.. పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామంటే దానిని చెడగొట్టే ప్రయత్నం చేశారు. జనవరి 26వ తేదీన దేశమంతా రిపబ్లిక్ దినోత్సవంగా ఆ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. ఆనాడు ప్రతిఒక్క భారతీయుడు జాతీయ జెండాకు సెల్యూట్ చేయాలి, గౌరవంగా మన దేశాన్ని కీర్తిస్తూ ఉండాలే తప్ప ఆనాడు ధర్నాల కార్యక్రమాలు అంటూ ఏ ఒక్కరూ చేపట్ట రు. కనీసం ఇటువంటి ఇంకిత జ్ఞానం కూడా లేదు. ఆ రోజు కూడా ప్రశాంతంగా ఉండేటువంటి విశాఖపట్నాన్ని, ఉత్తరాంధ్రాను కేవలం వారి తల్లిని కూడా ఓడించారనే అక్కసుతో విశాఖపట్నంను కూడా రూపుమాపాలనే ఒక కుట్ర పూరితమైన ఆలోచనతోనే జగన్మోహన్‌రెడ్డిగారు జనవరి 26వ తారీఖున విశాఖపట్నం రావడానికి ప్రయత్నం చేయడం, విమానాశ్రయంలో పోలీసులు వారిని నిర్బంధిస్తే, అక్కడ వారితో కూడా "నీవు ఎవరనుకుంటున్నావు నేను కాబోయే ముఖ్యమంత్రిని, ఎవరితో మాట్లాడుతున్నావంటూ" మాట్లాడం.. ఇవన్నీ కూడా ఆయన అహంకార పూరితమైన దారులకు నిదర్శనం.

నిన్న వారొక సంఘటనను ఉద్ఘాటించారు. పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులుతో జరిగిన ఒకసంఘటనపై మా నాయకుడు వారిని పిలిపించి జరిగిన సంఘటన పట్ల భేషరతుగా క్షమాపణలు చెప్పి రావల్సిందిగా తెలియజేసి,

బాధ్యతగల నాయకుడిగా, ఒక తండ్రిగా వారిపట్ల ప్రవర్తించారు. కానీ అక్కడ ఉన్న నాయకుడుకు, వారి నాయకత్వానికి ఇటువంటి లక్షణాలు ఏమైనా ఉన్నాయా ? 12 కేసుల్లో ముద్దాయి. ఆయనే వెళ్లి తిరగబడతాడు, అసత్యాలు మాట్లాడుతాడు. ఒక పార్టీ లీడరుగా వారికే సెల్ఫ్ డిసిప్లిన్ లేకపోతే మిగిలిన సభ్యులకు ఏరకమైన డిసిప్లిన్ నేర్పుతారు. బాధ్యత, అవగాహన లేనటువంటి నాయకుని నాయకత్వం ఏరకంగా ఉంటుందనడానికి ఒక వైఎస్ఆర్‌సిపి నాయకుడే ఒక ఉదాహరణ అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమంలోనూ పరుగెడుతుంటే ఆగిపోయిన ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి, జీవనాడి అయిన పోలవరాన్ని 2018వ సంవత్సరం నాటికి నీరందిస్తామని ఒక పక్కన ముఖ్యమంత్రిగారు రేయింబవళ్లూ కష్టపడి ఈరోజు దానిని ఎట్టి పరిస్థితుల్లో కూడా రైతాంగానికి, జాతికి అంకితం చేస్తామని చెప్పి ఆయన కంకణబద్ధుడై పనిచేస్తూ ఉంటే,

**4.10 PM.**

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.)

దానికి ఏరకంగా అవరోధాలు సృష్టించాలి, ఏజెన్సీ ఏరియాకు వాళ్ల శాసనసభ్యుల్ని, పోటీ చేసిన అభ్యర్థుల్ని పంపించి, మీరు గ్రామాలను ఖాళీ చేయకండీ, మీరు అల్లర్లు చేయండీ, ఆనాడు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదే గిరిజన రైతులకు ఎకరాకు రూ.1.40 లక్షలు పరిహారం ఇస్తే, ఈరోజు చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎకరానికి రూ.10.50లక్షలు ఇచ్చి, ఈరోజు అక్కడి గిరిజన రైతుల్ని ఆదుకొంటూ ఉంటే, మరి గిరిజనులను ఎవరు నిజంగా ఆదుకొంటున్నారో ఒకసారి గిరిజన సోదరులందరూ కూడా ఆలోచన చేయాలి. మరి ఇటువంటి అపనమ్మకాలు చేసేటటువంటి వ్యక్తిని, వాళ్ల చర్యలను ప్రతీ ఒక్కరూ కూడా ఈ రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజానీకం దానిని తీవ్రంగా ఖండించాలని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేసుకొంటూ, మరి ఈరోజు ఎన్నో మహోన్నతమైన ఆశయాలతో, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ రాష్ట్రం అభివృద్ధి పరంగా గాని, సంక్షేమంలో గాని, అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేయడానికి ఒక లక్ష్యంతో పనిచేస్తున్నటువంటి మరియు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్‌ని నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించిన గౌరవ స్పీకర్‌గారికి, సభకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్:** విష్ణు కుమార్ రాజు గారు.

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, చాలా ప్రశాంతంగా ఉంది. (గౌరవ సభ్యులు నవ్వుతూ, ప్రతిపక్షం కూర్చునే సీట్లవైపు చూపిస్తూ) ఇటుపక్క వింగ్ ఎప్పుడూ ఖాళీనే అధ్యక్షా. నాదగ్గర ఎప్పుడూ ఖాళీగా ఉంటుంది.

అధ్యక్షా, ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు పైన మాట్లాడేదానికి తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మనం ఒక్కసారి ఆలోచించవలసిన విషయం ఏంటంటే ఈ రాష్ట్రంలో ఇంత తొందరగా రూ.1,56,99,000 కోట్ల రూపాయల బడ్జెట్ మనం ప్రవేశపెడతామని ఎవరూ కలలో కూడా ఊహించి ఉండరు. ఇది వాస్తవం. ఎందుకంటే

రాష్ట్రం విడిపోయినప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటి? అసలు మన అసెంబ్లీ కూడా ఎక్కడో టెంట్లు వేసి, టెంట్ల కింద నడుపుతామనే భావన కూడా ఉండేది. అప్పుడు నిజంగా కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు టెంట్ కింద కూర్చోబెడితే, ఈ ఎండలో ఎక్కడరా బాబూ అని చెప్పి కంగారు పడ్డాను. ఎందుకంటే అప్పుడున్న పరిస్థితి అటువంటిది. ఏదిఏమైనప్పటికీ చాలా తొందర్లో మనకు ఇంత బ్రహ్మాండమైన అసెంబ్లీ ప్రాంగణం వచ్చింది, లోపల చాలా బాగుంది, బయట కూడా ఇంకా బాగుంటే చాలా బాగుండేది.

అధ్యక్షా, ఈ బడ్జెట్ విషయంలో, మనకు ఎంతసేపూ ప్రతిపక్షం వాళ్లు గ్రోత్ ఎక్కడుందీ అనే మాటలు, విమర్శలు. ఇవి తప్ప, ఇప్పటివరకూ సుమారు 12 రోజుల నుంచీ కూడా మన సభ జరుగుతున్నప్పుడు ఎప్పుడూ ఒక్క అంశం మీద కూడా వాళ్లు ప్రశంసించింది మాత్రం లేదు. ప్రతీదానికీ కూడా విమర్శే తప్ప, వాళ్లకు ఏదైనా మంచి పని చేస్తే... అంటే ఇన్ని రంగాల్లో కూడా, ఏ ఒక్కటి కూడా నచ్చలేదంటే చాలా ఆశ్చర్యకరమైన విషయం. బేసిక్‌గా వాళ్లకి అసలు మైండే బాగోలేదు. They are with a different mindset. ప్రతిపక్షం వారు ఇక్కడికి వచ్చి చాలా గొడవ చేసి, స్లోగాన్స్ అన్నీ పెట్టి, తర్వాత స్లోగాన్స్‌లో కూడా ఈమధ్య సౌండ్ మార్చారు. కొంతమంది చాలా ఆశ్చర్యకరంగా ఉన్నారు. అంటే వాళ్లు జీవనం ఎవరితో గడుపుతున్నారో నాకైతే అర్థం కావట్లేదు. కానీ ఆ సౌండ్స్ మాత్రం చాలా అభ్యంతరకరమైన సౌండ్స్, జంతువుల సౌండ్స్ చేస్తున్నారు. అసెంబ్లీకు వచ్చి ఒక ప్రజా ప్రతినిధులు అట్లాగా వీధి.. అని ఏదో అంటారు గదా అధ్యక్షా, అట్లా సౌండ్స్ చేయడమనేది భావ్యం కాదు. అది మన గౌరవానికే చాలా చిన్న చూపు. అంత దారుణమైన పరిస్థితి చేస్తున్నప్పటికీ కూడా ప్రతిపక్ష నేత మాత్రం చూస్తూ ఆనందిస్తున్నాడు. అది కూడా సభ్యత కాదు. దయచేసి ఇటువంటి పనులు future లో చేయకూడదని చెప్పి నేను ప్రతిపక్ష సభ్యులకు కూడా మీద్వారా తెలియజేసుకొంటున్నాను. ఎందుకంటే వాళ్లు లేరు కాబట్టి. ఇక్కడ ఉంటే ఇప్పుడు మళ్లీ గొడవ మొదలుపెట్టేవాళ్లు.

ఈ బడ్జెట్‌లో కేటాయింపులు కూడా ఒకసారి మనం గుర్తు చేసుకోవలసిన అవసరముంది. రేషన్‌కు రూ.2,800 కోట్లు, పెన్షన్స్‌కు రూ.4,376 కోట్లు, విద్యుత్ సబ్సిడీకి రూ.3,300 కోట్లు, రైతు రుణ మాఫీకి రూ.3,600 కోట్లు కేటాయించడం జరిగింది. అధ్యక్షా, ఇంత మొత్తం కేటాయింపులు చూస్తే, మన రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందనేది మనకు ఒక నిదర్శనం. ఎందుకంటే ఇంత కేటాయింపులు చేయడానికి మనకు ఆర్థికాభివృద్ధి ఉంటేనే గాని, ఇంత కేటాయింపులు చేసేదానికి మనకు మామూలుగా అయితే ధైర్యం సరిపోదు. కానీ మన ఆర్థిక శాఖా మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడుగారికి మాత్రం ధైర్యం ఎక్కువ. ఆవిధంగా ఇంత పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిగాయి. అట్లాగే గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఎక్కడబడితే అక్కడ వరాలు ఇస్తున్నారు. చాలా ఆనందదాయకం. In Visakhapatnam, 34,000 people who do not have a proper right on the title deeds have occupied the Government lands. కొండవాలు ప్రాంతంలో కూడా ప్రభుత్వ భూములు ఆక్యుపై చేసుకొని ఉన్న వాళ్లకి గౌరవ ముఖ్యమంత్రిగారు 100 గజాల లోపు ఉన్న వారందరికీ కూడా ఫ్రీగా పట్టా

ఇవ్వడం జరిగింది. ఆరోజు చూసిన ఆనందం, జీవితంలో ఒకసారి చూడవలసిన అవసరం ఉంది. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.) కొన్ని లక్షల మంది దానిని విట్‌నెస్ చేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అది ఒక సెన్సేనల్ సీన్. అంత మంచి ప్రోగ్రామ్ చేశారు. 100 గజాల లోపు ఉన్నవాళ్లకి ఫ్రీగా ఇవ్వడం జరిగింది. ఊరికే ఇచ్చేయటం అంటే కాగితం పంపేయడం కాదు. వారు అందర్నీ గౌరవంగా పిలిచి, వారికి భోజనం పెట్టి, మహిళల పేరున వారికి ఇవ్వటం జరిగింది. కారణం ఏంటంటే మగవారి పేరున ఇస్తే అది ఇంకా వేరే విధంగా పోతుందేమోనని కొంత దూరదృష్టితో గౌరవ ముఖ్యమంత్రిగారు అలా చేయటం జరిగింది. అది చేసిన తర్వాత వాళ్లకు భోజనం ఒక్కటే కాకుండా, మహిళలు కాబట్టి ఒక ।ర, జాకెట్టు పెట్టి, పసుపు, కుంకాలు కూడా ఇవ్వటం జరిగింది. ఆరోజైతే మాత్రం విశాఖపట్నంలో ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఒక సంబరం జరిగినట్టు జరిగింది. చాలా బాగుంది. ఇంకా కొంతమందికి కూడా ఇవ్వాలనేది ఉంది. మా గౌరవ సభ్యులు కూడా కొంతమందికి ఇవ్వాలని చెప్తున్నారు. అది కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తారని చెప్పి చెప్పడం జరిగింది. మళ్లీ రీ సర్వే చేయటం మూలాన కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

అధ్యక్షా, ఇది ఒక్కటే కాకుండా, విద్యుత్ గురించి మనల్ని ప్రతిపక్షం వాళ్లు హేళన చేస్తున్నారు. మిగిలిన రాష్ట్రాల్లో విద్యుత్ ఎక్కువ అయిపోయింది, మన రాష్ట్రంలో విద్యుత్ excess అయిపోతే, మనదగ్గర కొనేవాళ్లు ఉండకపోతే, ఈ విద్యుత్‌ను అంతటినీ ఏమి చేస్తాము, ఇదంతా చాలా వేస్ట్ అయిపోతుంది అని మాట్లాడుతున్నారు. అసలు ఎప్పుడైనా ఊహించామా? మూడు సంవత్సరాల క్రితం, రాష్ట్రం విడిపోయే సమయంలో మనం ఏ పరిస్థితిలో ఉన్నామనేది ఎవరైనా ఊహించారా? ఎప్పుడు చూసినా ఏ ఇంటికి గాని జనరేటర్స్ ఉన్న పరిస్థితి. జనరేటర్స్ లేకపోతే ఏ ఇండస్ట్రీ గాని, ఏ ఫ్యాక్టరీ గాని నడిపే పరిస్థితి లేదు. అద్యక్షా, అప్పుడు ఫ్యాక్టరీలు నడపాలంటే "పవర్ హాలిడే" ఉండేది. ఇదేదో మామూలుగా శనవారం, ఆదివాం సెలవు కాదు, "పవర్ హాలిడే". "పవర్ హాలిడే" అంటే కంప్లీట్‌గా పవర్ కట్. Total one day, two days power cut ఉన్న పరిస్థితి ఉంటే దాంట్లో పనిచేసే ఉద్యోగులు గాని, లేకపోతే వర్కర్స్ గాని వాళ్లు రోడ్డు మీద పడిపోయిన పరిస్థితి వచ్చేది. రోడ్డు మీద పడిపోయి, వాళ్ల ఫ్యామ్లీ కూడా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో అటువంటి సిట్యుయేషన్ ఉండేది. అది ఒక్కటే కాకుండా, విశాఖపట్నంలో IT Companies ఉన్నాయి. IT Companies కు కూడా "పవర్ హాలిడే" ఉండేది. అంటే, total గా పవర్ బ్లాంక్. ఎప్పుడూ కూడా పవర్ ఉండేది కాదు. సో, ఆ సిట్యుయేషన్లో కూడా జనరేటర్స్ పెట్టి రన్ చేస్తే, 24 అవర్స్ IT Companies పనిచేయాలంటే, 24 గంటలూ జనరేటర్స్ రన్ చేయాలి. సో, దానికి స్టాండ్‌బై ఉండాలి, తర్వాత డీజిల్‌తో రన్ చేయాలి. కాబట్టి విపరీతమైన కాస్ట్ అయిపోయేది. So, viability కూడా ఉండేది కాదు. అటువంటి సిట్యుయేషన్ నుంచి ఈరోజు మనం చూస్తున్నాము. పవర్ కంప్లీట్‌గా, 24X7 పవర్ సప్లై ఉండి మనం ఎంతో అభివృద్ధి పొందుతున్న విషయాన్ని కూడా ఈ ప్రతిపక్షం వాళ్లు విమర్శిస్తున్నారంటే, వాళ్లని ఏమనుకోవాలో నాకైతే అర్థం కావటం లేదు. ప్రజలే దానికి తీర్పు చెప్పవలసిన అవసరముంది.

**4.20pm**

అధ్యక్షా, ఈ రాజధానికి అత్యద్భుతంగా 33,000 ఎకరాలు సేకరించినా, ఎక్కడా disputes లేకుండా voluntary గా సేకరించిన దానిని కూడా వీళ్ళు ఏదో ఒక ప్రాబ్లమ్ క్రియేట్ చేసి, భూసమీకరణకు వ్యతిరేకంగా కూడా కోర్టులకు వెళ్ళడం జరిగింది.

అధ్యక్షా, పోలవరం అనేది ఒక life line. అందరికీ తెలిసిన విషయం. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా నిన్ననే ప్రెజెంటేషన్ ఇచ్చారు. Polavaram is a life line to the entire State of Andhra Pradesh. పోలవరానికి అయ్యే ఖర్చుని 100 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తామని అనడం కూడా దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి ఇలా జరిగింది. National Project అయినప్పటికీ కూడా 70 శాతం ఇవ్వక్కరలేకుండా కూడా, Special Status లో ఉంటే 90 శాతం ఉంటుంది. ఇదొక ప్రత్యేకమైన రాష్ట్రం కింద భావించి, 100 శాతం నిధులు ఇచ్చి పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేస్తున్నప్పటికీ కూడా,ప్రతిపక్షం వాళ్ళు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. అంతా negative. అంతా negative attitude. మీరు మొన్న చూశారు అధ్యక్షా. వాళ్ళకి కావాల్సింది special status అంటున్నారు. Special Status కి బదులుగా ఇంకా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కాకుండా combined Andhra Pradesh... అంటే ఎంత విచిత్రంగా, విడ్డూరంగా ఉంటుందో... ఈ పరిస్థితుల్లో... వాళ్ళు ఆవిధంగా behave చేయడమనేది ఏమాత్రం సబబుగా లేదు.

అధ్యక్షా, I personally feel that there is something wrong in the attitude of the Leader of the Opposition. Party leadership ని బట్టే discipline ఉంటుంది, leadership indiscipline గా ఉంటే, ఈ పార్టీ అనేది కరెక్టు కాదు. Unfortunately, we have an opposition party which doesn't even have a self discipline. That is what is lacking in the State of Andhra Pradesh. ప్రతిపక్షం వాళ్ళకి పాపం, నిన్న చూశాం అధ్యక్షా. నిన్న రెండున్నర గంటలు నుంచొన్నారు. వాళ్ళకి చేతులు, కాళ్ళు... చాలా ఇబ్బంది పడ్డారు. ఇవాళ గంటన్నర నుంచున్నారు. కానీ, ఈరోజు మాత్రము ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు వారిమీద జాలి చూపించారు. వెంటనే వచ్చేయమని చెప్పారు. బయటకి వెళ్ళిపోవడం జరిగింది. సో, వారి మీద కూడా అప్పుడప్పుడూ జాలి వస్తుందనేదానికి మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాం.

అధ్యక్షా, ఈ బడ్జెటులో మనం ప్రస్తావించిన విషయాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్. సంక్షేమానికి పెద్దపీట వేసి, అభివృద్ధిని ప్రోత్సహించడంలో అభివృద్ధికి ఎక్కడా తక్కువ చేయలేదు. అదేవిధంగా 28,000 కోట్ల రూపాయలు ఇప్పుడు Supplementary Demands కి పెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఇది కాకుండా మన రాష్ట్రానికి కావలసిన అన్ని విధాలుగా కూడా, ముఖ్యంగా విద్యాసంస్థల విషయంలో కేంద్రప్రభుత్వం చాలా బాగా సపోర్టు చేస్తోంది. కేంద్రం చేసే ప్రతీ సపోర్టుకు కూడా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి

కూడా దానికి reciprocation ఉంది. అలాగే, ఎన్నో విద్యాసంస్థలను తీసుకురావడం జరిగింది. ఇది కాకుండా మనకు రావలసిన విద్యాసంస్థలు కూడా రెండు ఉన్నాయి. అవికూడా తొందరలో వస్తాయని కేంద్రప్రభుత్వం వారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఈ భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్రానికీ కూడా ఇంత పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం సపోర్టు చేయడమనేది ఇది మొట్టమొదటిసారి. అధ్యక్షా, మన అదృష్టమేమంటే ఏదైతే కేంద్రప్రభుత్వం సపోర్టు చేస్తోందో, దాన్ని ఒక పాజిటివ్ యాటిట్యూడ్‌తో రిసీవ్ చేసుకున్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి, దాన్ని సద్వినియోగం చేసుకొని మన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మాత్రము పూర్తిగా తోడ్పడటం జరుగుతోంది.

అధ్యక్షా, వైజాగ్–చెన్నై కారిడార్‌ని మనం ఎప్పటినుంచో వింటున్నాం తప్ప, ప్రాక్టికల్‌గా మనకి రాలేదు. అది ప్రాక్టికల్‌గా వచ్చే అవకాశముంది. Already process జరుగుతోంది. ఎప్పుడూ కూడా కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 65 వేల కోట్ల రూపాయలు రోడ్ల గురించి గౌరవ కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ గారు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. ఈవిధంగా మనకి డెవలప్‌మెంట్ చూస్తే, ఒకపక్కన విద్యాసంస్థలు, ఒకపక్కన రోడ్లు వస్తున్నాయి. ఒకపక్కన మెట్రో ట్రైన్స్ గురించి కూడా ప్రయత్నం జరుగుతోంది. అన్ని విధాలుగా కూడా, విశాఖపట్నం ఒక్కటే కాకుండా, ఈరోజు విశాఖపట్నం చూస్తే, అదేదో అద్భుతమైన నగరం కింద ఉంటుంది. మనమెవరికైనా కళ్ళకు గంతలుకట్టి, ఒక ప్లేసుకు గానీ తీసుకువెళితే, అది వాళ్లు ఇండియాలో ఉన్నట్లు ఉండదు. బయటినుంచి వచ్చిన వాళ్ళకి చూస్తే, విశాఖపట్నం బ్రహ్మాండంగా ఉంది. ఈరోజు మీరు పేపర్‌లో చూసే ఉంటారు. Visakhapatnam rated as "AA" category. మనకన్నా పైన కేవలం మూడు రాష్ట్రాలున్నాయి. మూడు సిటీలు. ఒకటి న్యూఢిల్లీ, రెండవది నవీ ముంబయి, మూడవది పూణె. దేశం మొత్తంలో విశాఖపట్నం fourth rank లో ఉందంటే, దానంతటికీ కారణం... వాస్తవం చెప్తున్నాను అధ్యక్షా, వారే గౌరవ ముఖ్యమంత్రిగారు.

హుద్‌హుద్ సైక్లోన్ వచ్చిన తరువాత విశాఖపట్నం ఏ పరిస్థితుల్లో ఉండేది, ఏ పరిస్థితికి వస్తుంది అని అనుకున్న situation లో, గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చి, బస్సులో ఉండి, మొత్తం cleaning system అంతా కూడా దగ్గరే ఉండి ఒక ముఖ్యమంత్రి supervise చేయడమనేది దేశ చరిత్రలోనే ఉండదు. అంత keenness, అంత positive attitude తో ముఖ్యమంత్రిగారు చేయడం వలన, మిగిలిన ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు, ఐపిఎస్ అధికారులు, ఐఎఫ్ఎస్ అధికారులు, ఆఖరుకి ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంటు వాళ్ళు కూడా, ప్రతీ ఒక్కరూ కూడా, అందరూ కూడా, రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా మనస్సులు కదిలి, వాళ్ళు చేయవలసిన సహాయం మన విశాఖపట్నానికి చేసిన తరువాత, అధ్యక్షా, క్లీనింగ్ అంటే, ఏదో ఊరికే రోడ్లు తుడిచేయడమే కాకుండా, విశాఖపట్నం తరువాత అతి సుందరంగా తీర్చిదిద్దింది, బ్రహ్మాండంగా ఉంటుంది. ఎవరన్నా foreigners వస్తే వాళ్ళు విశాఖపట్నం వదిలి వెళ్ళే పరిస్థితి లేదు. అటువంటి సిచ్యుయేషన్ విశాఖపట్నానిది. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి, వారికి సహకరిస్తున్న మంత్రివర్యులకీ, అధికారులకీ, అందరికీ కూడా మనం

ధన్యవాదాలు తెలియజేసుకోవాల్సిన అవసరముంది, విశాఖవాసిగా. ఎందుకంటే, విశాఖపట్నానికి అదృష్టం కొలదీ మంచి అధికారులు వస్తున్నారు. వాళ్ళు కూడా బ్రహ్మాండంగా చేస్తున్నారు.

అధ్యక్షా, గృహనిర్మాణం గురించి చూస్తే, మన రాష్ట్రంలో 1,93,000 ఇళ్ళు కేటాయించడం జరిగింది. ప్రతీ ఒక్కరూ కూడా అది ఎప్పుడు మనకి మొదలవుతాయా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దేశం మొత్తంలో 2,23,000 ఇళ్లు అయితే, మన ఒక్క రాష్ట్రానికే 1,93,147 ఇళ్లు కేటాయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు అది తప్పనిసరిగా, విశాఖపట్నమే కాకుండా మిగిలిన అన్ని జిల్లాలకు కూడా కొంచెం తొందరగా అయితే, హౌసింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని అందరూ కూడా చాలా ఆసక్తిగా మాత్రం చూస్తున్నారు. ఆల్‌రెడీ ప్రాసెస్‌లో ఉంది. ఈ హౌసింగ్ విషయంలో తొందరగా మొదలుపెడితే ఇంకా అందరూ కూడా చాలా సంతోషపడతారు.

అధ్యక్షా, మనకు Investments Summit పెట్టడం జరిగింది. ఈ ఒక్కటి చెప్పేసి నేను ముగించేస్తాను. ఈ investors.. ఎందుకంటే మీరు చెప్పకపోతే నేను రేపటి వరకు కూడా మాట్లాడగలను. ఈ Investors Summit లో రూ. 4,67,000 కోట్ల పెట్టుబడితో మొదటి సంవత్సరం చేసినప్పుడు వీళ్లందరూ బిత్తరపోయారు. టోటల్ ప్రతిపక్షమే కాదు, అందరూ కూడ. ఏంటి ఇంత పెద్ద మొత్తంలో వచ్చిందని. ఎందుకంటే అధ్యక్షా, ప్రతీ Investor కూడా outside the State నుంచి, ఇతర దేశాల నుంచి రావడం జరిగింది. వాళ్లంతట వాళ్లు voluntary గా వచ్చారు. మనమేదో పిలిచేస్తే, వచ్చేసే situation ఎవరికీ ఉండదు. Business people ఏదో ఒక లగ్జరీ గురించో, ఏదో ఒక pleasure గురించో, లేక ఒక site seeing గురించో ఎవరూ రారు. వాళ్లు రాష్ట్రం కొత్తగా ఏర్పడిందీ, ఏవిధంగా ఉంటుందీ, గౌరవ ముఖ్యమంత్రిగారు Investors Summit conduct చేస్తున్నారనే భావంతో, దానికి కేంద్రం నుంచి కూడా మంచి సపోర్ట్ లభించింది. ఈ పెట్టుబడుల గురించి మొన్న కూడా నేను ప్రస్తావించడం జరిగింది. దీని strike rate maximum ఉంటే ఒక 7 to 8%. అటువంటిది కాకుండా, ఇప్పుడు possible strike rate almost ఒక 48 % hit rate ఉంది. అది ఎక్కడా కూడా జరగనటువంటి విషయం. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతుంది. అధ్యక్షా, ఫస్ట్ టైమే కాకుండా సెకెండ్ టైం కూడా ఈ CIS సదస్సును ఒకే ప్లేసులో నిర్వహించడమనేది కూడా చాలా గర్వించదగ్గ విషయం. ఈ సదస్సులో ఎవరి ఊహలకూ మించి రూ.10,54,000 కోట్లు విలువ గల 664 MoUs ను ఏర్పరచటం జరిగింది.

**4.30 pm**

664 ఎంఓయూలకు వాళ్లు పాజిటివ్‌గా వచ్చారని మనం చెప్పినపుడు ప్రతిపక్షం ఏవేవో పేపర్లు సభలో చూపిస్తారు. ఇదే ఫోజులలో (పేపర్లను సగం వంచి గాలిలో ఊపుతూ చూపించారు) పేపర్లను చూపిస్తుంటారు. చూపించడంలో వీరు బెటర్‌గా మారరు. ఈ బుక్కులో ఇలా ఉంది, ఈ గ్రోత్ ఇంత ఉంది, రాష్ట్రం మొత్తం మీద ఇంతే ఉంది, దేశం మొత్తం మీద ఇంతే ఉంది, ఏదో ప్రజలను తప్పుదోవ పట్టించే పూర్తి ప్రయత్నం చేస్తున్నారు. కాని మనకున్న వాస్తవమేమంటే 664 ఎంఓయూలలో ఎంతో కొంత strike rate వస్తే మనకు అద్భుతమైన అవకాశాలు వస్తాయి.

మనం ఒక్కటి గుర్తించుకోవాలి. చెట్టు నాటిన వెంటనే దాని రిజల్ట్స్ రావు. It has to take its own course of time, ఒక మూడు, నాలుగు సంవత్సరాలు మనం ఆగాల్సి ఉంటుంది. ఈ ప్రయత్నం అంతా కూడా yield, results, employment ఇవన్నీ వచ్చే దానికి కొంత సమయం పట్టినప్పటికి కూడా, ఇది ఒక మంచి ప్రక్రియ. ఈ positive attitude తో ఈ సదస్సును నిర్వహించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, దానిని సపోర్ట్ చేసిన సీఐఐ, కేంద్ర ప్రభుత్వానికి కూడా మనం ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రతి సదస్సుకు కూడా చాలామంది కేంద్ర మంత్రులు వచ్చారు. సుమారు ఏడెనిమిది మంది కేంద్ర మంత్రులు వచ్చారు. It is not a small thing. ఇంత చేసినప్పటికీ కూడా సరిగా చేయలేదని ప్రతిపక్షం మాట్లాడడం చాలా దారుణం. దానిని ఎవరూ హర్షించరు. దానిని కూడా వారు (ప్రతిపక్షంను ఉద్దేశించి) గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. చాలా అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన యనమల రామకృష్ణుడు గారికి, గౌరవ మంత్రివర్యులకు, తోడ్పడిన అధికారులకు అందరికీ హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఇంకా సమయం ఇస్తే ఇంకో గంటసేపు మాట్లాడతాను అధ్యక్షా. నమస్కారం అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్ :** తంగిరాల సౌమ్య.

**శ్రీమతి తంగిరాల సౌమ్య (నందిగామ):** ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా Appropriation Bill పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు గౌరవ సభాపతి గారైన తమరికీ, సభా నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో రైతులకు, పేదలకు, మహిళలకు, యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అద్భుతమైన బడ్జెట్‌ను తెచ్చిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు గారికి కూడా మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి రూ.1,773కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు. చరిత్రను చూస్తే మన రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు కాంగ్రెస్ హయాంలో మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణించేవారు. 1982లో ఎప్పుడైతే తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావం చెందిందో, అన్న గారు ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది. మహిళలను ఆర్థికంగా గానీ, విద్యాపరంగా, రాజకీయపరంగా, సామాజికపరంగా, వ్యాపారపరంగా ముందుకు తీసుకువెళ్లడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం. ఎన్టీఆర్ హయాంలో చూసుకుంటే మహిళలకు ముఖ్యంగా సామాన్య మహిళలకు, గృహిణులకు కూడా ప్రత్యేక రాజకీయాలలోకి అవకాశమిచ్చారు. మహిళల విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి, ఆరోజుల్లో దేశంలో తొలిసారిగా మహిళలకు విశ్వవిద్యాలయం ఏర్పాటుచేశారు. దీని ద్వారా మహిళా విద్యకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రథమ పీట వేసింది.

అదేవిధంగా తండ్రి ఆస్తులలో సమానమైన హక్కును కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమే. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమే. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి మహిళా ఆర్థికంగా స్వావలంబన చెందాలని తన కాళ్లపై తాను నిలబడి కుటుంబానికి కొంత ఆసరాగా ఉండాలని డ్వాక్రా వ్యవస్థకు ఊపిరి పోశారు. ఈ వ్యవస్థలో చూస్తే కోటి మంది సభ్యులున్న ప్రపంచంలోనే ఏకైక వ్యవస్థ ఉందంటే అది డ్వాక్రా వ్యవస్థ. ఈరోజు రాష్ట్రంలో ప్రతి మహిళ కూడా డ్వాక్రా గ్రూప్ సభ్యురాలైయింది. వీరందరూ చంద్రబాబునాయుడుగారికి రుణపడి ఉంటారని మహిళల తరపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత 10 ఏళ్ళలో కాంగ్రెస్ హయాంలో మహిళలు ఎదుర్కొన్న సంక్షోభాలు చూస్తే, మహిళలను లక్షాధికార్లను చేస్తామని చెప్పి భిక్షాధికార్లను చేశారు. ముఖ్యంగా పావలా వడ్డీ ద్వారా రుణాలిచ్చి మహిళలను ఆదుకుంటామని చెప్పి Micro Finance కు బలి చేశారు. దీని ద్వారా ఎందరో మహిళలు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చూశాం. అదేవిధంగా కోటిమంది మహిళలకు అభయహస్తం బరిలోకి తెస్తామని చెప్పి సగం కూడా తీసుకురాలేదు. "ఇందిరమ్మ మహిళా ఉపాధి పథకం" క్రింద బినామీ పేర్లతో దాదాపు రూ.15 కోట్ల మేర అక్రమాలు జరిగాయి. దీనిని సీఐడి కూడా నిర్ధారించింది. ఇందులో రాజశేఖర్ రెడ్డి గారు నియమించిన అధ్యక్షురాలే మొదటి ముద్దాయి. అయేశా హత్య కేసులో దోషులకు వైఎస్ ప్రభుత్వం మద్ధతు ఇచ్చింది. విద్యార్థులపై యాసిడ్ దాడులు వారి ప్రభుత్వంలో జరిగాయి. మహిళా కమీషన్‌ను కూడా భ్రష్టుపట్టించారు.

2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పాతయాత్ర చేస్తున్నప్పుడు, ముఖ్యంగా తాను నిర్మించిన డ్వాక్రా వ్యవస్థలోని మహిళల కష్టాలు విని, అధికారంలోకి వచ్చాక ప్రతి మహిళకు, డ్వాక్రా గ్రూప్ సభ్యురాలికి రూ.10,000 లు తప్పకుండా రుణమాఫి చేస్తానని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చాక రాష్ట్రపరిస్థితులను చూస్తే అన్నీ తారుమారు అయ్యాయి. ముఖ్యంగా రాష్ట్రం అడ్డగోలుగా విభజించబడి, లోటు బడ్జెట్‌లో ఉన్నా, తాను ఏమైతే హామీ ఇచ్చారో, మహిళలకు దిక్కుగా, పెద్దన్నగా ఉంటానని ఆరోజు వాగ్దానం చేసి, లోటు బడ్జెట్‌లో కూడా ఏమాత్రం తొనక్కుండా, తాను ఏమైతే వాగ్దానం చేశాడో, అధికారంలోకి రాగానే దాదాపు రూ.10,000 కోట్లు రుణమాఫీకి కేటాయించారు. ఆ క్రమంలో మొదటి మరియు రెండవ విడతగా మొత్తం కలిపి దాదాపు రూ.6,000లు, రూ.4,972చొప్పున, ఇప్పటికే రుణమాఫీ చేశారు. 2004-2010 వరకు వైఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్‌లో ఉండి కూడా కేవలం రూ.656 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. కానీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి లోటు బడ్జెట్‌లో ఉండి కూడా దాదాపు రూ.6,500 కోట్లు రుణమాఫీ చేయడం నిజంగా అది ఒక్క చంద్రబాబునాయుడుగారి వల్లే సాధ్యమయింది.

అదేవిధంగా మహిళలకు ఒక సాధికార సంస్థను ఏర్పాటు చేయడం తెలుగుదేశం ప్రభుత్వం వల్లే సాధ్యమయింది. ఈ సాధికార సంస్థ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన, ముఖ్యంగా మహిళా సాధికారత సాధించడమే ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. అలాగే "గిరిపుత్రిక కళ్యాణ స్కీం" ద్వారా పేద ఎస్టీ వధువులకు వివాహ సమయంలో రూ.50,000 దాకా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుంది. అదేవిధంగా మైనారిటీ పేద ముస్లిం మహిళలకు వివాహ సమయంలో రూ.50,000 బ్యాంకులో జమచేయడం జరుగుతుంది. మహిళలను అన్ని రంగాలలో పైకి తేవాలని, వ్యాపార రంగంలో కూడా ముఖ్యంగా paddy procurement ద్వారా 'వెలుగు' ద్వారా అవకాశమిస్తున్నారు. అంగన్‌వాడి కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్స్‌కు గతంలో రూ.4,200 జీతం వస్తే ఈరోజు రూ.7,000లు ప్రభుత్వం అందజేస్తుంది. ఆయాలకు రూ.2,200 గతంలో ఉంటే ఈరోజు రూ.4,500 జీతం తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తుంది.

అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని, వారు ఆరోగ్యంగా ఉంటేనే MMR, IMR తగ్గించడం జరుగుతుంది కాబట్టి చంద్రబాబునాయుడుగారు ఎక్కువ నిధులు పౌష్టికాహారానికి కేటాయించడం జరుగుతుంది. మహిళల భద్రతకు, మహిళల చట్టాలను పటిష్టపరిచేందుకు 'She Teams', 'One-Stop Support Centre' ఏర్పాటు చేశారు. వృద్ధులకు పెద్ద కొడుకుగా, వితంతువులకు పెద్ద అన్నగా, మనకు ప్రతి నెల జీతం వస్తుందో రాదో గానీ పెన్షన్ మాత్రం ఠంచనుగా ఒకటవ తారీఖుకల్లా అందజేస్తున్నారు.

**సా.4.40**

అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో ప్రతీ మహిళా వంటచేసుకునేటప్పుడు ఇబ్బందిపడకుండా, ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకోకుండా చక్కగా వంట చేసుకోవాలనే లక్ష్యంతో ఈరోజు ప్రతీ మహిళా గ్యాస్ మీద తప్పనిసరిగా వంట చేసుకోవాలనే ఒక ముఖ్య లక్ష్యంతో దాదాపు ఇప్పటివరకూ 32లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జూన్ 2వ తారీఖుకల్లా ప్రతీ ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఉండేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

గాంధీజీ గారు స్వాతంత్ర్యం రాకముందు మనదేశ పరిస్థితిని చూసి ఈ దేశానికి స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యం ఎక్కువ అవసరం అని గుర్తించారు. ఆ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా ఇప్పటికీ మనదేశం పారిశుధ్యంలో వెనుకబడే ఉంది. ముఖ్యంగా మనం పల్లెల్లో చూసినపుడు ఇప్పటికీ మల విసర్జన ఆరుబయట చెయ్యటం చాలా సిగ్గుచేటు. దీనిని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు "ఆత్మగౌరవం" కిందట ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అని చెప్పి ఈరోజు మరుగుదొడ్ల నిర్మాణానికి ముఖ్యంగా స్త్రీల ఆత్మగౌరవం కాపాడడానికి దాదాపు రూ.15,000లు మరుగుదొడ్ల నిర్మాణానికి కేటాయిస్తున్నారు.

అదేవిధంగా ఆరోగ్యం చూస్తే, ఎన్టీఆర్ వైద్య సేవ కింద 35సంవత్సరాలు దాటిన ప్రతీ మహిళకి ఫ్రీ హెల్త్ చెకప్, స్క్రీనింగ్ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు, ముఖ్యంగా నెలలు నిండిన గర్భిణీ స్త్రీల ఇబ్బందులు గ్రామాలలో చూస్తే చాలా అధ్వానంగా ఉంటాయి. ముఖ్యంగా సరైన వాహనాలు సమయానికి దొరక్క చాలామంది

ఈ డెలివరీ టైంలో చనిపోవడం జరుగుతుంది. దీనిని చంద్రబాబునాయుడుగారు పరిశీలించి "తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్" అని "102" సర్వీసుని తీసుకురావడం జరిగింది. దీని ద్వారా నెలలు నిండిన గర్భిణీ స్త్రీని హాస్పిటల్‌కి చేర్చి, ప్రసవం అయిన తరువాత తల్లిని-బిడ్డని ఇంటికి చేర్చే ఏర్పాట్లు చెయ్యడం నిజంగా అభినందనీయం.

అదేవిధంగా మొన్నీమధ్య దేశ చరిత్రలోనే ఇంతవరకూ చెయ్యని విధంగా పవిత్ర సంగమాన్ని వేదికగా చేసుకుని దేశ, విదేశాలలో ఉన్నత రంగాలలో స్థిరపడిన మహిళలందర్నీ ఆహ్వానించి ఒక వేదిక మీదకి తీసుకువచ్చి, మహిళలు స్ఫూర్తిదాయకంగా ఉండాలని చెప్పి వారిచేత ప్రసంగాలు చెప్పించిన గౌరవ సభాపతి అయిన తమరు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడుగారికి మనస్ఫూర్తిగా మహిళాలోకం అంతా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

అదేవిధంగా ఈ క్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తీర్మానాలు చెయ్యడం చాలా సంతోషకరం. తల్లికి వందనం. భారతదేశం అనగానే మనకి మన పురాణాలలో తల్లికి, అదేవిధంగా స్త్రీకి చాలా ప్రాధాన్యత ఉంది. ఈ క్రమంలో ప్రతీ వ్యక్తి కూడా తన తల్లిని పూజించే విధానం తీసుకురావడం చాలా సంతోషకరం. అదేవిధంగా చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్ బిల్లుని కూడా ఆమోదించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సుముఖత వ్యక్తం చెయ్యడం మా మహిళాలోకానికి చాలా ఆనందంగా ఉంది. మీరు ఇరువురు పురుషులైనా కూడా మా మహిళా అభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి మేము ఎప్పుడూ సదా ఋణపడి ఉంటాం. ఈ బడ్జెట్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, మా మహిళా సంక్షేమానికి రూ.1773కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ బడ్జెట్‌పై మాట్లాడినందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

**మిస్టర్ స్పీకర్:** చింతమనేని ప్రభాకర్.

( ఈ సందర్భంలో శ్రీ చింతమనేని ప్రభాకర్ సభలో లేరు)

**MR.SPEAKER:** Now, the Leader of the House will speak.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం):** అధ్యక్షా, ఈరోజు అమరావతిలో ఒక హిస్టారికల్ అసెంబ్లీ మనం నిర్వహించుకున్నాం. ఎందుకంటే హైదరాబాదులో పది సంవత్సరాలు ఉండవచ్చని Bifurcation Act లో పెట్టినప్పటికీ, అక్కడ ఉండడం కరెక్టు కాదు, ఈ భూమి మీదనే ఇక్కడ నుంచే పరిపాలన కొనసాగించాలి, వీలైనంత తొందరలోనే ఇక్కడికి రావాలనే ఉద్దేశంతో 192రోజులలో మనం ఈ అసెంబ్లీ భవనాన్ని నిర్మించుకున్నాం. సెక్రెటేరియట్

కూడా దగ్గర దగ్గర సంవత్సరం లోపలే పూర్తి చేసుకున్నాం. ఈ రెండూ కూడా ఇంతకుముందే విష్ణుకుమార్‌రాజుగారు చెప్పినట్టు ఎక్కడో టెంట్‌లు వేసుకుని ఇబ్బందులు పడడానికి కూడా సిద్ధపడిన సమయంలో, కాదు మనకి కూడా శక్తి ఉంది, మనం కూడా చెయ్యగలుగుతాం అనే ఉద్దేశంతోనే ఒక war footing లో ఇవన్నీ కూడా పూర్తి చేసుకున్నాం. అదేవిధంగా ఈరోజు మీరు చూస్తే, నేను మొన్నే గవర్నర్స్ అడ్రస్‌లో ఒక విజన్, ఈ రాష్ట్రం ఏవిధంగా ఉండబోతుంది, ఎలాంటి క్లిష్టపరిస్థితుల్లో ఇక్కడికి వచ్చాం, విభజన వల్ల ఏవిధంగా ఇబ్బందులు వచ్చాయి, ఎక్కడా కూడా హేతుబద్ధత లేకుండా ఏవిధంగా ఉందో అన్నీ చెబుతూనే, అయితే ఒక crisis ఉందని అధైర్యపడితే దానివల్ల సాధించేది ఏదీ లేదు. Crisisని కూడా ఒక అవకాశంగా మలుచుకునే శక్తి, సామర్థ్యం మనకి ఉంది. కేంద్రప్రభుత్వం Bifurcation Act లో ఏదైతే ఆరోజు పెట్టారో, అవేకాకుండా కేంద్రప్రభుత్వం సహకారంతో ఇంకా ఎక్కువ డబ్బులు తీసుకుని ఎక్కడికక్కడ ముందుకుపోవాలనే ఉద్దేశంతో మనం ముందుకుపోతున్నాం. రెండున్నర సంవత్సరాలలో రెండు ప్రాంతాల నుంచి మనం పరిపాలన కొన్ని రోజుల నుంచి సాగించడం, ఇక్కడ బస్సులో పరిపాలన చెయ్యడం ఒకొక్కసారి అయితే, నేను హైదరాబాద్ నుంచి రివ్యూ మీటింగ్ పెట్టాలంటే కొంతమంది ఆఫీసర్స్‌కి రెండురోజులు పట్టేది. ఒకరోజు రావడం, నా మీటింగ్ చూసుకోవడం, మళ్లీ వెనక్కి వెళ్లడం. ఇలాంటి అనేక సమస్యల్లో మనం పరిపాలన కొనసాగించి, అలాంటి పరిస్థితుల్లో కూడా మీరు చూస్తే, రెండు సంవత్సరాలు భారతదేశంలో economic growth లో ఎవరైనా నెం.1 ఉన్నారంటే, డబల్ డిజిట్ సాధించామంటే, అది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఒక దృఢ సంకల్పంతో, ఒక పట్టుదలతో ముందుకుపోయాం. అందుకనే నేను విభజన జరిగిన రోజున ఏదైతే "నవ నిర్మాణ దీక్ష" తీసుకున్నాం. ఇప్పుడు కూడా తీసుకుంటూనే ఉన్నాం. ఇంకొకపక్కన నేను ప్రమాణస్వీకారం చేసిన రోజున, ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజున ఒక మహాసంకల్పం కూడా తీసుకుని మనం ముందుకుపోతున్నాం. అయితే ఈరోజు మనకి ఇబ్బందులు ఉన్నాయని, ఎక్కడా కూడా నేను వెనకడుగు వెయ్యకుండా ప్రజలు కష్టాలలో, ఇబ్బందులలో ఉన్నారు, ఈ ప్రభుత్వం పైన బోల్డన్ని ఆశలు పెట్టుకున్నారు, ఈ ప్రభుత్వం యొక్క సమర్థతపైన కూడా ప్రజలు అచంచల విశ్వాసం పెట్టుకున్నారు, అలాంటి సమయంలో ఏమాత్రం ఇబ్బందిలేకుండా చెయ్యాలనే ఉద్దేశంతో మీరు చూస్తే, వారసత్వంగా చాలా సమస్యలు వచ్చాయి, ఈ ప్రభుత్వానికి ఒకటి, రెండు సమస్యలు కాదు. ఇప్పుడే విష్ణుకుమార్‌రాజు గారు చెప్పినట్టు 22.5మిలియన్ యూనిట్లు కరెంటు కొరత. అలాంటి సమయంలో పరిపాలన ప్రారంభించి నెలలోపలనే బయట కొన్నాం, సమర్థత పెంచాం. కరెంటు కొరత లేకుండా చేశాం. సంవత్సరంలోనే ఈరోజు చూస్తే, మిగులు కరెంటు సాధించిన మొదటి రాష్ట్రం, అన్ని విభాగాలలో సమర్థవంతంగా, ఈరోజు భారతదేశమే శభాష్ అనే విధంగా మనం ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌ను ముందుకు తీసుకుపోయాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇన్ని ఇబ్బందులు ఉంటే మొదటి సంవత్సరమే "ease of doing business" లో సెంకడ్ ప్లేస్ వచ్చాం. రెండవ సంవత్సరం ఫస్ట్ ర్యాంక్ వచ్చాం. భవిష్యత్తులో నాకు అనుమానం లేదు. ఇంటర్నేషనల్ స్టాండర్స్ కూడా కంప్లీట్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం "ease of doing business" లో నెం.1గా ఉంటామని కూడా ఈ సందర్భంగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అదేకాదు అధ్యక్షా, ఈరోజు స్వచ్ఛభారత్‌కి నన్నే కన్వీనర్‌గా ప్రధానమంత్రిగారు నియమించడం, నేను రిపోర్టు ఇవ్వడం, ఆ స్ఫూర్తితోనే ఈరోజు అర్బన్ ఏరియాలో మొదటి రాష్ట్రం గుజరాత్ అండ్ ఆంధ్రప్రదేశ్. అర్బన్ ఏరియాలో ఈ రెండు రాష్ట్రాలే ODF సాధించిన రాష్ట్రాలు. అది సాధించిన ఘనత కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిదే అధ్యక్షా.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇది కాకుండా ఈరోజు సౌత్ ఇండియాలో గర్వంగా చెప్పగలుగుతున్నాం. ప్రతీ ఒక్క ఇంటికీ కరెంట్ ఇచ్చాం. పోయిన సంవత్సరం జూన్ 2వ తారీఖున 100శాతం ఎలక్ట్రిఫికేషన్ ఇచ్చిన రాష్ట్రం, పెద్ద రాష్ట్రాలలో ఏ రెండు మూడు రాష్ట్రాలలో ఉంటే మనం ఒక రాష్ట్రంగా నిలిచే పరిస్థితికి వచ్చాం. రేపు జూన్ 2వ తారీఖున 100శాతం కిరోసిన్ లేకుండా చేసి, 100శాతం అన్ని ఇళ్లకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే బాధ్యత కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రేపు జూన్ 2తారీఖున ఇది కంప్లీట్ చేస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇవి కాకుండా ఈరోజు మీరు చూస్తే, టాయిలెట్స్. ఒక సమస్య కాదు, చాలా సమస్యలు. అలాంటిది ఒక వ్యక్తిగత infrastructure కానీ, వ్యక్తిగతంగా కావలసిన సంక్షేమ కార్యక్రమాలు, కుటుంబానికి కావలసిన అన్నింటిపైన concentrate చేస్తున్నాం. ఈరోజు ఇన్ని బాధలు ఉంటే రూ.24,000కోట్లు రైతులకు రుణవిముక్తి చేశాం.

**4.50pm**

కొంతమంది డబ్బులు తీసుకొని కూడా బుకాయించే పరిస్థితికి వస్తున్నారు. వాస్తవాలు... ఫలానా రోజున, ఫలానా బ్యాంకులో ఫలాన దగ్గర తీసుకున్నారంటే కూడా కాదని బుకాయించే పరిస్థితిలో ఉంటే ఏవిధంగా చెప్పాలో నాకు ఐతే అర్థం కావడం లేదు. రెండవది సర్‌ప్లస్ బడ్జెట్ ఉండే రాష్ట్రాలు చేయలేని పనిని డ్వాక్రా సంఘాలకు ఒక్కొక్క మెంబరికి పదివేల రూపాయల చొప్పున ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే ఇచ్చింది. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) వడ్డీ కూడా మాఫీ చేశాం. మెంబర్‌కి ఆరువేల రూపాయలు ఇచ్చాం. మిగిలిన 4వేల రూపాయలు కూడా రేపో, ఎల్లుండో ఇస్తున్నాం. 2018కి ఆంధ్రప్రదేశ్ పూర్తిగా ఓడిఎఫ్ చేయాలని ముందుకు పోతున్నాం. అదేమారుగా, ఈరోజు చూస్తే, ప్రతీ ఒక్కరికి ఐదువేల కేజీల బియ్యంగానీ, 47లక్షల మందికి పింఛన్లు గానీ,

"చంద్రన్న బీమా" ద్వారా 5లక్షల రూపాయలు ఇస్తున్నాం. ఈరోజు నేను ఒక విధంగా ఆలోచిస్తే ఇప్పటికే 180కోట్ల రూపాయలు.. పేద వాళ్లు ఎవరైతే యాక్సిడెంట్ అయ్యి చనిపోయారో వాళ్లకు ఐదు లక్షల రూపాయల చొప్పున, శాశ్వతంగా వికలాంగులు ఐతే 5లక్షల రూపాయలు చొప్పున ఇచ్చాం. అదేమారుగా పాక్షికంగా వికలాంగులు ఐతే 3,25,000 రూపాయలు ఇచ్చాం. సహజ మరణం ఐతే 30వేల రూపాయలు ఇచ్చాం. ఎన్నో సంవత్సరాలుగా కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగా బాగున్నా స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోతే, ఈసంవత్సరం మూడు నాలుగు సంవత్సరాలు ఇచ్చే పరిస్థితికి వస్తే... ఈరోజు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కాకుండా.... రాబోయే సంవత్సరం నుంచి ప్రతీనెల స్కాలర్‌షిప్‌లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్లు అన్నీ sick అయిపోయి, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ క్లోజ్ చేసి, బిసి ఫెడరేషని పెట్టి ఒక పైసా ఇవ్వకపోతే, అవన్నీ రివైవ్ చేసి, ఈ రోజు సబ్‌ప్లాన్స్ అన్నీ పెట్టి, మళ్లీ ఈ బడుగు బలహీన వర్గాలను పైకి తేవడం కోసం ముందుకు పోతున్నాం. అదేమారుగా, కాపులకు మొదటిగా ప్రభుత్వం చెప్పిన మాట నిలబెట్టుకొని వెయ్యి కోట్ల రూపాయాలు బడ్జెట్‌లో పెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం అని చెబుతున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) 2004లోపెట్టి ఆ తరువాత వీళ్లందరూ మాట్లాడి, ఒక్క పైసా పెట్టకుండా, రిజర్వేషన్లు ఇవ్వకుండా మాయమాటలు చెప్పి బిసిలకు ఐతే ఫెడరేషన్లు పెట్టి కనీసం కుర్చీలు, బెంచీలు వేయకుండా దాని మెయింటెనెన్సుకు డబ్బులు ఇవ్వకుండా తీరని ద్రోహం చేసే పరిస్థితి ఉంటే ఈరోజు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చాం.

విలేజ్‌లో మీరు చూస్తే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అంగన్‌వాడీ, పంచాయతీ బిల్డింగు, స్కూల్ బిల్డింగు, లేకపోతే మీకు కావలసిన ప్లేగ్రౌండ్, ఇంకొక పక్కన చూస్తే స్మశానం, ఊరులో ఏది కావాలంటే అది చేశాం. పోయిన సంవత్సరం 5వేల కిలోమీటర్లు సిమెంట్‌రోడ్లు వేశాం. ఈ సంవత్సరం ఐదు వేల రెండు వందల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు మొన్ననే పూర్తి అయ్యాయి. దేశంలో ఎక్కడా జరగని విధంగా మూడు లక్షల farm ponds పంట కుంటలను తవ్విన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. సమర్థవంతంగా NREGA ఉపయోగించుకున్నాం. Convergence తీసుకువచ్చాం. డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. ఈరోజు 28శాతం వర్షపాతం తక్కువ. మంచి ఎండల్లో అసెంబ్లీ పెట్టుకున్నాం. ఎవరైనా ఒక్క మెంబర్ మాకు త్రాగునీళ్లు లేవు అని చెప్పగలిగారా అదే ఈ ప్రభుత్వం యొక్క సమర్థత అని తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఎందుకంటే, ఒకప్పుడు నేను అసెంబ్లీలో ఉండేవాడిని. ఇలాంటి అసెంబ్లీ సెషన్ వస్తే ప్రతీరోజు ఏంటి, కరెంటు లేదు. పంటలు ఎండిపోయాయి లేకుంటే నీళ్లు లేవు కరవు వచ్చింది, పనుల్లేవు అని బాధపడే పరిస్థితి నుంచి నేను ఈ మెంబర్లందరినీ అడుగుతున్నాను. ఎవరైనా పని లేదంటే కల్పించడానికే కాదు, మా ఆఫీసర్లందరికీ నిన్న కూడా టెలికాన్ఫరెన్సులో మాట్లాడాను. ఎంతమంది వస్తే అంతమందిని తీసుకురండి. వీళ్లు ఏదో ఒక పది రూపాయలు ఎక్కువ వస్తాయని వేరే ప్రాంతానికి పోవడం కాదు. మన దగ్గరనే అభివృద్ధి చేసుకుందాం. తద్వారా శాశ్వతంగా ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని ప్రోత్సహించమని

ఎక్కడికక్కడ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసుకుందాం. ఎంప్లాయ్‌మెంట్‌లోగానీ, త్రాగునీరు విషయంలోగానీ, ఇంకొకపక్కన మీరు చూస్తే కరెంట్ విషయంలోగానీ, పశువులకు గడ్డి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. రేపు రాబోయే నెలలో ఇన్‌పుట్ సబ్సిడీ 1700కోట్ల రూపాయలు అయిన కూడా పర్వాలేదు ఇస్తాం. వచ్చే నెలలో ఇన్‌పుట్ సబ్సిడీ 1700కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని కూడా తెలియజేసుకుంటున్నాను.

ఫైబర్ గ్రిడ్ తీసుకువస్తున్నాం. ఆరోగ్య కోసం ఈరోజు దేశంలో ఏ ప్రభుత్వం చూపని చొరవ చూపించాం. ఇంకొక పక్క విద్య. ఎడ్యుకేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పిన ఇనిస్టిట్యూషన్సే కాకుండా అధనంగా తీసుకువచ్చాం, ప్రైవేటుగా తీసుకువచ్చాం. హెల్త్ పరంగా చూస్తే ఎప్పుడూ చూడని విధంగా, కడాన, మనం పెట్టిన ప్రోగ్రాం వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఇలాంటివన్నీ మనం చేసి ముందుకుపోతుంటే, ఈరోజు ప్రభుత్వానికి 35 అవార్డులు వచ్చాయి. ఒకటి, రెండు అవార్డులు కాదు. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఒక్క ఎనర్జీలో 19 అవార్డులు, రూరల్ డెవలప్‌మెంట్‌లో 3 అవార్డులు, ఫైనాన్స్‌లో 3 అవార్డులు, అర్బన్ ఏరియలో 1 అవార్డు, వాటర్ రిసోర్సెస్‌లో 1 అవార్డు, రెవిన్యూలో 1 అవార్డు, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్‌లో 1 అవార్డు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లో 1 అవార్డు, హెల్త్‌లో 5 అవార్డులు వచ్చాయి. మొన్న సిఎన్‌బిసిలో కూడా ఒక అవార్డు ఇచ్చారు. ఒకటి, రెండు కాదు. అంటేఇన్ని అవార్డులు వస్తున్నాయంటే, అమాయకులై మనకందరికీ గౌరవిస్తారా అధ్యక్షా. ఈ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోంది. ఎక్కడికక్కడ **results oriented** పోతున్నాం. అందుకనే నేను పెట్టింది మీరు ఒకసారి చూస్తే.. గడచిన సంవత్సరం నుంచి ఒక పద్ధతి ప్రకారం...

ఈరోజు మీరు చూసినప్పుడు **academic indicators** లో దేశంలోనే మొదటి రాష్ట్రం. క్వాటర్లీ జివిఏ, జిఎస్‌డిపి ఎస్టాబ్లిష్ చేసి, దీని తరువాత హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌తో మీటింగ్ పెట్టి, తరువాత కలెక్టర్ల మీటింగ్ పెట్టి, కలెక్టర్లు ఏవిధంగా పనిచేయాలనే విషయమ్మై దశ, దిశ నిర్దేశిస్తున్నాం. అదేమారుగా **sustainable development goals 17** ఉన్నాయి. అదేమరిగా 107 సబ్‌గోల్స్ ఉన్నాయి. దీని మీద ముందుకు పోతున్నాం. కుటుంబ వికాసంలో 15 పాయింట్లు పెట్టాం. ఈ 15 లో వ్యక్తిగతంగా ఏం కావాలో కుటుంబానికి అవన్నీ చేసి, అవన్నీ అయిన తరువాత ప్రతి ఒక్క కుటుంబానికి కనీసం 15వేల రూపాయలు ఆదాయం తేవాలని ఫేజ్ వన్‌లో, దానికంటే ఇంకా ఎక్కువ ఇన్‌క్లూజివ్ గ్రోత్ రావాలని ఒక **concept** పెట్టుకున్నాం. సమాజం కోసం 10 **major stress areas** పెట్టుకున్నాం. ఇంకొకపక్క **key performance indicators** పెట్టాం. 7 **missions** గానీ, 5 గ్రిడ్స్ గానీ, 5 **campaign modes** గానీ ఇలాంటివన్నీ చేసి ఈరోజు ఏదైతే ఫోకస్ పెట్టామో ఈ ఫోకస్ వల్ల మనకు రిజల్ట్స్ వచ్చాయి. ఈ సందర్భంగా ఒక్క విషయం మీకు చెప్పాలి. ఇక్కడ ఉన్న వాళ్లు చాలా అనుభవం గల వారు ఉన్నారు. కొంతమంది కొత్త వాళ్లు కూడా ఉన్నారు. నేను 1978వ సంవత్సరంలో మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యాను. 1979, 1980లో మంత్రి అయ్యాను. హేమాహేమీలను చూశాను. ఇదే హౌస్‌లో పుచ్చల పల్లి సుందరయ్యను అంటే ఈ

హౌస్ అంటే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో, గౌతు లచ్చన్న, అదేమారుగా సిహెచ్ రాజేశ్వరరావు, అప్పుడే నాతో సమానంగా వెంకయ్యనాయుడు, జయపాల్ రెడ్డి వాళ్లు కూడా ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా రావడం. ఇలాంటి హే మాహేమీలను ఆరోజు పార్థశ్రీరాముర్తిగారిలాంటి వాళ్లను చూశాం. తరువాత అధ్యక్షా, ఇందిరాగాంధీగారితో, రాజీవ్‌గాంధీ, ఆ తరువాత చూస్తే చెన్నారెడ్డి, విజయబాస్కర్‌రెడ్డి, వెంగళ్‌రావ్, జనార్థన్‌రెడ్డి ఇలా, కడాన రాజశేఖర్‌రెడ్డి, వీళ్లందరితో కూడా ఫైట్ చేశాం. అధ్యక్షా, నేను మొన్న కూడా చెప్పాను. ఫస్ట్ టైం మీరు ఒకసారి ఆలోచిస్తే ఆంధ్రప్రదేశ్ నుంచి నేరుగా ప్రజల నుంచి ఎన్నికైన వారు పార్టీ పేరు చెప్పకుండా దిల్లీ పేరు చెప్పి చేసుకున్నారు గానీ, మొదటిసారిగా ఒక పార్టీ పెట్టి 9 నెలల్లో చరిత్ర సృష్టించి ప్రజలతో నేరుగా ఎన్నికైన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావుగారు. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**సా.5.00**

ఆ తరవాత ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ నేను అయ్యాను కాబట్టి నాకు బాధ్యత ఉంటుంది. ఇంతకు ముందు మా ప్రభుత్వంలో అధ్యక్ష స్థానంలో రామకృష్ణుడుగారు ఉన్నారు. అప్పుడు వారు ఏవిధంగా ప్రవర్తించారో మనమందరం చూశాం. విలువలతో కూడిన విధానాలతో వారు సభాపతిగా వ్యవహరించారు. శాసనసభలో ఎప్పుడు కూడా వ్యక్తులు ముఖ్యం కాదు. రాజ్యాంగపరంగా కొన్ని వ్యవస్థలుంటాయి. మెజారిటీ శాసనసభ్యులున్న పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుంది. అదే విధంగా మెజారిటీ వ్యక్తులు ఎన్నుకున్నవారే స్పీకర్‌గా వ్యవహరిస్తారు. అప్పుడే ఈ సభ హుందాగా నడవడానికి ప్రయత్నం చేస్తారు. గతంలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలాసార్లు మైకు ఇవ్వలేదు. మైక్ కోసం పోరాడి అలసిపోయాం కానీ, సభను వదలిపెట్టి ఎప్పుడూ వెళ్లలేదు. కానీ ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడిని బీఏసీకి పిలిస్తే రారు. నేను గానీ, ఎన్టీ రామారావుగానీ తరవాత రాజశేఖరరెడ్డిగారు గానీ ప్రతిపక్ష నాయకులుగా ఉనన్నప్పుడు బీఏసీ మీటింగ్ ఉంటే తప్పనిసరిగా హాజరయ్యేవారం. అలాంటిది ప్రస్తుతం బీఏసీ మీటింగ్ పెడితే మేం ప్రతిపక్ష నాయకులుగా వెళ్లాం కానీ ఇదేమి వితండవాదం. బీఏసీ సమావేశానికి హాజరు కారు. ఇంతకు ముందు భారతీయ జనతా పార్టీ సభాపక్ష నాయకులు మాట్లాడుతూ అమరావతి అంటే ఇంద్రుని రాజధాని, దేవతలు ఉండే స్థానం అన్నారు. గత సంవత్సరం ఆగష్టులో కృష్ణా పుష్కరాలు జరిగాయి. పుష్కరం జరిగినప్పుడు.. దేవతలు ఏ నదిలో అయినా సంవత్సరం ఉంటారు. ఆ తరవాత మరో నదిలోకి వెళతారు. అంతకు ముందు గోదావరి పుష్కరాలు జరిగాయి. గత సంవత్సరం కృష్ణా పుష్కరాలు జరిగాయి. పురాణాల నుంచి దేవతలకు రాక్షసులతో ఇబ్బంది తప్పలేదు. కాబట్టి ప్రస్తుతం నాకు కూడా తప్పడంలేదు. బీఏసీ సమావేశాలకు హాజరు కారు. వారికున్న అనుభవం ఏమిటి? మొట్టమొదటిసారి శాసనసభకు ఎన్నికైనారు. అంతకు ముందు కనీసం సర్పంచ్‌గా కూడా ఎన్నిక కాలేదు. వారికి నేర్చుకోవాలనే ధ్యాస కూడా లేదు. స్పీకర్‌కు అడ్డంగా ఎప్పుడైనా, ఎవరైనా గతంలో వ్యవహరించారా? స్పీకర్‌కు అడ్డంగా ప్లకార్డులు పెట్టినట్లు చరిత్రలో ఎక్కడా లేదు. చాలాసార్లు శాసనసభలో చూశాను. కోపం ఉంటే సభ్యులు మాట్లాడుకుంటారు. ప్రభుత్వం, ప్రతిపక్షం ఉంటుంది తప్ప, వారు నూతన సంప్రదాయాలు కాదు, ఎన్నో విచిత్రమైన సంప్రదాయాలు తెచ్చారు.

ఇటీవల శాసనసభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డిగారు చనిపోతే కనీసం సంతాప తీర్మానంలో కూడా వారు పాల్గొనలేదు. ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖరరెడ్డిగారు చనిపోతే నేను వెళ్లాను. వారు ముఖ్యమంత్రిగా, నేను ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా ఉండి వారితో సభలో హోరాహోరీగా పోరాడాను. వారు చనిపోయే ముందు రోజు నా అంతు చూస్తానని అప్పటి ముఖ్యమంత్రి అంటే, నన్ను ఏమీ చేయలేరు, మీరేమీ గొప్ప నాయకులు కాదని, మీవల్ల కాదని నేను చెప్పాను. అలాంటిది ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ గల్లంతు అయిందని తెలిసినపుడు వెంటనే కేంద్ర రక్షణ మంత్రిగారికి ఫోన్‌చేసి రాత్రి సమయాల్లో కూడా గల్లంతైన హెలికాప్టర్‌ను వెతకడానికి పంపించమని కోరాను. ప్రమాదంలో తప్పిపోయి, గాయాలపాలై ఉంటే వెంటనే రక్షించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి రాత్రి సమయంలో గాలింపు చర్యలకు తీసుకోమని నేను కోరాను. అది మన సంస్కృతి. ప్రతిపక్షసభ్యులు సభకు ఆలస్యంగా రావడం వారికి ఆనవాయితీ.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం వీలు కాదని, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్రం చెప్పింది. ప్రత్యేక ప్యాకేజీకి, ప్రత్యేక హోదాకు వ్యత్యాసంఏమిటి? పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత వెంటనే తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం కలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్టు ఒక వరం. అలాంటి ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ప్రత్యేక హోదాలో వచ్చే అన్ని ప్రయోజనాలను ప్రత్యేక ప్యాకేజీ రూపంలో ఇస్తున్నారు. దానివలన మనకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ఆడిగాను. మాకు తెలియకపోతే మీరు తెలియజేయండి, ఇంకా అదనంగా ఏమి వస్తాయో చెబితే, డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా ఇస్తే నేను కూడా పోరాటం చేసి సాధిస్తానని చెబితే, ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఆరోజు ఏమి చేశారో చివరివరకు మీరు చూశారు. సభ నుంచి బయటికి వెళ్లి మరలా వచ్చి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇదెక్కడి న్యాయమో నాకు అర్థం కావడంలేదు. ఇంకొక పక్క "అంతర్జాతీయ జల దినోత్సవం" నాడు ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చింది కాబట్టి సంప్రదాయం ప్రకారం ఏవిధంగా నీటి ఎద్దడిని ఎదుర్కోవాలి, ప్రజలలో చైతన్యం ఎలా కలిగించాలని, స్ఫూర్తి తేవాలని అంతర్జాతీయ జలదినోత్సవం నాడు సభలో తీర్మానం కోసం ప్రకటన చేస్తే ఆ చర్చలో కూడా వారు పాల్గొనలేరు. ఎవరి మీద కోపమో గానీ ఆరోజు కూడా సభనుంచి బయటికి వెళ్లారు. వారు సభనుంచి వెళ్లిన తరవాత మనం సభలో తీర్మానం చేసి, సభ్యులందరం ప్రతిజ్ఞ కూడా చేసిన తరవాత ప్రతిపక్ష సభ్యులు సభలోకి వచ్చారు. అపుడు విష్ణుకుమార్‌రాజుగారు ప్రతిపక్షసభ్యులు కూడా వచ్చారు కాబట్టి వారు కూడా ప్రతిజ్ఞ తీసుకుంటారేమోనని అన్నారు. ఇంత తక్కువ సమయంలో వారిలో పరివర్తన వస్తే మంచిదే, కాబట్టి వారు వస్తే తప్పకుండా చేద్దామని మరలా ప్రమాణం చేపించాను. సభాపతిగా తమరు కూడా మీ స్థానం నుంచి లేచి ప్రతిజ్ఞ చేయాలని చెబితే సభ్యులందరూ అటెన్షన్‌గా ఉండి లేచి నిలబడాలి, సభాధ్యక్ష స్థానానికి గౌరవమివ్వాలి. కానీ మీరు ప్రమాణం చేస్తుంటే వారు తమ స్థానాలలో కూర్చొనే ఉన్నారు. దీనిని ఏవిధంగా అన్వయించాలో నాకు అర్థం కావడంలేదు.

ఆ తరవాత అగ్రిగోల్డ్ వ్యవహారం లేవనెత్తారు. అగ్రిగోల్డ్ కుంభకోణం మా ప్రభుత్వంలో జరగలేదు, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. గడిచిన ప్రభుత్వంలో జరిగిన దోషులను వదలిపెట్టే పరిస్థితి, ప్రసక్తి లేదు. మొత్తం పైసలతో సహా వసూలు చేసి మరలా డిపాజిట్‌దార్లకు ఇప్పిస్తానని చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాను. ప్రతిసారీ మంత్రిమండలి సమావేశంలో అగ్రిగోల్డ్ విషయం చర్చిస్తున్నాం. మొట్టమొదటిసారిగా ఇతరులు చేసిన తప్పిదాలకు ప్రభుత్వం బాధ్యతగా భావించి మానవతా కోణంలో ఆలోచించి బాధితులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం. అయినా కూడా ప్రభుత్వంపై, మంత్రి పుల్లారావుపైె ఆరోపణలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి పుల్లారావు గారు మాట్లాడుతూ దీనిపై సభా సంఘం వేయడానికి కూడా తనకు అభ్యంతరం  లేదని చెప్పారు. కానీ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ సభా సంఘంలో అధికారపక్షం వారే ఎక్కువ మంది సభ్యులుగా ఉంటారు కాబట్టి వాస్తవాలు బయటికి రావు, జుడిషియల్ విచారణ కావాలని పోడియం వద్దకు వచ్చి చాలా గొడవ చేశారు. దానికి కూడా మాకు అభ్యంతరం లేదని, దానిని ఎస్టాబ్లిష్ చేయడానికి జుడిషియల్ విచారణకు వేస్తానంటే కూడా సభ నుంచి మరలా బయటికి వెళ్లారు. మడమ తిప్పమన్నారు, మాట తప్పనన్నారు, మాది పెద్ద వంశమని చెప్పారు. కానీ మరలా బయటికి వెళ్లారు, పలాయన మంత్రం పాటించారు. అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేసినట్లు వారు కూడా బోర్డు తిప్పేశారు.

ఎవరైనా శాసనసభ్యులుగా ఈ సభలో ఒక మాట చెప్పిన తరవాత, సవాలు విసిరిన తరవాత ఆ సవాలుకు నిలబడాలంటే ధైర్యం కావాలి, మానసిక స్థైర్యం కావాలి. తప్పు చేయకపోతే, సరైనది అయితే మీకు నిలబడే మనస్తత్వం ఉంటే తప్ప సాధ్యం కాదు. నిన్న కూడా మీరు సభలో చూశారు. ముందు ప్రతిపక్ష నాయకుడు రాలేదు. నేనొకటే ఆలోచించాను. విజయవాడలో జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఒక సంఘటన జరిగింది. వెంటనే ఆ విషయం నా దృష్టికి వచ్చింది. ఆదివారం అయినా పార్లమెంటు సభ్యుడిని, శాసనపరిషత్ సభ్యుడిని, శాసనసభ్యుడిని రమ్మని చెప్పాను. ఆ విషయం గురించి విజయవాడ పోలీసు కమీషనర్‌తో కూడా మాట్లాడి ఏమి జరిగిందో కనుక్కొన్నాను. వారు వచ్చిన తరవాత వారు తమ వాదన వినిపించబోతే, మీరు ఏమీ చెప్పవద్దు, అక్కడేమైనా జరిగితే నాకు చెప్పాలి గానీ మీ ఇష్టప్రకారం గొడవ చేయడానికి వీలులేదని, మీరు చేసినది తప్పు అని చెప్పి, నిర్ద్వందంగా ఖండించి వెంటనే రవాణా శాఖ కమీషనర్ వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పమని వారిని హెచ్చరించి పంపించాను. నేను బాధ్యత కలిగిన వ్యక్తిని కాబట్టి అలా సమస్యలు వచ్చినపుడు వెంటనే పరిష్కరించాలి. నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను, తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కూడా ఉన్నాను. ప్రజలకు నా మీద నమ్మకముంది. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తానని చెబితే  నా మీద నమ్మకంతో ఓట్లు వేసి నన్ను గెలిపించారు. ముఖ్యమంత్రిగా రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానని, సుపరిపాలనను, నీతివంతమైన పాలనను అందిస్తానని ప్రమాణ స్వీకారం కూడా చేశాను. ఆ విధంగా ముందుకు వెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కుటుంబ పెద్దగా నాకుంది. మా పార్టీకి చెందిన వారు తప్పు చేస్తే తప్పు చేసినవారు ఎంత పెద్దవారైనా సరే వారు చేసిన తప్పు అని చెప్పి, అలా తప్పు చేసినందుకు కరెక్ట్ చేసుకోమని

చెబుతాను. తప్పుచేసినవారు తమకు తాము కరెక్ట్ చేసుకోకపోతే వారిని దండించే ధైర్యం, వారిని కరెక్ట్ చేసే మనస్తత్వం నాకుందని మా పార్టీ వారందరికీ చెప్పాను. ఆ విషయం అంతటితో సద్దుమణిగితే నిన్న వారు సభలోకి వచ్చి గొడవ చేస్తున్నారు. ఈ సభలో గొడవ చేసిన తరవాత బయటికివెళ్లి శాసనసభ ప్రాంగణంలోనే ధర్నా చేశారు. వారు ఎక్కడికి వెళుతున్నారో నాకు అర్థం కావడంలేదు. శాసనసభ ప్రాంగణం మీ పరిధిలో ఉంది కాబట్టి మీరే చూసుకొంటారని నేను గమ్మున్నున్నాను.

**5.10 pm**

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మా పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్లారు. మీరు పోలీస్ స్టేషన్‌కు ఎందుకు తీసుకు వెళ్లారని నేను అడిగాను. ఆయన పక్కన కూర్చుంటే కూర్చోనీ నష్టమేంటి అని చెప్పాను. మరలా వచ్చారు. అంతకు ముందు ప్రతిపక్ష నాయకుడు సభలోకి రాలేదు. వాళ్లందరూ బాగున్నారు. అతను వచ్చాడు. అక్కడ నుంచి ఇంక గొడవ చేశారు. ఇదంతా ఎక్కడిదో నాకైతే ఇప్పటికి కూడా అర్థం కాలేదు. నిన్న 12 బిల్లులు, ఈరోజు అప్రాప్రియేషన్‌తో కలిపి 8 బిల్లులు, నిన్న డిమాండ్స్, వీటన్నింటి మీద మాట్లాడటానికి అధ్యక్షా, ప్రతిపక్షానికి ఇదొక అవకాశం కాదా? మీరు ఏ విషయం చెప్పాలన్నా చెప్పొచ్చు కదా? ఈరోజు మీరు తీసుకు వచ్చిన సబ్జెక్టు ఏమిటి? నారాయణ ఇనిస్టిట్యూట్‌లో ఏదో జరిగింది. దీంట్లో ఏమి జరిగింది? తప్పనిసరిగా ఎవరు తప్పు చేసినా రాగద్వేషాలకు అతీతంగా నేను వ్యవహరిస్తాను. Demonstrate effect లో తప్పు చేసిన వాళ్లను శిక్షిస్తాను. No second question.

అధ్యక్షా, గత 25వ తేదీన నారాయణ స్కూలు, ధనలక్ష్మీపురం, నెల్లూరు, sequence of incident, వాళ్లిచ్చిన లెటర్ కూడా అదే. ఆ లెటర్‌ను పట్టుకునే మాట్లాడుతున్నారు.(ప్రతిపక్షం) ఉదయం 10.35 గం.లకు సాక్షి రిపోర్టరు వాట్సాప్‌లో క్వశ్చన్ పేపరు వచ్చిందని డి.ఇ.ఒ.కి ఒక మెసేజ్ పంపించారు. ఆ మెసేజ్ పంపించగానే డి.ఇ.ఒ. దాంట్లో చూస్తే లావణ్య అనే పేరు కనబడింది. ఆ ఎగ్జామ్ సెంటరులో లావణ్య అనే పేరుతో ఎవరున్నారో మొత్తం వెరిఫై చేశారు. ఉదయం 10.35 గం.లకు మెసేజ్ పంపించారు, 11.15 గం.లకు దీనిని డి.జి. ఎగ్జామినేషన్స్‌కి రిఫర్ చేశారు. D.G., Examinations డిస్ట్రిక్ట్ కోడ్, నేమ్స్ అన్నీ చూసుకుని ఏ సెంటరులో ఉన్నారో వాళ్లని ఐడెంటిఫై చేశారు. ఉదయం 11.52 ని.లకు flying squad ఆ సెంటర్‌కు చేరుకున్నారు. మ.12.30 గం.లకు డిస్ట్రిక్ట్ లెవల్ అబ్‌జర్వర్ కూడా అక్కడకు రీచ్ అయ్యారు. అక్కడి నుంచి ఎగ్జామిన్ చేసి, వాళ్లు ఒక లెటర్ కూడా తయారు చేసి Commissioner of School Education కి పంపించారు. దాని ప్రకారం చూస్తే The District Educational Officer received a photo copy of the General Science Paper-1 English medium through Watsapp from phone number 9884656986, which belongs to Sakshi TV reporter by name Amar. By that time, i.e. 10.25 am, the District Educational Officer, SPSR Nellore District was visiting Z.P. High School, Vavilla. Thereafter, immediately the matter was already brought to the notice of Commissioner of School Education, A.P. Amaravathi, Director of Government Examinations, A.P., Hyderabad and as well as to District Collector over phone. ఇక్కడ నుంచి పంపించి ఆ సిగ్నేచర్ ఎవరిది అని వెరిఫై చేస్తే "లావ" అనే పేరు ఉన్నప్పుడు నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా వెరిఫై చేస్తే లావణ్య అనే పేరు చూసి ఆ ఇన్విజిలేటర్ నారాయణ హైస్కూలు, ధనలక్ష్మీపురం, నెల్లూరుకు సంబంధించిన

వ్యక్తిగా ఐడెంటిఫై చేసి వెంటనే అక్కడకు వెళ్లి వాళ్లను వెరిఫై చేయమన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ పి.చెంచురెడ్డి హెడ్ మాస్టర్ అతన్ని ఇన్‌స్ట్రక్ట్ చేసి, నాగేశ్వరరావు flying squad నంబరు అని చెప్పి పేర్లు కూడా దీంట్లో వచ్చాయి. అనుదీపిక, కమలేష్ కుమార్, అరవింద్, హారిక, శ్రీధర్, రమ్య వీళ్ల పేర్లున్నాయి. వీళ్లందరినీ వెరిఫై చేసి నిర్ధారించ మంటే, within no time, confirmation లో రూము నెం.7 లో వీళ్లున్నారు. వీళ్లు పరీక్షలు రాస్తున్నారని చెప్పడం, అక్కడి నుంచి State Observer అక్కడకి నేరుగా ఆరోజే వెళ్లిపోవడం, ఆయన వెళ్లిన కొంత సమయానికి డి.ఇ.ఓ. అక్కడకు చేరుకోవడం, ఏమేమి జరిగాయో అవన్నీ వెరిఫై చేశారు. అక్కడ మహేష్ అని ఒక ఇన్విజిలేటర్ ఉన్నాడు. ఆ రూము నెం.7 ఇన్విజిలేటర్ మహేష్. ఇక్కడ సభ్యులందరూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. మామూలుగా డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసులో ఈ పేపర్లన్నీ ఉంటాయి. పోలీసు ఎస్కార్ట్ ఉంటుంది. పోలీసు ఎస్కార్ట్‌తో రెండు గంటల ముందు ఆ స్కూలుకి పేపర్లు వెళతాయి. అక్కడ 144 సెక్షన్ కూడా ఉంటుంది. 15 నిమిషాల ముందు మాత్రమే ప్రశ్నా పత్రం ఓపెన్ చేస్తారు. ఉదయం 9.30 గం.లకు పరీక్ష అంటే 15 నిమిషాలు ముందు 9.15 గం.లకు ఓపెన్ చేస్తారు. జంబ్లింగ్ విధానం ఉంది. అంటే ఏ స్టూడెంట్ ఎక్కడకు వెళ్లాలో వాళ్లకు ఛాయిస్ లేదు. ఆ స్కూలు నారాయణది కాదు. కానీ ఆ స్కూలులో నారాయణకు సంబంధించిన ఫ్యాన్లు ఉండొచ్చు గానీ, ఇన్విజిలేటర్లందరూ బయటి వాళ్లు. అదే విధంగా జంబ్లింగ్ సిస్టమ్ పెట్టి సిసి కెమెరాలను కూడా సెన్సిటివ్ ప్రదేశాల్లో పెట్టి మొత్తం కండక్ట్ చేస్తారు. అది ప్రొసీజర్. అదంతా చేసిన తరువాత అక్కడ మహేష్ అనే వ్యక్తి ఆ స్కూలులో invigilator in Room No.7. అన్నీ ఎంక్వైరీ చేసిన తరువాత అక్కడ జరిగిందేమంటే, 9.25 గం.లకు ఇవన్నీ చేస్తే, అక్కడ ప్రవీణ్ అనే వాటర్ బాయ్ ఉన్నాడు. అతను అందరికీ నీళ్లిస్తున్నాడు. మహేష్ అనే అతను ప్రవీణ్‌ని చూశాడు. అతన్ని చూసినప్పుడు నీళ్లిస్తున్న నెపంతో ఒక ఫోన్‌లో ఫొటో తీసుకోవడానికి ప్రయత్నం చేశాడు. ఫొటో తీసుకుంటున్నప్పుడు నేను అడిగాను. అడిగిన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయిన తరువాత నేను పై వాళ్లకు రిపోర్టు చేశాను అని ఒకసారి చెప్పాడు. కానీ గట్టిగా అడిగితే లేదు లేదు ఇప్పుడే రిపోర్టు చేస్తున్నాను అని చెప్పే పరిస్థితికి వచ్చాడు. అది విన్న తరువాత డి.ఇ.ఓ., స్టేట్ అబ్‌జర్వర్ ఇద్దరూ అక్కడకు వచ్చిన తరువాత ఎవరైతే మహేష్ ఇన్విజిలేటర్ ఉన్నాడో, లాంగ్వేజీ పండిట్, జెడ్‌పి స్కూలు, ఏడూరు who acted as invigilator in Room No.7, Narayana High School, Dhanalaxmipuram. అతన్ని వెంటనే సర్వీసు నుంచి సస్పెండ్ చేశారు. అతన్ని ఇన్విజిలేషన్ డ్యూటీ నుంచి తీసేశారు. అప్పటి వరకు ఎవరెవరు మాట్లాడారోనని అతని మొబైల్ ఫోనుని సీజ్ చేశారు. ప్రవీణ్ అనే వ్యక్తి మొబైల్ ఫోను కూడా సీజ్ చేశారు. వాట్సప్ అన్నీ సీజ్ చేశారు. అక్కడ ఓవరాల్‌గా సూపర్‌వైజ్ చేయడానికి Chief Superintendent on Departmental Officer on the said exam, who is on duty అతన్ని కూడా డ్యూటీ నుంచి తీసేశారు. మొత్తం ఆ సెంటరులో ఇద్దరు సూపర్‌వైజర్లు, 13 మంది ఇన్విజిలేటర్లున్నారు. వీళ్లిద్దరి పైన యాక్షన్ తీసుకుని ఈ కేసు ఎస్పీకి కూడా రిఫర్ చేసి ఆ రిపోర్టుని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి పంపించారు. ఇదీ జరిగింది. It is under investigation.

అధ్యక్షా, నేను మీకు ఒకటే హామీ ఇస్తున్నాను. ఈరోజున ఎవరు తప్పు చేసినా, అది ఫ్యాన్ కావచ్చు, సూపర్‌వైజర్ కావచ్చు, పిల్లల జీవితాలతో ఎవరు ఆడుకోవాలన్నా "ఖబడ్దార్" జాగ్రత్తగా ఉండండి. ఈ ప్రభుత్వం వదిలి పెట్టే పరిస్థితి ఉండదు. అంతకు ముందు కూడా చిన్న సంఘటనలు జరిగాయి. ఆ సంఘటనలు కూడా మీరు చూస్తే it is not a leakage, but malpractice. ఒకసారి చూసుకుని ఉ.9.30 కి పేపరు ఓపెన్ చేసినప్పుడు ఇతను ఫొటో తీసుకుని, వాట్సప్‌లో పంపించి..... అది కూడా నాకు అనుమానం ఉంది. ఉదయం 9.25 గం.లకు

అతను ఫొటో తీసుకుంటే, ఉదయం 9.25 గం.లకు పంపిస్తే, ఉదయం 10.25 గం.లకు సాక్షి రిపోర్టర్ మరలా డి.ఇ.ఒ.కు పంపించాడు. It is very interesting. కో ఇన్సిడెన్సా లేకుంటే దీంట్లో కూడా ఏమైనా conspiracy ఉందా? నేరస్తులు ఏమైనా చేయవచ్చు. అక్కడి నుంచి మావాళ్లు prompt గా యాక్షన్ చేశారు. ఇంత వరకూ చూస్తే 2005 లో 405, 2006 లో 254, 2007 లో 245, 2008 లో 207, 2009 లో 427, 2010 లో 518, 2011 లో 226, 2012 లో 193, 2013 లో 123, 2014 లో 194, 2015లో 183, 2016 లో 74, 17వ తేదీ నుంచి నిన్నటి వరకూ చూస్తే 41 జరిగాయి. అది కూడా జరగడానికి వీలు లేదు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను.

**5.20 pm**

ఎవ్వరైనా సరే పిల్లలకు ఇబ్బంది కలిగించే పని, పిల్లల మనోభావాన్ని దెబ్బతీసే పని, వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే పరిస్థితికి వస్తే మాత్రం చాలా ఫర్మ్‌గా ఉంటాం, కఠినంగా వ్యవహరిస్తాం. ఈ కేసు విషయంలో కూడా నిన్న మోర్నింగ్ నా నోటీసుకు వచ్చిన వెంటనే చెప్పాను, చాలా స్పష్టంగా యాక్షన్ తీసుకుంటాము, థరో ఎంక్వైరీ చేస్తాం, ఎవరైనా సరే.. ఇదే కాదు, మరొక్కసారి చెబుతున్నాను, రాష్ట్రంలో ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరైనా, తప్పుడు పనులు చేస్తే వాళ్లను ఉపేక్షించే సమస్య లేదు. కఠినాతికఠినంగా వ్యవహరిస్తామని మీకు హామీనిస్తున్నాను. ఈ కేసు విషయంలో కూడా వెంటనే అతన్ని కస్టడిలోకి తీసుకోమన్నాం, పూర్తి ఎంక్వైరీ చేయమన్నాం, టెలిఫోన్స్ ఇవన్నీ ఎస్టాబ్లిష్ చేయమన్నాం. ఎస్టాబ్లిష్ చేసి ఎక్కడ తప్పు జరిగినా ఉపేక్షించే పరిస్థితి లేదు. ఒక నీళ్లు పోసే అబ్బాయికి, వాటర్ బోయ్‌కి, ఫోన్ తీసుకోవాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? తీసుకున్న తర్వాత నేరుగా సాక్షి రిపోర్టర్‌కే ఎందుకు పోవాల్సి వచ్చింది. అతను నారాయణ ఇనిస్టిట్యూట్‌లో పని చేస్తున్నాడు, అది కూడా చెబుతున్నాను. నారాయణ ఇనిస్టిట్యూట్‌లో పని చేసే వ్యక్తికి, అక్కడ స్టూడెంట్స్ లేరు. అది కూడా దీనిని అప్రతిష్టపాలు చేయడానికి చేశారా? లేక నిజంగానే దీంట్లో conspiracy ఉందా? తొమ్మిది గంటల ఇరవై ఐదు నిమిషాలకు పంపిస్తే పిల్లలందరూ స్కూల్లో ఉండరు, ఎక్కడెక్కడో పరీక్ష హాల్లో ఉంటారు. పరీక్షా హాల్లో ఉన్నప్పుడు ప్రిపరేషన్‌కి కూడా టైమ్ ఉండదు. తప్పుడు విధానం ఏదైనా తప్పే. అతనికి అంత ధైర్యం ఎలా వచ్చింది? ఆ మహేష్ అనే వ్యక్తి ఇన్విజిలేటర్‌గా ఉండి, అప్రమత్తంగా ఉండాల్సిన వ్యక్తి, అతను ఫొటో తీస్తున్నాడంటే ఎందుకు సైలెంట్‌గా ఉన్నాడు? వెళ్లిపోయినా కూడా ఎంత అప్రమత్తంగా ఉండాలి? అతన్ని అప్పుడే తీసుకొచ్చి పోలీసులకు ఎందుకు అప్పగించలేదు? ఇవన్నీ కూడా రేపు ఇన్వెస్టిగేషన్‌లో తేలాల్సిన అవసరం ఉంది. ఒదిలిపెట్టే సమస్య లేదు. అదే సమయంలో మరొకళ్లకు రాకుండా సాక్షి రిపోర్టర్‌కే ఎందుకు వచ్చాయి? నాలుగు రోజుల నుంచి గమ్మునుండి ఈరోజే, అప్రాప్రియేషన్ బిల్లు సభలో ప్రవేశపెట్టే రోజునే ఎందుకు తీసుకొచ్చారు? ఇక్కడ నుంచి ఆయనకెట్లా వాట్సప్ వెళ్లింది? ఇవన్నీ చాలా తమాషాగా ఉంది. నిన్న ఇక్కడ కూర్చొని వీళ్లంటారు.. నేనేదో సెటిల్‌మెంటు చేశానని. నేనేమి సెటిల్‌మెంటు చేశాను. ఒక బాధ్యత కలిగిన కుటుంబ పెద్దగా, మా ఎమ్మెల్యేలకు నేను ఒక్కటే చెప్పాను. నేను ఒక్కడ్నే క్రమశిక్షణతో ఉంటే లాభం లేదు, మీరు కూడా క్రమశిక్షణతో ఉండాలి. అధికారులు ఎవరైనా తప్పు చేస్తే, నా దృష్టికి తీసుకురావాలి తప్ప మీ

ఇష్ట ప్రకారం చేయడానికి వీల్లేదని, అన్-కండీషనల్‌గా వీళ్లను పంపించి ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ఆఫీసులో apology చెప్పించాను. అది నా సంస్కృతి, నా పట్టుదల, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణనదని మరొొక్కసారి తెలియజేస్తున్నాను. నిన్న ఇక్కడ మీరు చూశారు. ఒకాయన గోడ దూకుతాడు. నాకు అర్థం కాలేదు. ఎమ్మెల్యేలు... ఎమ్మెల్యే గోడ దూకడమేమిటి?

**శ్రీ నిమ్మకాయల చినరాజప్ప :** (మైకు లేకుండా) గోడ కాదు సార్ గేటు.

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు:** గేటా.. గేటు, గోడా రెండు ఒక్కటే. ఐరన్ గ్రిల్ పెడితే గేటు అవుతుంది, లేకపోతే గోడౌతుంది. ఇంకోప్రక్క మొన్న మీరు చూస్తే విశాఖపట్నంలో పోలీసులను బెదిరిస్తారు. నిన్న కలెక్టర్‌ని బెదిరిస్తారు. ఇంకోప్రక్క మీరు చూస్తే, వాళ్ల ఇష్ట ప్రకారం బిహేవ్ చేస్తూ.. నేను ఒకటే చెబుతున్నాను, ఈ రాష్ట్రంలో క్రమశిక్షణ రావాలి. తిరుపతి ఎయిర్‌పోర్టులో మీ ఇష్ట ప్రకారం అక్కడ ఎయిర్‌పోర్టు మేనేజర్ మీద దౌర్జన్యం చేస్తారు. అంటే మీరు దౌర్జన్యం చేస్తుంటే చూస్తుండాలి, చట్టం అందరికీ ఒక్కటే, ప్రతిపక్షానికి ఎక్స్‌ట్రా ప్రివిలేజెస్ ఏమీ లేవు, రూలింగ్ పార్టీలో ఉండే నాయకులకు ఇంకా ఎక్స్‌ట్రా ప్రివిలేజెస్ ఏమి ఉండవు. చట్టం ముందు అందరం సమానమే. అధికార యంత్రాగాన్ని గౌరవించాల్సిన అవసరం ఉంది. ఏదైనా ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎక్కడికక్కడ పనులు చేయించుకోవాలి తప్ప, బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం, లేకపోతే రౌడీయిజం చేయడం ఈ రాష్ట్రంలో జరగదు. తునిలో ఏమి జరిగింది అధ్యక్ష? దానిని కూడా సపోర్టు చేసే పరిస్థితికి వచ్చారు. వీళ్ల ఇష్ట ప్రకారం ఆడారు. అదే మాదిరిగా రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇష్యూని అతలాకుతలం చేయాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు, ఈ ఆటలు సాగవు. అందుకని మనమందరం ఒకటే గుర్తు పెట్టుకోవాలి, బాధ్యత చాలా అవసరం. అదే సమయంలో ఇలాంటి ప్రతిపక్షం ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ బాధ్యతగా ఉండాలి. నేను ఇప్పుడు చూశాను, ఈ సమయంలో ఇక్కడికి వచ్చినప్పుడు, ఇది మాములు బిల్లు సరే గమ్మునకూర్చొని వెళదామని నేను అనుకున్నాను, లోపలికొస్తే ఇయర్ ఫోన్స్ పెట్టుకొని వినే పరిస్థితి. ఏమిటీ ఈ దౌర్భాగ్యం? ప్రశాంతమైన వాతావరణంలో ఇయర్ ఫోన్స్ పెట్టుకొని వినే పరిస్థితి వస్తుందంటే, ప్రతి ఒక్కరూ.. ఒక్కొక్కసారి వినీ.. వినీ.. చాలా విసుగు, బాధ. ఆ స్లొగన్స్ ఏమిటి? ఆ మాటలేమిటి? అవన్నీ విన్న తర్వాత ఎవరికైనా మనస్సు బాధేస్తుంది. అయినా కూడా మనం ఓపిక పట్టాల్సిన అవసరం ఉంది. ఈరోజు లాస్ట్‌లో నేను చూశాను, ఎందుకు పోతున్నారో తెలియదు, ఎప్పుడొస్తారో తెలియదు, ఏమి మాట్లాడతారో తెలియదు, ఎప్పుడు పోతారో తెలియదు. వాక్-అవుట్, వాక్-ఇన్, సబ్జెక్ట్ తెలియదు. ఇదెక్కడి దౌర్భాగ్యం అధ్యక్ష? ఎంతో మందిని నేను ఫేస్ చేశాను, చాలా మందిని చూశాను, అవన్నీ నేను మాట్లాడదల్చుకోలేదు. అందుకే నాకు అనిపిస్తుంది, వాళ్లలో ఏ లోపం ఉందో నాకైతే అర్థం కావడం లేదు. వాళ్ల నాయకుడ్ని చూస్తే, వెల్‌లోకి వస్తారు, అదే పనిగా అరుస్తారు, మనల్ని చూసి ఇంకా రెచ్చిపోతారు, ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి అపోజిషన్ పార్టీ వల్ల ఎంత ఇబ్బందిపడుతున్నాం. మా శాసనసభా వ్యవహారాల మంత్రి గారు చెప్పినట్లు రూ.114 కోట్లను మనం ఖర్చు పెడుతున్నాం. ఒక రోజుకు రూ.31,33,849లు, ఒక గంటకు రూ.6,26,770లు, ఒక నిమిషానికి రూ.10,446లు

అసెంబ్లీ మరియు కౌన్సిల్‌కి కలిపి. ఒక నిమిషానికి రూ.7 వేలు అసెంబ్లీకి, రూ.3 వేలు కౌన్సిల్‌కి ఖర్చవుతుంది. నేను ఇక్కడికి వచ్చి ఇది కూడా సమాధానం చెబుదాం, అప్రాప్రియేన్ బిల్లు సందర్భంగా మీరు ఏదైనా అడగొచ్చు. అది కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేను రెడీ అయి వచ్చాను. సంబంధిత శాఖామంత్రి దిల్లీ వెళ్లితే అది కూడా సమాధానం చెప్పడానికి నేను వస్తే, కనీసం వినే ఓపిక, అడిగే చాకచక్యం మీకు లేకపోతే ఏం చెప్పాలి. సమాధానం ఏ విధంగా రాబట్టాలో, రాబట్టే పరిస్థితి కూడా లేకుండాపోవడం చాలా బాధేస్తుంది. అల్టిమేట్‌గా, అప్రాప్రియేషన్‌లో ఈ ప్రభుత్వం, సంక్షేమాన్ని అభివృద్ధిని రెండింటినీ బ్యాలెన్స్ చేస్తాము. అదే సమయంలో మీరొక్కసారి చూస్తే, ఈ సారి మా బడ్జెట్‌లో ఇవన్నీ పెట్టడమే కాకుండా, రెండు ఇంపార్టెంటు కొటేషన్స్‌ని కూడా మేము స్ఫూర్తిగా తీసుకున్నాం. ఆ రెండు కొటేషన్స్‌ని చూసినప్పుడు, మొదటి కొటేషన్ :

In the Governor's Address, this is a philosophy. I feel proud to read this "Let me reiterate that my Government is committed towards fulfilling all its promises. My Government's continuous endeavour is to ensure that fruits of development reach the last person in the last row and make the State of Andhra Pradesh a healthy, inclusive, peaceful, progressive, prosperous, globally competitive and a happy State."

రెండవ కొటేషన్, ఇది స్వామి వివేకానంద గారి కొటేషన్, నాకు బాగా నచ్చిన కొటేషన్ ఇది. మా ఫైనాన్స్ మినిస్టర్ గారు బడ్జెట్ బుక్‌లో చివరిలో పొందుపరచిన కొటేషన్. "మనమిలా ఉంటున్నామంటే అందుకు, మనమెట్లా రూపొందాలనుకుంటున్నామో అందుకు కూడా మనమే బాధ్యులం. మనల్ని తీర్చిదిద్దుకునే శక్తి మనచేతుల్లోనే ఉంది. ఇప్పుడు మనమిట్లా ఉన్నదానికి గతంలో మనం చేపట్టిన పనులే కారణం. కాబట్టి మనం మన భవిష్యత్తులో ఎలా ఉండబోతామో మన ప్రస్తుత ప్రణాళికలే నిర్ణయిస్తాయి. అందువల్ల మనమెట్లాంటి కృషి చేపట్టాలో మనం తెలుసుకొని తీరాలి."

**5.30 p.m.,**

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)**: అంటే, ఈరోజున మనం ఉండే స్థాయికి మనం చేసిన కర్మే, కారణ కర్మ ఫలితాలు కారణం. మనకు శక్తిసామర్థ్యాలున్నాయి. ఏది కావాలంటే అది సాధించగల్గుతాం. మనం భవిష్యత్తులో ఏ విధంగా ఉండాలనుకుంటే అలాంటి కార్యక్రమాలు ఇప్పుడే చేపట్టవల్సిన అవసరముంది. దాన్ని అర్థం చేసుకుని ముందుకు వెళ్లమని స్వామి వివేకానందుల వారు చాలా విశదీకరించి చెప్పడం జరిగింది. అంతే కాదా! మనం గతంలో చేసిన తప్పులు నిత్యం మనల్ని వెంటాడుతుంటాయి. మనం వాటి నుంచి తప్పించుకోలేం. అలాగే మంచి చేసినప్పటికి కూడా మనకు కలిసి వస్తుంటుంది. అందుకే ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకుని నేను నిత్యం ఒకటి ఆలోచిస్తుంటాను. Who am I? నేనేమిటి? నా పరిస్థితి ఏమిటి? ఇప్పుడు నా పొజిషన్ ఏమిటి? ఏమి చేయాలి? అని Every day నేను ఉదయం మెడిటేషన్‌లో ఆలోచిస్తాను. రెండవది Where I came from? ఎక్కడి నుంచి వచ్చాను నేను? ఏ స్థాయి నుంచి వచ్చాను? ఏమేమి చేశాను? అని గతాన్ని ఒకసారి నెమరు వేసుకుంటాను. Where I am now? ఇప్పుడు నేను ఎక్కడున్నా? అది కూడా నేను ఒకసారి ఆలోచించుకుంటాను.

అదే విధంగా what is my goal? నా జీవిత ఆశయమేమిటి? ఏమి సాధించాలనుకుంటున్నాను అనేది కూడా నేను నిత్యం ఆలోచించుకుంటాను. Who am I? Where I came from? Where I am now? What is my goal? ఈ నాలుగింటిపైన నేను ఎప్పుడూ ఆలోచిస్తుంటాను. నిత్యం ఆలోచించుకుంటూ ఎప్పటికప్పుడు మీరు చూస్తే, గవర్నమెంట్ యొక్క గోల్ గురించి నేను ఇంతకుముందు చెప్పాను. That is our goal. ఈ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా నేను ఇందాక చెప్పినటువంటివన్నీ కూడా reiterate చేస్తూ నేను ఎప్పుడూ ఇది గుర్తు పెట్టుకుంటాను. Andhra Pradesh healthy, inclusive, peaceful, progressive, prosperous, globally competitive and happy State. ఎవరైనా సరే, ఎప్పుడో ఒకసారి మరణించక తప్పదు. కానీ, శాశ్వతంగా మనం చేసిన మంచి పనులే మిగులుతాయి. ఆ విధంగా శాశ్వతమైన పనులు చేసిన శ్రీ నందమూరి తారక రామారావు గారి లాంటి నాయకుడిని మనం చూశాం. మహాత్మాగాంధీగారిని, అంబేడ్కర్‌గారిని మనం చూశాం. వారు మరణించారు గానీ, వారు శాశ్వతంగా ఇప్పటికి కూడా ప్రజల గుండెల్లో ఉన్నారు. అలాంటి స్థానం కోసమే నేను కూడా ఎదురుచూస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు బల్లలు చరిచారు)

అంతేగానీ, నాకు ఇంకేమి కోరికలు, ఆశలు లేవు, ఆలోచన లేదు. అలాంటప్పుడు ఇలాంటి అపోజిషన్ ఉండటమనేది బాధేసినా తప్పదు. Occupational hazard మనం ముందుకు పోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, రేపు ఒక్క రోజు మనకు హాలిడే. నూతన సంవత్సరం. తెలుగు ఉగాది. క్యాలెండర్‌లో మనకు జనవరి 1 వ తారీఖు నూతన సంవత్సరం అయినప్పటికీ కూడా తెలుగు వారికి నూతన సంవత్సరం రేపటి రోజు నుంచి ఆరంభమవుతుంది. ఈ నూతన సంవత్సరంలో ఈ అమరావతి కేంద్రంగా రాబోయే రోజుల్లో బ్రహ్మాండమైన భవిష్యత్తు తెలుగువారికి ఉండాలని, భారత దేశంలోనే నెంబర్ 1 స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలని, మీరు, మీ కుటుంబానికి అన్ని విధాలుగా భగవంతుడు ఆశీస్సులివ్వాలని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఉగాది రోజున మనకందరికి కూడా ఇదొక అనుభూతి. అన్ని రుచులు కలుపుకునిపోయే రోజు ఉగాది. అందుకే మనం ఉగాది రోజున షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసుకుంటాం. షడ్రుచులను మిక్స్ చేసి పచ్చడిని తయారుచేసుకుంటాం. అందులోనే ఒక మెసెజ్ కూడా ఉంది. కష్టాలొస్తాయి, బాధలొస్తాయి, కోపాలొస్తాయి, ఇలాంటి అపొజిషన్ ఉంటుంది.

(ఆ సందర్భంలో సభలో నవ్వులు విరిశాయి)

దానితో కూడా మనం బతకాలి. తిడతారు, తిట్టించుకోవాలి. అట్లని చెప్పి మనం కూడా వాళ్లను తిడితే మనం వాళ్లతో ఈక్వల్ అయిపోతాం. తిట్టకుండా ఉండటానికి భగవంతుడిని ఎప్పటికప్పుడు మనకు శక్తిని ఇవ్వమని చెప్పి కోరుకుంటూ మళ్లీ కూర్చోవాలి. నాకు ఒక్కొక్కసారి ఒకటి అనిపిస్తుంది. అప్పుడప్పుడు నేను మిమ్మల్ని కోరేవాడిని.

ప్రతిపక్షపార్టీ సభ్యులు మీ దగ్గరకు పదే, పదే వచ్చినప్పుడు రెడ్ లైన్ పెడితే కొద్దిగా సేఫ్‌గా ఉంటారేమోనని అనిపిస్తోంది. ఇంతకు ముందు రామకృష్ణుడు గారు కూడా ఆ రెడ్ టేప్ ఏర్పాటుచేసి కట్టడి చేయడం జరిగింది. మళ్లీ మీరు ఆ రెడ్ జోన్‌ను పెడితే ప్రయోజనం ఉంటుందేమోనని అనిపిస్తోంది. ఇవన్నీ కూడా మన ముందు ఉన్నాయి. ఏది ఏమైనా మనకు ఉన్నతమైన సాంప్రదాయాలు ఉన్నాయి. మన సంస్కృతి బ్రహ్మాండమైన సంస్కృతి. అలాంటి సంస్కృతి, సాంప్రదాయలు కల్గిన జాతి మనది. అది ఒక **coincidence. First time,** తెలుగు దేశం పార్టీని పెట్టిన రోజు కూడా మార్చి 29వ తారీఖే. అంటే రేపటి రోజే. అదే రోజు తెలుగు సంవత్సరాది ఉగాది కూడా రేపటి రోజునే అంటే మార్చి 29 వ తేదినే వచ్చింది.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రెండు **coincidents** అయినా రెండు కూడా పండుగ రోజులే. **This is a very good thing.** అదే సమయంలో రెండు శుభాలు ఒకేసారి వచ్చాయి కాబట్టి రాష్ట్ర ప్రజానీకం ఆనందంగా ఉండాలని, తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వారికి నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఈ నూతన సంవత్సరం తెలుగు వారికి నూతన వెలుగును తేవాలని చెప్పి మనస్ఫూర్తిగా ఆశిస్తూ ఉగాది పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ, అదే విధంగా రాబోయే రోజుల్లో దీన్ని ఒక స్ఫూర్తిగా తీసుకుని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండటానికి గానూ మనమందరం కూడా ముందుకుపోవడం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందని కూడా మరొకసారి హామీ ఇస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు బల్లలు చరిచారు)

**MR. SPEAKER:** Yes, Minister for Legislative Affairs.........

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద నలుగురు సభ్యుల వరకు మాట్లాడారు. సరే, నేను **salient features** చెప్పినప్పుడే చాలా వరకు సభకు మొత్తం చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా దాన్ని **substantiate** చేయడమనేది అరుదైన విషయమైనా కూడా, ఈరోజున వారు కూడా ప్రభుత్వం యొక్క సిద్ధాంతాలు, ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి చాలా వివరంగా చెప్పిన తరువాత కూడా మళ్లీ నేను వాటి జోలికి పోవాల్సిన అవసరం లేదు. ఏదైతే ముఖ్యమంత్రి గారు చెప్పారో మనకందరికి తెలిసినదే. ప్రభుత్వానికి దాదాపు 35 అవార్డులు వచ్చాయి. చాలా స్పష్టంగా మొదటి నుంచి కూడా చెప్పుకుంటున్నాం. సరే, ప్రభుత్వానికి అవార్డులు వస్తున్నాయి. ప్రతిపక్షనాయకుడికి చార్జిషీట్లు వస్తున్నాయి.

(ఆ సందర్భంలో సభలో నవ్వులు విరిశాయి)

ఎందువల్ల అంటే, ఇప్పుడు, ఈ రోజున కూడా మీరు చూస్తే, conspiracy cases, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా conspiracy cases గురించి ప్రస్తావించారు. ఈ 11 చార్జిషీట్లు పడిన కేసులన్నింటిల్లో కూడా conspiracy ఉంది. అందువల్ల conspiracy అనేది జగన్మోహన్‌రెడ్డిగారికి కొత్తేమి కాదు. 11 charge sheets లో ఏమైతే ఉన్నాయో, వాటి అన్నింటిలో కూడా conspiracies ఉన్నాయి. ఆ సెక్షన్స్ కేసెస్ కూడా ఉన్నాయి. అన్ని కేసుల్లో ప్రధానమైనటువంటిదే ఆ conspiracy. Conspiracy అనేది లేకుంటే లక్ష కోట్ల రూపాయలు ఎట్లా వస్తాయి? అందువల్ల ఇవన్నీ కూడా ఇమిడి ఉన్నాయి. అటువంటి క్యారెక్టర్ కల్గినటువంటి నాయకుడు ప్రతిపక్షనాయకుడిగా ఉండటమనేది ఉగాది రుచుల్లో ఇదొక కొత్త రకమైనటువంటి రుచి. ఏ రుచి అయినప్పటికి కూడా మనకు తప్పదు. ఎందువల్ల అంటే ఈయనకు Ostrich mind set అంటారు. ఏది చెప్పినప్పట్టికీ కూడా ఆయన నెగటివ్‌గా ఆలోచిస్తాడు. మనకు విష్ణుకుమార్‌రాజుగారు చెబుతూ ఉంటారు. ఏ రోజు సభకు వచ్చినా కూడా ఆయనకు నెగటివ్ ఆలోచన తప్ప మరొకటి ఉండదని చెబుతుంటారు. నిజమే. ఎందువల్ల అంటే,ఈ రాష్ట్రం బాగుపడకూడదు, ఈ రాష్ట్ర ప్రజలు బాగుపడకూడదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అసలు బాగుపడకూడదనేదే ఆయన యొక్క ప్రధానమైన లక్ష్యం పెట్టుకున్నట్టుగా మనకు కనబడుతోంది. అందువల్ల, మంచిని కూడా ఆహ్వానించే మనస్తత్వం లేనటువంటి ప్రతిపక్షనాయకుడు మనకు ఉన్నాడంటే మన దురదృష్టం. దీన్నే Ostrich mind set అని అంటారు. అన్నీ కూడా నెగెటివ్ మైండ్ సెట్ క్రిందకే వస్తాయి. అవన్నీ ప్రతిపక్షనాయకుడికి ఉన్నాయి.

సరే ఏది ఏమైనప్పటికి కూడా, ఈరోజున మనం చూస్తే, సి.బి.ఐ. కోర్టు. జగన్మోహన్‌రెడ్డిగారిని ప్రత్యేకంగా చూస్తే, ఏ సంస్థ మీదా ఆయనకు గౌరవం లేదు. ఆయన ప్రతిపక్షనాయకుడు కాబట్టి ఇప్పుడు చెప్పాల్సి వస్తోంది. He is part of our House. He has got responsibility to respond to the Appropriation Bill. He has got responsibility to respond to several public issues. అవన్నీ కూడా ప్రక్కన పెట్టేసి ఆయన సభ నుంచి బయటకు వెళ్లిపోతాడు. అందుచేత, ఇందాక కూడా ఆయన ఎందుకు బయటకు వెళ్లారో తెలియదు. ఆయన వెనుక నుంచి అలా వెళ్లిపోతున్నారు. కానీ, వాళ్ల సభ్యులకు కూడా తెలియదు ఆయన ఎందుకు వెళ్లిపోతున్నాడనేది. అందుచేత రండి, రండి అంటే వీళ్లు కూడా పరిగెత్తుకుంటూ పోయారు. ఏది ఏమైనప్పటికి కూడా ఇటువంటి ప్రతిపక్షం మనకు అర్థం కావడం లేదు. కానీ, మనకు అలవాటైపోయింది. ఈరోజున కూడా అదే జరిగింది.

అధ్యక్షా, సాక్షి పేపర్‌ను ఉపయోగించుకోవడంలో ఎంత ప్రధానమైనటువంటి భూమికను ఆయన పోషిస్తున్నాడంటే చెప్పనలవి కాదు. సాక్షి పేపరు, సాక్షి టి.వి. ఛానల్. సి.బి.ఐ. కేసు నడుస్తోంది. సి.బి.ఐ. కోర్టులో ట్రైల్ నడుస్తుంటే, సరే, ఆయనేదో మొత్తం ఆయన మీద ఉన్న కేసులన్నింటినీ ఒకే ట్రైల్ క్రింద విచారించమని ఆయన అడుగుతున్నారు, కానీ కోర్టు అందుకు ఒప్పుకోవడం లేదు. విడివిడిగా విచారణ చేస్తామని సి.బి.ఐ. కోర్టు చెబుతోంది. కాబట్టి Every Friday ఆయన కోర్టుకు వెళ్లాలి. తప్పదు. ఇప్పుడు కొత్తగా ఏమి చేశారంటే, ఎవరైతే former Chief Secretary గా ఉన్నారో, Ramakantha Reddy గారి చేత వాళ్ల సాక్షి ఛానల్‌లోనే ఒక

interview ఇప్పించుకున్నారు. ఆ సాక్షి ఛానల్‌లో ఇప్పించుకున్న interview ఆధారంగా malafide intention తో సి.బి.ఐ.ని కూడా తప్పుపట్టాలనేటటువంటి స్థితిలో వాళ్లు interview చేసుకోవడం జరిగింది. అందువల్ల సి.బి.ఐ.ని గానీ, కోర్టులను గానీ, అదే విధంగా అసెంబ్లీని గానీ ఈ ప్రజాస్వామ్య సంస్థలన్నింటిలో కూడా ఆయనకు వ్యతిరేకత తప్ప, అన్నింటిని కూడా ఆయన అవమానించే విధంగా ప్రవర్తించడం తప్ప మరొకటి కాదు. అటువంటి ప్రతిపక్ష నాయకుడు మనకు ఉండటం చాలా దురదృష్టకరం. ఏది ఏమైనప్పటికి కూడా ఈరోజున మనం అప్రాప్రియేషన్ బిల్లును మనం ఉభయ సభల్లో పాస్ చేసుకోవాలి.

5.40 pm

దీనిలో కూడా ఆయన పాల్గొనలేదు, చాలా బాధాకరమైన విషయమే.

MR.SPEAKER: Now the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2017 and the Andhra Pradesh Appropriation Bill (No.2), 2017 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bills were considered.

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bills."

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bills.

MR. SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Bills.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, I beg to move that the Andhra Pradesh Appropriation Bill, 2017 and the Andhra Pradesh Appropriation Bill (No.2), 2017 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2017 and the Andhra Pradesh Appropriation Bill (No.2), 2017 be passed."

(PAUSE)

The motion was adopted and the Bills were Passed.

**మిస్టర్ స్పీకర్‌: రేపు ఉగాది పర్వదినం, ముఖ్యంగా తెలుగు వారి పండుగ. "హేవళంబినామ సంవత్సరం" రాబోయే సంవత్సరం అంతా కూడా తెలుగు వారికి సిరి సంపదలు, ఆయురారోగ్యాలు కలగాలని ఈ శాసనసభ సభ్యులకు, ప్రజలందరకూ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.**

MR.SPEAKER: The House stands adjourned to meet again at 9.00 a.m. on day after tomorrow.

(The House then adjourned at 5.42 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 30th March, 2017.)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”**